సాక్షి 24|7

సూర్యాపేట

బుధవారం 23-8-2017



సహకార సంఘ భవనం ప్రారంభిస్తున్న మంత్రి జగదీశ్‌రెడ్డి, చిత్రంలో ఎంపీ, ఎమ్మెల్యే




గణపయ్యకు జీఎస్టీ పోటు



- ముడిసరుకులపై పన్ను ప్రభావం
- 30శాతం పెరిగిన విగ్రహాల ధరలు
- ఆందోళనలో వ్యాపారులు
- ఉత్సవ కమిటీలపై అదనపు భారం

నాగారం(తుంగతుర్తి) : జీఎస్టీ పోటు సామాన్యుడిమీదే కాదు.. లోకనాయకుడిగా పిలువబడే గణపయ్యను సైతం వీడలేదు. వినాయక విగ్రహాల తయారీకి ఉపయోగించే ముడి సరుకులపై జీఎస్టీ ప్రభావం పడింది. దీంతో

- మిగతా 2లో ▶





రైతుల అభ్యున్నతే ధ్యేయం

- రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి జగదీశ్‌రెడ్డి
- కోదాడలో సహకార సంఘ భవనం ప్రారంభోత్సవం

రైతుల అభ్యున్నతే తమ ప్రభుత్వ ధ్యేయమని రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి అన్నారు. కోదాడలో రూ.65 లక్షలతో నిర్మించిన ప్రాథమిక సహకార సంఘ నూతన భవనాన్ని ఎంపీ గుత్తా సుఖేందర్ రెడ్డి, ఎమ్మెల్యే పద్మావతితో కలిసి మంగళవారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. కర్షకుల కోసం కేసీఆర్ అనేక సాగునీటి ప్రాజెక్టులను చేపట్టారని, వాటిని రానున్న రెండు సంవత్సరాల్లోనే పూర్తి చేసి హరిత తెలంగాణను సాధించబోతున్నామని పేర్కొన్నారు.

- కోదాడ - వివరాలు 10లో

పండుగలు ప్రశాంతంగా జరుపుకోవాలి

- శాంతి భద్రతలకు ఆటంకం కలిగించకూడదు
- కలెక్టర్ సురేంద్రమోహన్
- గణేశ్ , బక్రీద్ వేడుకల నిర్వహణపై కలెక్టరేట్‌లో శాంతికమిటీ సమావేశం



- వివరాలు 2లో

అమ్మో.. మర్డర్

- ఏటా నిత్యకృత్యమవుతున్న హత్యోదంతాలు
- భూ తగాదాలు, ఆర్థిక, ప్రేమ, వివాహేతర సంబంధాలే కారణాలు
- క్షణికావేశంలో విచక్షణ కోల్పోతున్న వైనం
- జిల్లా విభజన తర్వాత జరిగిన హత్యలు 69



నల్లగొండ పట్టణంలో ఇటీవల హత్యకు గురైన సైదయ్య చౌదరి(ఫైల్)

సాక్షి, నల్లగొండ : కక్షలు.. కార్పణ్యాలతో ఉమ్మడి నల్లగొండ జిల్లా అట్టుడికిపోతోంది.. భూ తగాదాలు.. ప్రేమ..వివాహేతర, రాజకీయ, ఆర్థిక ఇలా కారణాలు ఏమైతేనేం.. చివరకు చోటు చేసుకుంటున్న పరిణామాలు మాత్రం హత్యలే.. క్షణికావేశంలో విచక్షణ కోల్పోయి నిండు ప్రాణాన్ని బలితీసుకునేందుకు కూడా వెనుకాడని పరిస్థితులు ఆందోళన కలిగిస్తున్నాయి. ముఖ్యంగా పరువు, భూమి, ఆర్థిక సంబంధ విషయాలే ఈ హత్యోదంతాల్లో ప్రధాన భూమిక పోషిస్తున్నాయి. గడిచిన ఆరేళ్ల కాలంలో క్రైమ్ రేట్‌ను పరిశీలిస్తే ఇదే విషయం తేటతెల్లమవుతోంది. మంగళవారం కనగల్ మండల పరిధిలో జరిగిన జంట హత్యలు భూ తగాదాలతోనే కావడం ఇందుకు నిదర్శనం. ఉమ్మడి

- మిగతా 2లో ▶

దీపం పథకంలో
మార్పులు

- లబ్ధిదారుల ఎంపిక బాధ్యత రెవెన్యూశాఖకు బదలాయింపు
- మార్గదర్శకాలు జారీ చేసిన ప్రభుత్వం
- కనెక్షన్ మంజూరులో జాప్యం, పైరవీల నివారణకు కొత్త విధానం



హుజూర్‌నగర్ : నిరుపేదలకు వంటగ్యాస్ కనెక్షన్లు అందజేసేందుకు ప్రవేశపెట్టిన దీపం పథకం అమలులో మార్పులు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. గ్యాస్ కనెక్షన్ల మంజూరులో జాప్యం చోటు చేసుకోకుండా, నాయకుల పైరవీలకు అవకాశం లేకుండా ఉండేందుకు కొత్త మార్గదర్శకాలను రూపొందించింది. గతంలో లబ్ధిదారుల ఎంపికను ఎంపీడీఓలు నిర్వహించగా ప్రస్తుతం ఆ బాధ్యతను తహసీల్దార్లకు అప్పగించింది. తెల్లరేషన్ కార్డు ప్రాతిపదికన అర్హులైన వారందరికీ గ్యాస్ కనెక్షన్

- మిగతా 2లో ▶

గణపయ్యకు జీఎస్టీ పోటు

▶ మొదటి పేజీ తరువాయి

ఒక్కసారిగా విఘ్నేశ్వరుడి ప్రతిమల ధరలు ఆకాశాన్నంటాయి. ఈ సారి విగ్రహాలు ఏమేరకు అమ్ముడవుతాయోనని వ్యాపారుల్లో ఆందోళన మొదలైంది. వస్తు సేవల పన్ను కారణంగా విగ్రహాల తయారీలో వాడే ముడి సరుకులైన తెల్లసిమెంట్, కొబ్బరిపీచు, వెదురు కర్రలు, ఇనుము, వివిధ రకాల రంగుల ధరలు పెరిగాయి. గతంలో మార్కెట్‌లో తెల్ల సిమెంట్ బస్తా ధర రూ.200 ఉండగా ప్రస్తుతం రూ.250లకు చేరింది. అలాగే విగ్రహాల తయారీ ఖర్చు కూడా భారీగా పెరిగింది. గతంలో రూ.5,000 విలువైన విగ్రహం తయారు చేయాలంటే రూ.3500 వరకు ముడిసరుకు ఖర్చు అయ్యేది. ప్రస్తుతం అలాంటి విగ్రహం తయారు చేయాలంటే రూ. 4,5,00 వరకు ముడిసరుకు కోసం ఖర్చు చేయాల్సి వస్తోంది. దీంతో తయారీదారులు విగ్రహాల ధరలను 30శాతం వరకు పెంచారు. దీంతో ఉత్సవ కమిటీలపై అదనపు భారం పడుతోంది.

జీఎస్టీతో పెరిగిన ధరలు....

గత ఏడాది మూడడుగుల విగ్రహం ధర సుమారు రూ.2,500ఉండగా ప్రస్తుతం జీఎస్టీ ప్రభావంతో రూ.4,000లకు పెరిగింది. అలాగే ఐదడుగుల విగ్రహం ధర 4,300 ఉండగా మార్కెట్‌లో ప్రస్తుతం 7000లకు విక్రయిస్తున్నారు. పెద్ద విగ్రహాలకు రూ.20వేలు ఉండగా ఈసారి రూ.24వేలకు అమ్ముతున్నారు. జిల్లాలోని ప్రధాన పట్టణాల్లో, మండలాల్లో ఈ ఏడాది వినాయకుడి విగ్రహాలను అమ్మడానికి ఇతర ప్రాంతాల నుంచి విగ్రహాలను వ్యాపారులు భారీగా దిగుమతి చేసుకున్నారు. ఈనెల 25 నుంచి గణేష్ నవరాత్రి ఉత్సవాలు మొదలు కానున్నడంతో యువత ఇప్పటికే విగ్రహాల కొరకు ఆర్డర్లు ఇచ్చే పనిలో నిమగ్నమయ్యారు.

విగ్రహాల ధరలు(రూ.లలో..)

విగ్రహం ఎత్తు (ఫీట్లలో)	గతంలో	ప్రస్తుతం
3	2,500	4,000
4	3,000	5,000
5	4,300	7,000
6	5,000	8,000
7	6,500	9,000
8	7,000	9,500
9	8,500	10,000
10	9,000	11,000
15	20,000	24,000

ఆర్డర్లు తగ్గాయి..



వినాయకుడి విగ్రహాలకు ఉపయోగించే ముడిసరుకులపై జీఎస్టీ ప్రభావం పడడంతో ధరలుకూడా తప్పనిసరిగా పెంచాల్సి వచ్చింది. ధరలు పెరగడంతో విగ్రహాల కొనుగోలుకు ఎక్కువగా ఆసక్తి చూపడంలేదు. గత ఏడాది ఇప్పటికే 70శాతం విగ్రహాలు అమ్మేవాళ్లం. ప్రస్తుతం 30శాతం కూడా ఆర్డర్లు రాలేదు. విగ్రహాలు పూర్తిస్థాయిలో అమ్ముడు కాకుంటే నష్టాలు తప్పవు.

– ఉదయ్, విగ్రహాల వ్యాపారి, తుంగతుర్తి

దీపం పథకంలో మార్పులు

▶ మొదటి పేజీ తరువాయి

మంజూరు చేయాలని ప్రభుత్వం ఆదేశించింది. ఈ ప్రక్రియను వేగవంతంగా అమలు చేసేందుకు అధికారులు కసరత్తులు ప్రారంభించారు. గ్యాస్ కనెక్షన్‌లేని ఆహారభద్రతా కార్డు కలిగిన వారందరికీ ఈ పథకం కింద వంటగ్యాస్ కనెక్షన్లు ఇవ్వాలని నిర్ణయించారు. జిల్లాలోని 25 వంటగ్యాస్ ఏజెన్సీల పరిధిలో 2,93,766 వంట గ్యాస్ కనెక్షన్లు ఉన్నాయి. ఇందులో సింగిల్ సిలిండర్ ఉన్న వారు 1,47,175 మంది, డబుల్ సిలిండర్ ఉన్న వారు 53,358 మంది ఉన్నారు. జిల్లాలో దీపం పథకం లబ్ధిదారులు 50,156, సీఎస్ఆర్ స్కీం లబ్ధిదారులు 43,077 మంది ఉన్నారు. జిల్లాలోని 609 రేషన్ దుకాణాల పరిధిలో 3,07,470 మందికి ఆహార భద్రతా కార్డులు ఉండగా వారిలో సుమారు 79 వేల మంది దీపం పథకం ద్వారా వంటగ్యాస్ కనెక్షన్లు పొందేందుకు అర్హత ఉన్నట్లుగా ఇప్పటికే గుర్తించారు. దీంతో క్షేత్రస్థాయిలో ఆహార భద్రతా కార్డు కలిగిన లబ్ధిదారుల్లో ఎంత మందికి వంటగ్యాస్ కనెక్షన్లు ఉన్నాయి. ఎంత మందికి లేవు అనే విషయాలను పరిశీలించే పనిలో పౌరసరఫరాల శాఖ, రెవెన్యూ శాఖ అధికారులు నిమగ్నమయ్యారు.

గతంలో ఎంపిక ఇలా ...

దీపం పథకం కింద పేదలు రాయితీ వంట గ్యాస్ కనెక్షన్ పొందేందుకు గ్రామీణ ప్రాంతాల వారు ఎంపీడీఓలకు, పట్టణ ప్రాంతాలవారు మున్సిపల్ కమిషనర్‌కు దరఖాస్తు చేసుకునే వారు. వీరు సంబంధిత పంచాయతీ కార్యదర్శికి వివరాలు తెలియజేస్తే స్థానిక డీలర్ల వద్ద ఉన్న జాబితా ఆధారంగా విచారించేవారు. అనంతరం అర్హుల జాబితాను సిద్ధం చేసి పౌరసరఫరాల శాఖకు పంపేవారు. తుది జాబితాను రూపొందించి జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి ఆమోదం పొందిన తర్వాతనే కనెక్షన్లు మంజూరయ్యేవి. ఆయా శాఖల అధికారుల వద్ద జాప్యం జరగడంతో పాటు ఇన్‌చార్జ్ మంత్రి అందుబాటులో లేకపోవడం తదితర కారణాల వల్ల ఈప్రక్రియ ఆలస్యమయ్యేది.

జాప్యాన్ని నివారించేందుకే

దీపం పథకం అమలులో జాప్యాన్ని నివారించేందుకు, అర్హులైన, ఆహారభద్రతా కార్డు కలిగిన లబ్ధిదారులందరికీ వంటగ్యాస్ కనెక్షన్లు ఇచ్చేందుకు ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. అయితే క్షేత్రస్థాయిలో ఎంత మందికి వంట గ్యాస్ కనెక్షన్లు ఉన్నాయి అనే విషయాన్ని ఆరా తీసి లబ్ధిదారుల ఎంపికకు ప్రక్రియ ప్రారంభించనున్నాం.

– అనూరాధ, డీఎస్ఓ

పండుగలు ప్రశాంతంగా జరుపుకోవాలి

కలెక్టర్ సురేంద్రమోహన్

దురాజ్‌పల్లి(సూర్యాపేట) : ప్రశాంత వాతావరణంలో గణేశ్, బక్రీద్ పండుగలు జరుపుకోవాలని, శాంతి భద్రతలకు ఎలాంటి ఆటంకం కలిగించకూడదని కలెక్టర్ సురేంద్రమోహన్ జిల్లా ప్రజలకు పిలుపునిచ్చారు. కలెక్టరేట్‌లో మంగళవారం సాయంత్రం నిర్వహించిన శాంతి కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈనెల 25న వినాయకచవితి, సెప్టెంబర్2న బక్రీద్, 3న నిమజ్జనం ఉన్నందున ప్రజలు సహకరించాలని కోరారు. పర్యావరణాన్ని, నీటిని కలుషితం చేసే పీఓపీ విగ్రహాలను ఆదరించవద్దని వీటిపై ప్రజాప్రతినిధులు, అధికారులు ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. మట్టి విగ్రహాలనే పూజించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రతి మండలంలో మూడు పెద్ద గ్రామ పంచాయతీలకు ప్రభుత్వమే మట్టి విగ్రహాలను ఉచితంగా అందిస్తుందని ఇళ్లలో వాడే చిన్న విగ్రహాలను జనహిత కాల్‌సెంటర్ 9494181920కు కాల్ చేసి పేరునమోదు చేసుకొని ఉచితంగా పొందవచ్చని సూచించారు. గణేశ్ నిమజ్జనానికి అనుకూలంగా ఉండేందుకు మూసీ నీటితో సద్దుల చెరువును, పిల్లలమర్రి చెరువులను నింపనున్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు. కోదాడ చెరువులో మట్టి విగ్రహాలను మాత్రమే నిమజ్జనం చేయాలని మిగతా విగ్రహాలను కృష్ణానదికి తరలించాలన్నారు. జిల్లాలో కలెక్టర్, ఎస్పీ కార్యాలయం కోదాడ, సూర్యాపేట ఆర్డీఓ కార్యాలయాల్లో కంట్రోల్ రూంలను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. జిల్లా ఎస్పీ పరిమళహననూతన్ మాట్లాడుతూ గణేశ్, బక్రీద్ పండుగలకు భారీ బందోబస్తు ఏర్పాటు చేస్తున్నామన్నారు.ట్రాఫిక్ ఇబ్బందులు కలుగకుండా విగ్రహాలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. డీజేలకు అనుమతి లేదని మైక్ సెట్లను ఉదయం 6గంటల నుంచి రాత్రి 10గంటల వరకు మాత్రమే పెట్టాలన్నారు. అనంతరం శాంతి కమిటీ సభ్యులకు మట్టి విగ్రహాలను పంపిణీ చేశారు. ఈ సమావేశంలో మున్సిపల్ చైర్పర్సన్ గండూరి ప్రవళ్లిక, డీఆర్‌ఓ యాదిరెడ్డి, అడిషనల్ ఎస్పీ గంగారాం, ఆర్డీఓ మోహన్‌రావు, డీఎస్పీ సునితామోహన్, రమణారెడ్డి, శాంతి కమిటీ సభ్యులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్

అమ్మో.. మర్డర్

▶ మొదటి పేజీ తరువాయి

జిల్లాలో 2012 నుంచి 2016 అక్టోబర్ వరకు, ఆ తర్వాత జిల్లా విభజనతో నల్లగొండ జిల్లాలో మొత్తంగా 421 హత్యలు జరిగాయి. ఇవికాక దోపిడీ దొంగలు తమకు అడ్డువచ్చిన 37 మందిని అంతమొందించారు. ఘాతుకాలకు ప్రధానకారణాల్లో ఒకటి భూ తగాదాలు. జిల్లాల విభజన తర్వాత ఉమ్మడి జిల్లాలో భూముల ధరలకు రెక్కలొచ్చాయి. రాజధానికి సరిహద్దున ఉండడంతో కొత్త పరిశ్రమలు, విద్యాసంస్థలు, ఇతర ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాలతో యాదగిరిగుట్ట, భువనగిరి, ఆలేరు, చౌటుప్పల్, చిట్యాల, బీబీనగర్, నార్కట్‌పల్లి ప్రాంతాల్లో రియల్ ఎస్టేట్ వెంచర్లు పుట్టగొడుగుల్లా వెలిశాయి. యాదగిరిగుట్ట దేవాలయ అభివృద్ధిపై ప్రభుత్వం దృష్టి కేంద్రీకరించడం, అటు వరంగల్, ఇటు విజయవాడ జాతీయ రహదారుల వెంట నూతన పరిశ్రమల రాకతో రియల్‌భూం కొనసాగింది. ఉమ్మడి జిల్లా విభజనతో యాదాద్రి జిల్లాలో ఈ ప్రాంతాలతోపాటు సూర్యాపేట జిల్లాలో సూర్యాపేట, కోదాడలో కూడా రియల్ ఎస్టేట్ పుంజుకుంది. దీంతో వేలాది ఎకరాల వ్యవసాయ భూమిని .. వ్యవసాయేతర భూమిగా మార్చి రియల్టర్లు వెంచర్లు చేశారు. భూముల రేట్లు అమాంతం పెరగడం, రియల్టర్ల మధ్య తగువులు, వ్యవసాయ భూముల అమ్మకాలతో ఆయా కుటుంబాల్లో గొడవలు తారస్థాయికి చేరి హత్యలు చోటుచేసుకున్నాయి. ఇటీవల నల్లగొండ నడిబొడ్డున జరిగిన సైదయ్యచౌదరి హత్య కూడా ఈ తరహాదే. భూతగాదాల్లో హత్యలకు రియల్ రంగం ఒకటైతే గ్రామాల్లో వ్యవసాయ భూముల అమ్మకం, కొనుగోళ్లు మరోకారణం. 2014 సార్వత్రిక ఎన్నికలకు ముందు, ఎన్నికల సమయంలో రాజకీయ ప్రేరేపిత హత్యలు జరిగాయి. గ్రామాల్లో రాజకీయాలతో ముడిపడి భూ తగాదాలకు వెళ్లి జరిగిన హత్యలు ఉమ్మడి జిల్లాలో ఉన్నాయి.

ప్రేమ కారణంతో మరికొన్ని..

ప్రేమను అంగీకరించలేదని, ప్రేమించడం లేదని, ప్రేమకు పెద్దలు ఒప్పుకోకపోవడంతో జరిగిన హత్యలు జిల్లాలో మరికొన్ని ఉన్నాయి. యాదాద్రి జిల్లాలో జరిగిన నరేశ్ హత్యోదంతమే ఇందుకు నిదర్శనం. కుటుంబ పరువుపోతుందని కూతురు, కొడుకును కూడా అంతమొందించేందుకు కూడా వెనుకాడని ఉదంతాలు జిల్లాలో చోటు చేసుకున్నాయి. పోలీసులు ఇస్తున్న కౌన్సెలింగ్, షీటీమ్ నిఘాతో ఇటీవల ఈ సంఘటనలు తగ్గాయి. వేసవిలో ఇళ్లలోదోపిడీ, జాతీయ రహదారుల వెంట దోపిడీ.. అడ్డువస్తే హత్య చేసిన ఘటనలు ఈ ఆరేళ్లలో ఉమ్మడి జిల్లా, జిల్లా విభజన తర్వాత 37 చోట్లు చేసుకున్నాయి. గడిచిన మూడేళ్లలో చూస్తే ఇలాంటి హత్యలు, దోపిడీలు తగ్గాయని చెప్పవచ్చు. ప్రధాన కూడళ్లలో సీసీ కెమెరాల ఏర్పాటు, ఆధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో వీటిపై పోలీసులు పట్టుసాధించారు.

మచ్చుకు కొన్ని ..

ఆర్థిక లావాదేవీలతో..

2014 జూలై నెలలో కనగల్ మండలం చిన్నమాదారం పరిధి కుమ్మరిగూడెంలో జంట హత్యలు జరిగాయి. ఆర్థిక లావాదేవీలతో నల్లగొండకు చెందిన బొండా రవికుమార్, ఎస్‌కే గౌసొద్దీన్ దారుణహత్యకు గురయ్యారు. వెంటాడి వేటాడి ఇద్దరిని అతి కిరాతకంగా నరికి చంపారు.

వివాహేతర సంబంధంతో..

2016 జూన్‌లో : మహబూబ్‌నగర్ జిల్లా దేవరకద్ర మండలం బసవాయిపల్లి గ్రామానికి చెందిన కురవ హనుమంతు (28), ఇతని భార్య సాయమ్మలు కూలిపని చేస్తుంటారు. అదే జిల్లా నారాయణపేట మండలం కొల్లంపల్లి గ్రామానికి చెందిన లారీ క్లీనర్‌గా పని చేసే అదిలేకి బాలప్ప(20)తో సాయమ్మ సఖ్యతగా మెలిగేది. తమ వివాహేతర సంబంధానికి అడ్డువస్తున్నాడని ప్రియుడితో కలిసి భర్తనే చౌటుప్పల్ మండలం లక్కారం శివారులో మట్టుబెట్టించింది.

పరువు కోసం..

మే2న ఆత్మకూర్(ఎం) మండలం పల్లెర్ల గ్రామానికి చెందిన నరేశ్ తన కుమార్తెను ప్రేమించి వివాహం చేసుకున్నాడని లింగరాజుపల్లికి చెందిన తుమ్మల శ్రీనివాస్‌రెడ్డి హత్య చేసి కాల్చేశాడు. పోలీసుల విచారణలో నిందితుడు పరువు కోసమే ఘాతుకానికి పాల్పడ్డాడని పేర్కొన్నాడు.

భూ వివాదంతో..

జూలై 20 : భూ విక్రయంలో వచ్చిన విభేదాలతో ప్రత్యర్థులు రియల్టర్ సైదయ్య చౌదరిని నల్లగొండలోని ఓ హోటల్‌లో దారుణంగా గొంతుకోసి చంపారు. భూమిని విక్రయిస్తానని అడ్వాన్స్ తీసుకుని చెల్లించకపోవడంతోనే దారుణానికి ఒడిగట్టినట్టు నిందితులు ఒప్పుకున్నారు.

రెవెన్యూ వరకు వెళ్లి 'పంచాయితీ' తేలక..

గ్రామాల్లో వ్యవసాయ భూముల అమ్మకం కొనుగోళ్లు, ఉమ్మడి కుటుంబ ఆస్తి పంపకం, దారి, గెట్ల పంచాయితీలు ఎక్కువయ్యాయి. ఇందులో భూమి ఒకరిపేరు మీద ఉంటే మరొకరికి విక్రయించడం.. తీరా కొనుగోలు చేసిన తర్వాత మరొకరు ఈ భూమి మాదంటూ అసలు పత్రాలతో రావడం.. చివరకు అమ్మిన, కొనుగోలు చేసిన వ్యక్తుల మధ్య పంచాయితీ ముదిరి హత్యలకు దారితీస్తున్నాయి. ఈ పంచాయితీలన్నీ రెవెన్యూ కార్యాలయాల వరకు వెళ్లినవే. అయితే సిబ్బంది కొరతతో ఏళ్ల దాటినా కొన్ని భూ పంచాయితీలు తేలడం లేదు. ఒకప్పుడు గ్రామంలో పెద్దల సమక్షంలో భూ వివాదాలు పరిష్కారం అయ్యేవి. ఇప్పుడు రెవెన్యూ, పోలీసు అధికారులకు వస్తున్న ఫిర్యాదుల్లో ఎక్కువ ఉన్నవి భూ వివాదాలే. ఇవి పరిష్కారం అయ్యే వరకు వేచి ఉండక విచక్షణ కోల్పోయి క్షణికావేశంతో మట్టుబెడుతున్నారని తెలుస్తోంది. ఆలోచించక రెప్పపాటులో చేసే అనర్థంతో ఆయా కుటుంబాలు ఛిన్నాభిన్నమవుతున్నాయి.

సంవత్సరం	దోపిడీ హత్యలు	వివిధ కారణాలతో..
2012	3	81
2013	16	80
2014	11	100
2015	2	96
2016	5	40
2017	–	24
మొత్తం	37	421

భగ్గుమన్న పాతకక్షలు





కనగల్: కురంపల్లిలో ప్రత్యర్థుల దాడిలో హతమైన సోదరులు ఆంజనేయులు, అన్నమయ్య ఘటన స్థలం వద్ద రోదిస్తున్న తల్లిదండ్రులు

- కురంపల్లిలో జంట హత్యలు
- సోదరులను వెంటాడి వేటాడిన ప్రత్యర్థులు
- భూ వివాదమే కారణం

కనగల్:

పాతకక్షలు భగ్గుమన్నాయి. రెండు కుటుంబాల మధ్య నెలకొన్న భూ వివాదం చివరికి జంట హత్యలకు దారితీసింది. ప్రత్యర్థులు సోదరులను వెంటాడి వేటాడి మారణాయుధాలతో దారుణంగా నరికి చంపడంతో నల్లగొండ జిల్లా కనగల్ మండలం కురంపల్లి గ్రామం ఒక్కసారిగా ఉలిక్కిపడింది. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం..

చండూరు మండలం నెర్మట గ్రామానికి చెందిన దాసరి యాదయ్య తన భార్య ముగ్గురు పిల్లలతో పదేళ్ల క్రితం మండలంలోని కురంపల్లి గ్రామానికి వచ్చాడు. ఇక్కడే తన భార్య యాదమ్మ మేనమామ అయిన దోటి పాండరి అండతో వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. పాండరి కూడా తన ఇద్దరు కుమారులు, భార్యతో వ్యవసాయ పనులు చేసుకుంటూ రెండు కుటుంబాలు కలిసి మెలసి ఉంటున్నాయి.

వివాదం షురూ..

తమ పంచనే ఉంటూ భూమిని ఎలా కొనుగోలు చేశావంటూ పాండరి కుటుంబానికి యాదయ్య కుటుంబానికి అప్పటి నుంచే వివాదాలు జరుగుతున్నాయి. ఇదే విషయంపై పాండరి కోర్టులో పిటిషన్ దాఖలు చేయగా న్యాయస్థానం డిక్రీ కూడా ఇచ్చింది. కాగా, అప్పటికే యాదయ్య ఆ రెండెకరాల భూమిని తన కుటుంబ సభ్యుల పేరిట రిజిస్ట్రేషన్ కూడా చేయించుకుని పట్టాదార్ పాస్ పుస్తకాలు కూడా తీసుకున్నాడు. దీంతో న్యాయం చేయాలని కోరుతూ పాండరి కుటుంబ సభ్యులు ఇటీవల పెద్ద మనుషుల ఆశ్రయించగా పంచాయితీలు కూడా జరిగాయి.

కుమారుడి వివాహంతో..

పాండరి పెద్ద కుమారుడు అక్కలయ్య 2006వ సంవత్సరం జిల్లా కేంద్రంలో డిగ్రీ చదువుతూ మణెమ్మను ప్రేమించి వివాహం చేసుకున్నాడు. కొన్నేళ్లు వీరి కాపురం సజావుగా సాగినప్పటికీ 2011వ సంవత్సరంలో కలతలు ఏర్పడ్డాయి. దీంతో మణెమ్మ తల్లిగారి కుటుంబం తమ కుమార్తె పేరిట రెండెకరాల భూమిని పట్టా చేయాలని పట్టుబట్టారు. కుమారుడి జీవితం బాగుండాలనే ఉద్దేశంతో అప్పటికే కొనుగోలు చేసిన రెండెకరాల భూమిని కోడలు మణెమ్మ పేరిట రిజిస్ట్రేషన్ చేయించాడు. అయితే ఒక వేళ తన కుమారుడితో విడిపోయిన పక్షంలో ఆ భూమిని తన కుటుంబ సభ్యులకే విక్రయించాలని పెద్ద మనుషుల సమక్షంలో ఒప్పందం కూడా చేసుకున్నారు. అయితే మణెమ్మ కోర్టు ద్వారా విడాకులు తీసుకుని ఆ భూమిని పాండరి దగ్గరి బంధువైన దాసరి యాదయ్యకు విక్రయించి పుట్టింటికి వెళ్లి పోయింది.

నలుగురైదుగురు వేటాడారు..

వేకువజామునే పొలానికి నీళ్లు పెట్టేందుకు వ్యవసాయ భూమికి వద్దకు వచ్చా. పంచాయితీలో ఉన్న భూమి నాకు కొద్ది దూరంలోనే ఉంది. 6 గంటల ప్రాంతంలో ఆంజనేయులు, అన్నమయ్య మోటార్‌సైకిల్‌పై వచ్చారు. అప్పటికే అక్కడ నలుగురైదుగురు ఉన్నారనుకుంటా. ఒక్కసారిగా పిల్లలపై దాడికి దిగారు. నేను దూరంగానే ఉన్నా..భయమేసింది. ఎక్కడ తనపై కూడా దాడి చేస్తారేమోనని అక్కడి నుంచి వెళ్లిపోయా. ఊళ్లోకి వెళ్లి విషయం చెప్పి వచ్చేసరికి పిల్లలు చనిపోయి ఉన్నారు.

- దోటి యాదయ్య, ప్రత్యక్ష సాక్షి

పోలీస్‌స్టేషన్‌లో ఒకరిపై ఒకరి ఫిర్యాదు

తాము అక్రమంగా భూమిని కొనుగోలు చేయలేదని న్యాయబద్ధంగానే భూమిని కొనుగోలు చేశామంటూ చెప్పుకుంటుండడాన్ని పాండరి పెద్ద కుమారుడు అక్కలయ్య జీర్ణించుకోలేక పోయాడు. ఇదే విషయాన్ని దాసరి యాదయ్య అతడి కుమారులు దాసరి ఆంజనేయులు(21), దాసరి అన్నమయ్య(19)ను నిలదీశాడు. దీంతో వారు అక్కలయ్యపై దాడి చేసి గాయపర్చారు. దీంతో ఇరువర్గాలు ఒకరిపై మరొకరు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదులు కూడా చేసుకున్నారు. దీంతో వివాదాస్పద భూమిపై కోర్టు తీర్పు ఇచ్చిన తర్వాతే సాగు చేసుకోవాలని, అప్పటి వరకు భూమిని పడావుగానే ఉంచాలని పెద్దమనుషుల సమక్షంలో తీర్మానించుకున్నారు.

ఘటన స్థలాన్ని పరిశీలించిన డీఎస్పీ

జంట హత్యల విషయం గ్రామస్తులకు తెలియడంతో వెంటనే తండోపతండాలుగా తరలివచ్చారు. సమాచారం అందుకున్న నల్లగొండ డీఎస్పీ సుధాకర్, చండూరు సీఐ రమేశ్‌కుమార్, ఎస్సై డి.నర్సింహులు ఘటన స్థలాన్ని పరిశీలించారు. హత్యలకు గల కారణాలను స్థానికులను అడిగితెలుసుకున్నారు. భూ వివాదం నేపథ్యంలోనే ఈ హత్యలు జరిగి ఉంటాయని పోలీసులు అనుమానిస్తున్నారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాలను నల్లగొండ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ తెలిపారు. ఘటన స్థలంలో కుమారుల మృతదేహాలను చూసి తల్లిదండ్రులు, ఇతర బంధువుల రోదనలు మిన్నంటాయి. .



వివరాలు తెలుసుకుంటున్న పోలీసులు

వెంటాడి.. వేటాడి



దోటి పాండరి సోదరుడైన దోటి వెంకటేశం ఇదే గ్రామంలో వివాదాస్పద భూమి పై భాగంలో ఓ రైతు వద్ద భూమిని కౌలుకు తీసుకుని వ్యవసాయం చేసుకుంటున్నాడు. అయితే వరుస ముసుర్ల కారణంగా వరిపొలానికి నీరు ఎక్కువ కావడంతో వెంకటేశం ఓ మడి వరాన్ని తెంపి నీటిని దిగువకు వదులుతున్నాడు. ఆ నీరు పడావుగా ఉన్న వివాదాస్పద భూమిలోకి వస్తోంది. దీనిని గమనించిన యాదయ్య కుమారులు ఆంజనేయులు, అన్నమయ్యలు వెంకటేశం కౌలుకు తీసుకుని సాగు చేస్తున్న పొలం మడి వరానికి అడ్డుకట్ట వేసేందుకు మంగళవారం తెల్లవారుజామునే వ్యవసాయ భూమి వద్దకు వెళ్లారు. అయితే, అప్పటికే అక్కడ మాటేసి ఉన్న ప్రత్యర్థులు ఆంజనేయులు, అన్నమయ్యలపై ఒక్కసారిగా మారణాయుధాలతో దాడి చేశారు. ఇద్దరు సోదరులు వారి నుంచి తప్పించుకునేందుకు పరుగు తీసినా వెంటాడి వేటాడి మట్టుబెట్టినట్టు ఘటన స్థలాన్ని పరిశీలిస్తే తెలుస్తోంది.

రైలుకింద పడి వ్యక్తి ఆత్మహత్య



వ్యక్తి మృతదేహం

భువనగిరిఅర్బన్: రైలు కింద పడి గుర్తుతెలియని వ్యక్తి బలవన్మరణానికి పాల్పడ్డాడు. ఈ ఘటన మంగళవారం ఉదయం భువనగిరి రైల్వేస్టేషన్‌లో చోటుచేసుకుంది. వివరాలు.. గుర్తు తెలియని సుమారు 40 ఏళ్ల వయసు గల వ్యక్తి భువనగిరి రైల్వే స్టేషన్‌కు వచ్చాడు. 2వ నంబర్ ఫ్లాట్ ఫాంపై ఉదయం 6 గంటల సమయంలో సికింద్రాబాద్ నుంచి కాజీపేట్ వైపుకు వెళ్లే ఇంటర్‌సిటీ కింద పడి ఆత్మహత్యకు పాల్పడాడు. పోస్టు మార్టం నిమిత్తం మృతదేహాన్ని ఏరియా ఆస్పత్రికి తరలించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు రైల్వే జీఆర్‌పీ ఎస్‌ఐ చిలువేరు ఎల్లయ్య తెలిపారు.

పురుగుల మందు తాగి వృద్ధుడు..

చండూరు : మండలంలోని దోనిపాములకు చెందిన వలిజాల రాములు (65) వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. తనకున్న ఎకరంన్నర భూమితో పాటు మరో రెండు ఎకరాలను కౌలుకు తీసుకుని పత్తిపంటను సాగు చేస్తున్నాడు. గతేడాది వచ్చిన నష్టాలకు రూ. 2 లక్షల వరకు అప్పు చేశాడు. వారి ఒత్తిడి, కుటుంబ ఆర్థిక పరిస్థితులపై మనస్తాపం చెంది మంగళవారం ఎవరూ లేని సమయంలో ఇంట్లోనే పురుగుల మందు తాగాడు. స్థానికులు గమనించి అతడిని నల్లగొండ ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో మృతిచెందాడు. మృతుడికి ఇద్దరు భొప్పున కుమార్తెలు, కుమారులు, భార్య ఉంది. రెవెన్యూ ఇన్స్పెక్టర్ చాంద్‌పాషా పంచనామా నిర్వహించారు. ఏఎస్‌ఐ శంకరయ్య కేసు దర్యాప్తు చేస్తున్నారు.

బావిలో పడి మహిళ మృతి




వెంకటేశం, వీరమ్మ మృతదేహాలు

నేరేడుచర్ల : బావిలో పడి మహిళ మృతిచెం దింది. ఈ ఘటన మండలంలోని దిర్శించర్లలో మంగళవారం వెలుగులోకి వచ్చింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన గడ్డమీది వీరమ్మ (44) వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగిస్తోంది. సోమవారం నారు పీకడానికి వ్యవసా భూమి వద్దకు వెళ్లింది. రాత్రి అవుతున్నా తిరిగి రాలేదు. దీంతో కుటుంబ సభ్యులు అనుమానంతో ఉదయం వ్యవసాయ బావిలో వెతకగా మృతదేహం లభ్యమైంది. మధ్యాహ్న వేళ మంచినీరు తాగేందుకు వెళ్లి నీటిలో మునిగి మృత్యువాత పడిందని కుటుంబ సభ్యులు తెలిపారు. వీరమ్మ కుమారుడు శ్రీనివాస్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ నరేశ్ తెలిపారు.

బావిలో గల్లంతైన యువకుడు..

వలిగొండ : ఈతకొట్టేందుకు బావిలో దూకి గల్లంతైన యువకుడు మృతిచెందాడు. వివరాలు.. హైదరాబాద్‌కు చెందిన కారింగుల వెంకటేశం బోనాల ఉత్సవంలో పాల్గొనేందుకు అమ్మమ్మ గ్రామమైన చౌటుప్పల్ మండలం కుంట్లగూడేనికి ఇటీవల వచ్చాడు. సోమవారం కుంట్లగూడెం నుంచి గోకారం శివారులోని కుంట్ల బావి వద్దకు ఈత కొట్టడానికి వచ్చి బావిలో గల్లంతైన విషయం విధితమే. సోమవారం సాయంత్రం నుంచి ఎస్‌ఐ వెంకటేశ్వర్లు పర్యవేక్షణలో నాలుగు మోటర్లు, ఫైర్‌ఇంజన్ సహాయంతో బావిలోని నీటిని తోడి మృతదేహాన్ని మంగళవారం బయటకు తీశారు. పోస్టుమార్టం నిమిత్తం రామన్నపేట ఆస్పత్రికి తరలించారు. మృతుడి తండ్రి కృష్ణ ఫిర్యాదు మేరకు ఎస్‌ఐ కేసు నమోదు చేశారు. మృతదేహాన్ని చూసిన తల్లిదండ్రులు, బంధువుల రోదనతో ఆ ప్రాంతమంత విషాదచాయలు అలుముకున్నాయి.

చికిత్స పొందుతున్న యువకుడి మృతి



తిరుమలయ్య(ఫైల్)

బొమ్మలరామారం : రోడ్డు ప్రమాదంలో గాయపడి ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న యువకుడు మృతిచెందాడు. వివరాలు.. మండలంలోని చీకటి మామిడి గ్రామానికి చెందిన దండు తిరుమలయ్య (24) ఈ నెల 15వ తేదీన పని నిమిత్తం తుర్కపల్లి మండలం మాధాపూర్‌కు బైక్‌పై వెళ్లి వస్తున్నాడు. ఈ క్రమంలో హైదరాబాద్ వైపు నుంచి వేగంగా వస్తున్న కారు తిరుమలయ్య బైక్‌ను ఢీ కొట్టింది. తీవ్రంగా గాయపడిన అతడిని కుటుంబ సభ్యులు సికింద్రాబాద్‌లోని గాంధీ ఆస్పత్రికి తరలించగా అక్కడ చికిత్స పొందుతూ మంగళవారం మృతిచెందాడు. ఆలేరు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మచ్చ చంద్రమౌళిగౌడ్, ఎంపీటీసీ సభ్యులు మచ్చ శ్రీనివాస్‌గౌడ్‌లు తిరుమలయ్య దహన సంస్కారాలకు రూ.15వేలు విరాళంగా అందజేశారు.

వాతావరణం

రానున్న 24 గంటల్లో ఒడిశా, చత్తీస్‌గఢ్, మధ్యప్రదేశ్, తూర్పు, పశ్చిమ తీర ప్రాంతాలు, ఈశాన్య రాష్ట్రాలు, పశ్చిమ బెంగాల్ గంగా పరివాహక ప్రాంతాలు, జార్ఖండ్, ఉత్తరాఖండ్, హిమాచల్‌ప్రదేశ్, తూర్పు రాజస్తాన్, దక్షిణ హరియాణా, ఢిల్లీల్లో తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు కురుస్తాయి. దేశంలోని మిగిలిన ప్రాంతాల్లో కూడా అక్కడక్కడ చెదురుమదురు వర్షాలు కురుస్తాయి.

గుంటూరు వాతావరణం

గరిష్టం కనిష్టం

35.6°/24.8°

జాతీయం

నగరం	గరిష్ట	కనిష్ట
ఢిల్లీ	35.1	28.5
కోల్‌కతా	32.7	27.3
బెంగళూరు	28.0	21.1
ముంబై	31.3	22.2
చెన్నై	31.8	27.3

పట్టణ వాతావరణం

పట్టణం/జిల్లా	గరిష్ట/కనిష్ట	పట్టణం/జిల్లా	గరిష్ట/కనిష్ట
ఒంగోలు	36.9/25.3	కర్నూలు	34.0/24.8
గుంటూరు	35.6/24.8	రాజమండ్రి	34.0/24.5
విజయవాడ	35.4/25.2	నల్లగొండ	33.6/26.0
నెల్లూరు	35.1/26.1	శ్రీకాకుళం	33.1/26.0
ఖమ్మం	34.8/22.0	విజయనగరం	33.1/26.0
వరంగల్	34.6/25.0	హైదరాబాద్	32.9/23.1
అనంతపురం	34.6/24.5	రంగారెడ్డి	32.9/23.1
కాకినాడ	34.4/26.5	విశాఖపట్నం	32.3/26.8
తిరుపతి	34.4/24.0	మహబూబ్‌నగర్	32.3/23.6
కడప	34.3/25.0	కరీంనగర్	31.8/23.5
చిత్తూరు	34.3/24.0	నిజామాబాద్	30.6/22.5
ఏలూరు	34.0/27.5	మెదక్	30.4/20.5
తాడేపల్లిగూడెం	34.0/27.5	ఆదిలాబాద్	29.6/20.8

బుల్లితెర www.sakshi.com

సాక్షి SAKSHI TV

ఉ. 07.00 గంటల నుండి ప్రతి గంటకు సాక్షి న్యూస్ బులెటిన్

ఉ.06.30 నిరీక్షణ
ఉ.07.00 న్యూస్ 360
ఉ.07.30 కేఎస్ఆర్ లైవ్ షో
ఉ.08.30 ఎలక్షన్ డే
ఉ.09.30 ఎలక్షన్ డే
ఉ.10.00 ఎలక్షన్ డే
ఉ.10.30 ఎలక్షన్ డే
మ.02.30 ఎలక్షన్ డే
సా.04.30 ఎలక్షన్ డే
సా.05.00 స్పీడ్ న్యూస్
సా.05.30 ఉర్దూ న్యూస్
రా.07.30 పొలిటికల్ కారిడార్
రా.08.00 ఫోర్త్ ఎస్టేట్
రా.09.00 న్యూస్ 360
రా.09.30 మ్యాగజీన్ స్టోరీ
రా.10.30 స్క్రీన్‌ప్లే
రా.11.30 న్యూస్ ఫీచర్


టీవీలో ఈరోజు సినిమాలు




జెమిని మూవీస్
ఉ.07.00 అయ్యప్ప దీక్ష
ఉ.09.30 స్నేహగీతం
మ.12.00 రగడ
మ.03.00 నా ఇష్టం
రా.09.00 ఇడియట్



మూవీస్ నౌ
ఉ.06.30 ల్యాండ్ ఆఫ్ ద డెడ్
ఉ.08.20 ద బౌర్న్ అల్టిమేటం
ఉ.10.30 బిగ్ హీరో 6
మ.02.25 యాంట్-మ్యాన్
సా.06.25 సూపర్‌మ్యాన్ 3




హెచ్‌బీవో
ఉ.06.16 ప్యాసింజర్ 57
ఉ.09.25 ఫూల్స్ గోల్డ్
ఉ.11.28 స్టెప్ అప్
సా.06.55 10,000 బి.సి.
రా.09.00 గెట్ స్మార్ట్



స్టార్ గోల్డ్
ఉ.09.30 చాందినీ చౌక్ టు చైనా
మ.12.45 కృష్ణా కాటేజ్
మ.03.30 ప్రేమ్ రతన్ ధన్ పాయో
సా.06.55 సింగం
రా.10.00 విధ్వంసక:ద డెస్ట్రాయర్



మా మూవీస్
ఉ.07.00 మళ్లీ మళ్లీ ఇది రానిరోజు
ఉ.09.00 మాస్
మ.12.00 జోకర్
మ.03.00 అల్లరి బుల్లోడు
సా.05.00 100% లవ్



జీ సినిమా
ఉ.04.45 క్యోం! హో గయా నా
ఉ.07.57 ఫటా పోస్టర్ నిఖ్‌లా హీరో
మ.02.45 ఆర్జూ
సా.06.05 మేరా బద్లా: రివెంజ్
రా.09.00 ఇంటర్నేషనల్ రౌడీ

తిరుమల సమాచారం

తిరుమలలో మంగళవారం భక్తుల రద్దీ బాగా తగ్గింది. దర్శనం కోసం భక్తులు వేచి ఉండే వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లో 5 కంపార్టుమెంట్లు మాత్రమే నిండాయి.


సాయంత్రం 6 గంటలకు అందిన సమాచారం :

గదుల వివరాలు:

ఉచిత గదులు –3 ఖాళీ ఉన్నాయి
రూ.50 గదులు –15 ఖాళీ ఉన్నాయి
రూ.100 గదులు –25 ఖాళీ ఉన్నాయి
రూ.500 గదులు –10 ఖాళీ ఉన్నాయి

సేవలు
సహస్రదీపాలంకరణ సేవ – 250 ఖాళీ ఉన్నాయి
వసంతోత్సవం –200 ఖాళీ ఉన్నాయి
ఆర్జిత బ్రహ్మోత్సవం –230 ఖాళీ ఉన్నాయి

బుధవారం ప్రత్యేక సేవ : సహస్రకలశాభిషేకం



యాదాద్రి సమాచారం

- ఉదయం 4 గంటల నుంచి ఆలయం తెరుస్తారు.
- ఉదయం 4గంటల నుంచి 4:30 గంటల వరకు స్వామి అమ్మవార్లకు సుప్రభాతం.
- ఉదయం 4:30 గంటల నుంచి 5:00 గంటల వరకు బాలబోగం.
- ఉదయం 5:00 గంటల నుంచి 6:00 గంటల వరకు స్వామి అమ్మవార్లకు అభిషేకం.
- ఉదయం 6:00 గంటల నుంచి 7:15 గంటల వరకు సహస్రనామార్చన, ఆరాధన.
- ఉదయం 7:15 గంటల నుంచి మధ్యాహ్నం 12:00గంటల వరకు ధర్మ, ఉభయ దర్శనాలు ప్రారంభం.
- మధ్యాహ్నం 12:00గంటల నుంచి 12:30గంటల వరకు స్వామి అమ్మవార్లకు నివేదన.
- మధ్యాహ్నం 12:30 గంటల నుంచి మధ్యాహ్నం 3గంటల వరకు ధర్మ, ఉభయ దర్శనాలు.
- మధ్యాహ్నం 3:00 గంటల నుంచి 4 :00 గంటల వరకు ఆలయం మూసివేత.
- సాయంత్రం 4 గంటల నుంచి రాత్రి 7గంటల వరకు ధర్మ , ఉభయ దర్శనాలు ప్రారంభం.
- రాత్రి 7:00 గంటల నుంచి రాత్రి 8:15 గంటల వరకు ఆరాధన, సహస్రనామార్చనలు.
- రాత్రి 8:15 గంటల నుంచి 9గంటల వరకు ధర్మ, ఉభయ దర్శనాలు.
- రాత్రి 9గంటల నుంచి 9:30 గంటల వరకు పవళింపు సేవ, దర్శనాలు నిలిపివేత.
- రాత్రి 9:30 గంటల నుంచి 10గంటల వరకు ద్వార భంధనం, ఆలయం మూసివేత.
- **విశేషాలు :** ఉదయం 8:30 గంటల నుంచి 10గంటల వరకు సుదర్శన హోమం , 10గంటల నుంచి 12గంటల వరకు స్వామి అమ్మవార్ల నిత్య కల్యాణం.



వరికి 'కాండం' బెడద

- సకాలంలో సస్యరక్షణ చర్యలు చేపట్టాలి
- మిర్యాలగూడ ఏఓ జయప్రద సూచనలు



వరి పైరు

మిర్యాలగూడ రూరల్ :

జిల్లా వ్యాప్తంగా ఖరీఫ్ నాట్లు 80 శాతం పూర్తయ్యాయి. నాట్లు వేసి సుమారు 15–20 రోజులు అవుతుంది. అయితే వరిపైరుపై దాడి చేసే పురుగుల్లో కాండం తొలుచు పురుగు అతి ప్రమాదకరమైనది. ఇది నారుమడి నుంచే ఉధృతి అధికంగా ఉంటుంది. గింజ పాలు పోసుకొనే వరకు పంటను నష్టపరుస్తుంది. సకాలంలో తగిన సస్యరక్షణ చర్యలు చేపడితే పురుగును నివారించి పంటను కాపాడుకోవచ్చని మిర్యాలగూడ మండల వ్యవసాయ అధికారిణి పొలిశెట్టి జయప్రద సూచిస్తున్నారు. ప్రస్తుతం వరిపైరుపై అక్కడక్కడ కాండం తొలుచు పురుగు ప్రభావం కనిపిస్తుందని, దాని నివారణకు తీసుకునే చర్యలపై సలహాలు, సూచనలు ఆమె మాటల్లోనే..

లద్దె పురుగు

లద్దె పురుగు 4–5 దశల్లో వృద్ధి చెందుతుంది. 30–40 రోజుల్లో లార్వా దశను పూర్తి చేసుకుంటుంది. పిల్ల పురుగులు మొక్కలపై బాగా గుంపులుగా చేరి అక్కడ నుంచి గాలి ప్రభావంతో, నీటి ప్రవాహంలో ఇతర మొక్కలకు చేరుకుంటాయి. సోకిన రెండు రోజుల్లో ఆకు తొడిమెను గోకి తింటాయి. రెండవ దశ నుంచి ఆకుల్ని కత్తిరించి తన చుట్టు గొడుగులా చుట్టుకొంటుంది. వాతావరణం అనుకూలంగా ఉంటే 6–10 రోజుల్లో కోశస్థ దశ నుంచి రెక్కల పురుగుగా బయటకు వస్తుంది. కాండం తొలుచు పురుగు జీవిత కాలం 50–68 రోజులు.



తల్లి రెక్క పురుగు

తల్లి రెక్కల పురుగు ముదురు గోధుమ రంగులో ఉంటుంది. రెక్కల మధ్యలో నల్లని మచ్చ , ఉదరం పుట్టలాంటి వెంట్రుకలు కుచ్చులా ఉంటాయి. నారు మడిలోనూ, పంట వేసిన తరువాత ఆకుల చివరిపై భాగాన గుడ్లు పెట్టి వాటిని తన వెంట్రుకల కింద కప్పుతాయి. ఒక్క సముదాయంలో 15–85 గుడ్లు ఉంటాయి. తల్లి పురుగు 150–300 గుడ్లు పెడుతుంది. ఈ గుడ్ల నుంచి 5–8 రోజుల్లో పిల్లలు (లద్దె)పురుగు బయటకు వస్తుంది. లద్దె పురుగు పసుపు కలిపిన తెలుపు రంగులోను తల భాగం నారింజ రంగులో ఉంటుంది.

అధికారి సలహా



జయప్రద, ఏఓ, మిర్యాలగూడ

చేనును నష్ట పరుస్తుంది ఇలా..

లద్దె పురుగు నారుమడిలో కాండాన్ని తొలుస్తుంది. దీనితో నారు ఎరుపు రంగులోకి మారి ఎండిపోతుంది. పైరులో అయితే కాండం లోపలికి చేరి కణజాలాలను తినేస్తుంది. దీనితో మువ్వ ఎండిపోతుంది. దీనినే ఊసతిరుగుడు రోగమంటారు. మువ్వను లాగితే తేలికగా వస్తుంది. దీని ఉధృతి ఎక్కువగా పైరు చిరు పొట్ట దశలో ఉన్నప్పుడు సోకుతుంది. దీనితో గింజ తాలుగింజగా మారి దిగుబడి తగ్గుతుంది.

నివారణ చర్యలు

నారుమడి దశలో ఉన్నప్పుడు కనిపిస్తే నాటు వేయడానికి వారం రోజుల ముందు మడిలో నీరు పలుచగా పెట్టి నారు మడికి 160 గ్రాముల చొప్పున రార్బో ఫ్యూరాన్ గుళికలు చల్లాలి. లేకుంటే లీటరు నీటిలో 2 మి.లీ క్లోపిపైరీఫాస్ పిచికారీ చేయాలి. నాటు వేసిన 15–20 రోజుల మధ్య ఎకరాకు 10 కిలోల కార్బో ఫ్యూరాన్ గుళికలు వేయాలి. గుళికలు వేయని ఎడల 1.5 గ్రాము ఇసిపేట్‌ను పిచికారీ చేసుకుంటే కాండం తొలుచు పురుగును తరిమికొట్టవచ్చు.



చికెన్ (సుగుణ)	స్కిన్	స్కిన్‌లెస్
	రూ.120	రూ.140

భవిష్యం

మేషం: పనుల్లో జాప్యం. ఆరోగ్యసమస్యలు. దూరప్రయాణాలు. సోదరులతో విభేదాలు. శ్రమ తప్ప ఫలితం ఉండదు. వృత్తి, వ్యాపారాలలో గందరగోళం.

వృషభం: బంధువర్గం నుంచి ఒత్తిడులు. ఆధ్యాత్మిక చింతన. పనులు ముందుకు సాగవు. ప్రయాణాల్లో మార్పులు. దైవదర్శనాలు. వ్యాపారాలు, ఉద్యోగాలలో ఒత్తిడులు.



మిథునం: నూతన వ్యక్తుల పరిచయం. శుభవార్తలు వింటారు. కొత్త విషయాలు తెలుస్తాయి. విద్యార్థుల కలలు ఫలిస్తాయి. వృత్తి, వ్యాపారాలలో ప్రోత్సాహం.

కర్కాటకం: శ్రమ తప్పకపోవచ్చు. కొన్ని వ్యవహారాలు ముందుకు సాగవు. ఆలోచనలు స్థిరంగా ఉండవు. ఆకస్మిక ప్రయాణాలు. వృత్తి, వ్యాపారాలలో ఒడిదుడుకులు.

సింహం: సన్నిహితులతో ఉత్సాహంగా గడుపుతారు. సేవలకు గుర్తింపు రాగలదు. ఆహ్వానాలు అందుతాయి. పనులు సకాలంలో పూర్తి చేస్తారు. వృత్తి, వ్యాపారాలు సాఫీగా సాగుతాయి.

కన్య: రుణదాతల ఒత్తిడులు. ఆలయాలు సందర్శిస్తారు. బంధువులతో తగాదాలు. అనారోగ్యం. ఊహించని ప్రయాణాలు. వృత్తి, వ్యాపారాలు నత్తనడకన సాగుతాయి.

తుల: ప్రముఖులతో పరిచయాలు. సంఘంలో గౌరవం. ఆస్తి విషయాలలో ఒప్పందాలు. వాహనయోగం. వ్యాపారాలు లాభిస్తాయి. ఉద్యోగులకు ఒడిదుదుకులు తొలగుతాయి.

వృశ్చికం: చిన్ననాటి మిత్రులను కలుసుకుంటారు. పలుకుబడి పెంచుకుంటారు. విద్య, ఉద్యోగావకాశాలు పొందుతారు. వృత్తి, వ్యాపారాలు సజావుగానే సాగుతాయి.

ధనుస్సు: పనుల్లో ఆటంకాలు. దుబారా ఖర్చులు. ఆకస్మిక ప్రయాణాలు. దూరపు బంధువుల కలయిక. దైవదర్శనాలు. వృత్తి, వ్యాపారాలలో చిక్కులు.

మకరం: ఆదాయానికి మించి ఖర్చులు. ప్రయాణాలు వాయిదా. పనులలో ఆటంకాలు. స్నేహితులతో కలహాలు. వృత్తి, వ్యాపారాలు సామాన్యంగా ఉంటాయి.

కుంభం: శుభకార్యాలలో పాల్గొంటారు. ఆస్తి వివాదాలు. ఆలోచనలు కార్యరూపం దాలుస్తాయి. పుణ్యక్షేత్రాలు సందర్శిస్తారు. వ్యాపారాలలో పురోభివృద్ధి. ఉద్యోగులకు ఒత్తిడులు తొలగుతాయి.

మీనం: చిరకాల మిత్రులను కలుసుకుంటారు. ఆధ్యాత్మిక కార్యక్రమాలలో పాల్గొంటారు. బాకీలు వసూలవుతాయి. వాహనయోగం. వ్యాపారాలు సజావుగా సాగుతాయి. ఉద్యోగులకు ఇంక్రిమెంట్లు.

– సింహంభట్ల సుబ్బారావు





పట్టణంలోని 29వ వార్డులో నివాసగృహాల మధ్య చెత్తాచె దారం పేరుకుపోయింది. చెత్తను తొలగించకపోవడంతో దోమలు వృద్ధి చెందుతున్నాయి. దీంతో రోగాల బారినపడే ప్రమాదముంది. వెంటనే చెత్తాచెదారాన్ని తొలగించాలి.

ఫొటో పంపినవారు: రాహుల్, 29వ వార్డు

వాట్సప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్: 99128 59928

'పెసర'కు ముసురు ముప్పు!

- ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలు
- ఆందోళనలో రైతులు



చేతికి అందివచ్చిన పెసర పంట

పెన్‌పహాడ్ : మండలంలో మూడు రోజులుగా కురుస్తున్న ముసురు వానకు పెసర పంటలు దెబ్బతింటున్నాయి. రైతులు చేలల్లోని పెసర కాయను ఏరే పరిస్థితి లేకుండా పోయింది. రోజూ వర్షం కురుస్తుండడంతో పెసరకాయ బాగా తడిసి పగిలి గింజలు మొలకెత్తుతున్నాయి. నాలుగు రోజుల పాటు వర్షం ఒరిపిస్తే తప్ప పంట చేతికొచ్చే పరిస్థితి లేదని.. ఇలాగే వర్షాలు కురిస్తే పంట దిగుబడిపై ఆశలు వదులుకోవాల్సిందేనని రైతులు వాపోతున్నారు. వర్షాలు సకాలంలో కురవక పోయినా సాగయిన పంటలు ఆశాజనకంగానే కనిపించాయి. తీరా పంట చేతికొచ్చే సమయానికి ముసురు వర్షాలు కురుస్తుండడం రైతుల్లో ఆందోళన కలిగిస్తోంది.

పూర్తిగా తగ్గిన పెసర సాగు

మండలంలో ఆయకట్టేతర ప్రాంతంలో వర్షాధారంగా అనాదిగా పెసర పంట సాగు చేస్తుంటారు. పత్తి మీద ఉన్న ఆశతో రైతులు చాలా తక్కువ విస్తీర్ణంలో ఈ సారి పెసర పంటను సాగు చేశారు. పెసర చేను పూత దశలో ఉన్నప్పుడు వర్షం కురవాలి. అప్పుడు వరుణుడు ముఖం చాటేయడంతో పూసిన పూత నేలలో తడిలేక రాలిపోయింది. కొద్దిగొప్ప కాసిన కాయలు ప్రస్తుతం కురుస్తున్న వర్షాలకు పూర్తిగా దెబ్బతినడంతో పంటపై రైతులు ఆశలు వదులుకుంటున్నారు.

పెట్టుబడి లేని పంట...

తొలకరి వర్షాలకు దుక్కి దున్ని పెసర విత్తితే వచ్చిపోయే చిన్నపాటి వర్షాలకు కూడా పంట పండుతుంది. అతి తక్కువ కాలంలో పెట్టుబడి లేకుండా పంట చేతికొస్తుంది. ముసురు వల్ల దిగుబడి వచ్చేటట్లు లేకపోవడంతో రైతులకు తీవ్ర నష్టం వాటిల్లనుందని రైతులు ఆందోళన చెందుతున్నారు.

నష్టం జరిగిన మాట వాస్తవమే



నష్టం జరిగిన మాట వాస్తవమే . ప్రభుత్వం నుంచి ఆదేశాలు వస్తే పంట నష్టపోయిన రైతులను గుర్తించి నష్టపరిహారం అందేలా చూస్తాం.

-కృష్ణసందీప్, ఏఓ, పెన్‌పహాడ్

న్యూస్ బాక్స్

ఉపకార వేతనాలు మంజూరు చేయాలి

సూర్యాపేటరూరల్ : పెండింగ్‌లో ఉన్న విద్యార్థుల ఉపకార వేతనాలు వెంటనే విడుదల చేయాలని తెలంగాణ బీసీ విద్యార్థి సంఘం పట్టణ అధ్యక్షుడు సోమగాని వేణుగౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం జనగాం క్రాస్‌రోడ్డులో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం రూ.1800 కోట్ల ఫీజుల బకాయిలు విడుదల చేయాల్సి ఉందన్నారు. సమావేశంలో సంఘం నాయకులు పనస సాయి గౌడ్, నజీర్, ఆకాష్, చింత నవీన్, గడ్డి మహేష్, శివ, వేణు, రాహుల్, హీర్యాద్, సాయి, తదితరులు పాల్గొన్నారు.

ఏడో రోజుకు చేరిన సెర్ప్ ఉద్యోగుల సమ్మె



సమ్మె చేస్తున్న ఉద్యోగులు

దురాజ్‌పల్లి(సూర్యాపేట) : పన్నెండు సంవత్సరాలుగా చాలీచాలని వేతనాలతో సంస్థను నమ్ముకొని పనిచేస్తున్న తమకు కనీస వేతనాలు అందించి ఉద్యోగ భద్రత కల్పించాలని గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ ఉద్యోగులు చేస్తున్న నిరవధిక సమ్మె ఏడో రోజుకు చేరుకుంది. మంగళవారం సమ్మెలో పాల్గొన్న ఉద్యోగులు మాట్లాడుతూ తమ సమస్యలను పదిహేను రోజుల్లో పరిష్కరించాలని లేదంటే నిరాహార దీక్షకు వెనుకాడమని అన్నారు. కార్యక్రమంలో కనకదుర్గ శంకర్‌రెడ్డి, లక్ష్మి, రమణ, ఉపేందర్, గంగాధర్, జ్యోతి, అన్నపూర్ణ, వరలక్ష్మి, నాగేంద్ర, శేఖర్ పాల్గొన్నారు.

'సీపీఎస్' రద్దుకు మద్దతు

సూర్యాపేటటౌన్ : సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించాలని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షుడు బెల్లంకొండ రాంమూర్తి ప్రభుత్వాన్ని కోరారు. మంగళవారం స్థానిక సంఘం కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ సీపీఎస్ రద్దుకు సెప్టెంబర్ 1న కలెక్టరేట్ ఎదుట నిర్వహించే ధర్నాకు మద్దతు తెలియజేశారు. కార్యక్రమంలో సంఘం సూర్యాపేట డివిజన్ అధ్యక్షుడు నేరెళ్ల దేవయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి నాగన్న, అసోసియేషన్ అధ్యక్షుడు లక్కపాక ప్రవీణ్, ముత్తయ్య, హరిప్రసాద్, సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

'టీఆర్‌ఎస్ పాలనలో అభివృద్ధి శూన్యం'



సమావేశంలో మాట్లాడుతున్న వెంకటేశ్వర్లు

భానుపురి(సూర్యాపేట) : గ్రామాల అభివృద్ధికి టీఆర్‌ఎస్ ప్రభుత్వం ఎలాంటి ప్రణాళికలు అమలు చేయడం లేదని, వారు చేసిన అభివృద్ధి శూన్యమని ఆమ్‌ఆద్మీ పార్టీ జిల్లా కన్వీనర్ లింగిడి వెంకటేశ్వర్లు అన్నారు. మంగళవారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మంత్రి జగదీశ్‌రెడ్డి అభివృద్ధి కార్యక్రమాల పేరిట శంకుస్థాపనలకు మాత్రమే పరిమితమయ్యారని ఆరోపించారు. సరైన పనులు చేయకుండానే గ్రామపంచాయతీ నిధులను కాజేస్తున్న వారిపై చర్యలు తీసుకోవడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. సమావేశంలో అల్లి వీరన్న, సందీప్, లింగిడి శ్రీను, సోమయ్య, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

విద్యతోనే ఉన్నతి సాధ్యం



నోట్ పుస్తకాలు అందజేస్తున్న సునీత

పెన్‌పహాడ్ : విద్యార్థులు పట్టుదలతో చదివితే ఉన్నత స్థాయికి ఎదిగి సమాజంలో గుర్తింపు పొందుతారని గుంటకండ్ల సావిత్రమ్మ మెమోరియల్ ట్రస్ట్(ఎస్ ఫౌండేషన్) చైర్మన్ గుంటకండ్ల సునీతజగదీశ్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండల పరిధిలోని చెట్లముకుందాపురం, గాజులమల్కాపురం, చీదెళ్ల పాఠశాలల్లో విద్యార్థులకు నోట్‌పుస్తకాలు పంపిణీ చేసి మాట్లాడారు. కార్యక్రమంలో టీఆర్‌ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు వెంకటేశ్వర్లుగౌడ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ సీతారాంరెడ్డి, దర్మయ్య, ట్రస్ట్ సీఈఓ వీరన్న పాల్గొన్నారు.

సూర్యాపేటటౌన్ : గుంటకండ్ల సావిత్రమ్మ మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మంగళవారం పట్టణంలోని పలు ప్రైవేట్ పాఠశాలల్లో విద్యార్థులకు మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి సతీమణి సునిత నోట్ పుస్తకాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ పాల్గొన్నారు.

ఏడో రోజుకు చేరిన జీడీఎస్‌ల సమ్మె

సూర్యాపేటఅర్బన్ : గ్రామీణ తపాలా ఉద్యోగుల కోసం వేసిన కమలేష్ చంద్ర పే కమిషన్ వెంటనే అమలు చేయాలని కోరుతూ పోస్టల్ సూపరింటెండెంట్ కార్యాలయం ఎదుట జీడీఎస్ ఉద్యోగుల చేస్తున్న సమ్మె మంగళవారం 7వ రోజుకు చేరింది. ప్రభుత్వంతో పలుమార్లు చర్చలు జరిపినప్పటికీ సమస్యలు పరిష్కారం దిశగా చేరుకోలేదని దేశంలో సుమారు 2లక్షల 20వేల మంది ఉద్యోగులు సమ్మెలో పాల్గొంటున్నారని సంఘం నాయకులు తెలిపారు. కార్యక్రమంలో వెంకట్‌రెడ్డి, నాగరాజు, లక్ష్మణ్, వీరబాబు, చౌదరి, సత్యం పాల్గొన్నారు.

లోకల్ వాయిస్

ఫాస్ట్‌ఫుడ్ సెంటర్లను తనిఖీ చేయాలి



భానుపురి : జిల్లా కేంద్రంలోని ఫాస్ట్‌ఫుడ్ సెంటర్లలో నాణ్యత లేని ఆహార పదార్థాలను విక్రయిస్తున్నారు. పట్టణంలోని చాలామంది విద్యార్థులు ఈ సెంటర్లలో కల్తీ పదార్థాలతో వండిన ఆహార పదార్థాలు అనారోగ్యం పాలవుతున్నారు. అధికారులు స్పందించి తనిఖీలు చేపట్టి వారిపై చర్యలుతీసుకోవాలి.

- పి.సంతోష్

చిన్నారుల ఆరోగ్య పరిరక్షణకు కృషి

పెన్‌పహాడ్ : చిన్నారుల ఆరోగ్య పరిరక్షణకు చర్యలు తీసుకుంటున్నామని మార్కెట్ కమిటీ డైరెక్టర్ వెన్న సీతారాంరెడ్డి తెలిపారు. బుధవారం మండల పరిధిలోని చీదెళ్ల గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు తట్టు, రుబెల్లా వ్యాధుల నివారణ టీకాలు వేసే కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మిగతా జోన్ వార్తలు 12వ పేజీలో

సమాజ మార్పునకు కృషి చేయాలి

బీసీకమిషన్ సభ్యుడు గౌరీశంకర్

కోదాడ :

సమాజ మార్పునకు ప్రతి వ్యక్తి తనవంతుగా కృషి చేసి నేలతల్లి రుణం తీర్చుకోవాలని రాష్ట్ర బీసీ కమిషన్ సభ్యులు జూలూరు గౌరీశంకర్ అన్నారు. మంగళవారం పట్టణంలోని ఎంఎస్ కళాశాలలో జరిగిన సమావేశంలో ఆయన విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. సమాజ పరిణామక్రమాన్ని ఆకలింపు చేసుకుని చదవడమే చదువు అని పేర్కొన్నారు. నేర్చుకున్న విజ్ఞానాన్ని పదిమందికి తెలియజేయడమే జ్ఞానమాని, తరగతి గదిలో నేర్చుకున్న చదువును సమాజానికి అందించాలని కోరారు. స్థానిక చరిత్రలు, సంస్కృతులు, కళలు, ప్రజలకోసం సేవచేసిన వారి జీవితాలను చదువుకోవాలన్నారు. తెలంగాణ చరిత్ర మహోన్నతమైనదని ఆ చరిత్ర అధ్యయనం ద్వారా భవిష్యత్ తెలంగాణను నిర్మించుకోవాలన్నారు. కోదాడ, చిలుకూరు, నడిగూడెం, బేతవోలు, మునగాల వంటి ప్రాంతాలకు ఓ చరిత్ర ఉందని దానిని విద్యార్థులు తెలుసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. 18 నుంచి 21 సంవత్సరాల వయసు కలిగిన వారే ప్రపంచంలో అద్భుతాలను కనుగొన్నారని వారికి వివరించారు. అందరిలో ప్రతిభ ఉంటుందని అంబేడ్కర్ ఈ ప్రపంచానికి చాటి చెప్పారని తెలిపారు. అనంతరం కళాశాల సిబ్బంది ఆయనను సన్మానించారు. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ పందిరి నాగిరెడ్డి, ప్రిన్సిపల్ నాగేశ్వరావు, రంగారావు, అధ్యాపకులు పాల్గొన్నారు.

బ్యాట్మింటన్ టోర్నీ కరపత్రం విడుదల

దేవరకొండ : దేవరకొండ బ్యాట్మింటన్ క్లబ్ ఆధ్వర్యంలో ఈ నెల 27న నిర్వహించనున్న ఉమ్మడి నల్లగొండ జిల్లాస్థాయి షటిల్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్‌కు సంబంధించిన కరపత్రాలను మంగళవారం క్లబ్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బాబా, కాశీమళ్ల భాస్కర్ విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ నెల 29న జాతీయ క్రీడా దినోత్సవాన్ని పురస్కరించుకుని 27న జిల్లా స్థాయి టోర్నమెంట్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆసక్తి కలిగిన క్రీడాకారులు 7731905941, 9505812950లకు సంప్రదించాలని కోరారు. కార్యక్రమంలో వెంకన్న, వేణుగోపాలచారి, వెంకట్, రాంకుమార్, ఉన్నారు.



కరపత్రాన్ని విడుదల చేస్తున్న క్లబ్ సభ్యులు

పర్వతారోహకులకు సన్మానం

భువనగిరి : ఇటీవల ఆఫ్రికాలోని కిలిమంజారో పర్వతాన్ని అధిరోహించిన శ్రీకుమార్, అరుణ్‌కుమార్‌లను మంగళవారం స్థానిక ఖిలా వద్ద ఖిలా హెరిటేజ్, ఇన్నర్‌వీల్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా స్పోర్ట్స్ ఆఫీసర్ డాక్టర్ సోమేశ్వర్ మాట్లాడుతూ ప్రస్తుతం భువనగిరి ఖిలాపై మైనార్టీ విద్యార్థినులు ముందుకు వచ్చి రాక్‌క్లైంబింగ్‌లో శిక్షణ పొందడం అభినందనీయమన్నారు. అనంతరం రష్యాలోని ఎల్‌బ్రస్ పర్వతాన్ని అధిరోహించిన శ్రీవిద్యతో పాటు రాకేష్‌ను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎవరెస్టు పర్వతారోహకుడు బచేనపల్లి శేఖర్‌బాబు, హెరిటేజ్ సభ్యులు సద్ది వెంకట్‌రెడ్డి, దిడ్డి బాలాజీ, జంపాల అంజయ్య, ఆవుల వినోద్, పీడీ సుధాకర్‌రెడ్డి, ఇన్నర్‌వీల్ సభ్యులు బండారు జయశ్రీ, డాక్టర్ అనసూయ, కార్యదర్శి లావణ్య, అరుణ, పీఈటీలు భారతి, తిరుమల, మంజుల, హైమవతి, వర్షిణి, ఎండి అలీ, ఎస్‌కె సలీమ్‌లు పాల్గొన్నారు.



శ్రీవిద్యను సన్మానిస్తున్న క్లబ్ సభ్యులు

చైల్డ్‌హోమ్ సందర్శన



వివరాలు అడిగి తెలుసుకుంటున్న బోర్డు సభ్యులు

సూర్యాపేటరూరల్ : స్ప్రెడ్ ఇండియా సేవా సంస్థ ఆధ్వర్యంలో సూర్యాపేట జిల్లా బాలెంల గ్రామంలో నిర్వహిస్తున్న చైల్డ్‌హోమ్‌ను మంగళవారం ఉమ్మడి నల్లగొండ జిల్లా చైల్డ్ వెల్ఫేర్ కమిటీ బోర్డు మెంబర్స్ యాతాకుల సునీల్, బొల్లెద్దు వెంకటరత్నం, సూర్యాపేట చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ నాగుల్ మీరాలు సందర్శించారు. ఆశ్రమం పొందుతున్న 34మంది విద్యార్థుల వసతి సంక్షేమం గురించి విద్యార్థులను సంస్థ నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హోమ్‌లో వసతులు బాగున్నాయని అక్కడి పరిస్థితులు సంతృప్తి కలిగించాయన్నారు. ఈ కార్యక్రమంలో హాస్టల్ ఇన్‌చార్జి ఆవుల ప్రసాద్, లేడి వార్డెన్ సంధ్య, విద్యార్థులు పాల్గొన్నారు.

ఉచిత శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి

బొమ్మలరామారం(ఆలేరు) : గ్రామీణ ప్రాంత ఎస్సీ, ఎస్టీ యువకులకు దీన్‌దయాళ్ ఉపాధ్యాయ గ్రామీణ కౌసల్య యోజన ద్వారా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా నల్లగొండ జిల్లా కేంద్రంలో అందిస్తున్న ఉచిత శిక్షణతో పాటు ఉద్యోగ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఐసీఏ ఆపరేషన్ మేనేజర్ శ్రీనివాస్ కోరారు. మండల కేంద్రంలో మంగళవారం విలేకరులతో మాట్లాడారు. స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్ ద్వారా నిర్వహిస్తున్న 3 నెలల శిక్షణ సమయంలో అకౌంట్స్, టాలీ కోర్స్‌తో పాటు కంప్యూటర్ బేసిక్స్, స్పోకెన్ ఇంగ్లీష్, ఇంటర్వ్యూ స్కిల్స్, కమ్యూనికేషన్ స్కిల్స్ నేర్పిస్తారని పేర్కొన్నారు. శిక్షణ సమయంలో వసతితో పాటు భోజన సౌకర్యం, యూనిఫాం, నోట్‌బుక్, వర్క్ బుక్‌లను ఉచితంగా అందించనున్నట్లు తెలిపారు. పదో తరగతి పాసై లేదా ఆపై ఉన్నత చదువులు చదివిన యువకులు ఆధార్, రేషన్ కార్డుతో పాటు విద్యార్హత పత్రాలు, కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాలు, 6 పాస్‌పోర్ట్ సైజ్ ఫొటోలతో ఈనెల 24వ తేదీలోగా నిర్వాహకుల సెల్ నంబర్ 9985343989 సంప్రదించాలని కోరారు.

రాష్ట్రస్థాయి వాలీబాల్ జట్టుకు ఎంపిక

నాగార్జునసాగర్ : నాగార్జునసాగర్‌లోని డీఏవీ పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న ఎం. జయంత్ రాష్ట్ర స్థాయి వాలీబాల్ జట్టుకు ఎంపికయ్యాడు. మంగళవారం సాగర్‌లోని రూరల్ ఒలింపిక్స్ అసోసియేషన్ వారు డాన్‌బాస్కో ఎడ్యుకేషన్ అకాడమీలో నిర్వహించిన పోటీలో వాలీబాల్ జిల్లా జట్టులో ప్రతిభ కనబరిచి జయంత్ రాష్ట్ర స్థాయి జట్టుకు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ ఎంవీ శ్రీనివాస్ తెలిపారు. ఎంపికైన విద్యార్థిని ప్రిన్సిపాల్‌తో పాటు, పీఈటీ సాయి కృష్ణ, ఉపాధ్యాయులు అభినందించారు.



విద్యార్థిని అభినందిస్తున్న ఉపాధ్యాయులు

ఒంగోలు జాతిగిత్తలను అభివృద్ధి చేసుకోవాలి

కోదాడఅర్బన్ : కోదాడ, మేళ్లచెర్వు మండలాల పరిధిలో ఒంగోలు జాతి గిత్తల అభివృద్ధి కోసం రైతులతో కూడిన సహకార సంఘాలను ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్నదని ఒంగోలు జాతి గిత్తల అభివృద్ధి ప్రాజెక్టు అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ శ్రీనివాస్ తెలిపారు. ఒంగోలు జాతిగిత్తల అభివృద్ధిపై మంగళవారం మండల పరిధిలోని తొగర్రాయిలో రైతులకు నిర్వహించిన అవగాహన సదస్సులో పాల్గొని మాట్లాడారు. సహకార సంఘంలో సభ్యులైన రైతులకు ప్రభుత్వం అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. ఈ సౌకర్యాలను సద్వినియోగం చేసుకుని రైతులు ఆర్థికాభివృద్ధిని సాధించాలని కోరారు. కార్యక్రమంలో పశుసంవర్ధక శాఖ జేడీ డాక్టర్ నర్సింహారెడ్డి, పీవీ నర్సింహారావు పశువైద్య విశ్వవిద్యాలయం ఎన్ఎస్ఎస్ అధికారి రాజన్న, పశువైద్యాధికారుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ పెంటయ్య, కోదాడ ఏడీ డాక్టర్ అనిల్‌కుమార్, మేళ్లచెర్వు పశువైద్యాధికారి డాక్టర్ శ్రీనివాసరెడ్డి, పలువురు విశ్వవిద్యాలయ అధికారులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న డాక్టర్ శ్రీనివాస్

ప్రజల బాగోగులే పోలీసుల అభిమతం

- మాదకద్రవ్యాల రవాణాపై దృష్టి సారించాలి
- ఎస్పీ పరిమళహననూతన్

సూర్యాపేట క్రైం :

ప్రజల ధన, ప్రాణ, ఆస్థి రక్షణే జిల్లా పోలీసుల అభిమతమని జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీసు జె.పరిమళహననూతన్ అన్నారు. మంగళవారం జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించిన పోలీసు క్రైం సమావేశానికి ఆమె హాజరై మాట్లాడారు. సిబ్బంది పారదర్శకంగా,


ఎస్పీ పరిమళహననూతన్

జవాబుదారిగా ఉండాలన్నారు. ఫిర్యాదుదారుల పట్ల మర్యాదగా ఉండాలని సూచించారు. ప్రజల ఆరోగ్యాన్ని హరించే గుట్కా, గంజాయి, మాదక ద్రవ్యాల రవాణా, విక్రయాలను నివారించాలన్నారు. జూదం, బహిరంగా ధూమపానంపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. గణేష్ నవరాత్రి ఉత్సవాలకు ప్రణాళికతో బందోబస్తు ఏర్పాటు చేయాలని, బక్రీదు సందర్భంగా పశువుల అక్రమ రవాణా జరగకుండా చూడాలని సిబ్బందిని ఆదేశించారు.

ఆపరేషన్ ముస్కాన్..

జులైలో నిర్వహించిన ఆపరేషన్ ముస్కాన్–3లో చైల్డ్ వెల్ఫేర్ అధికారులు ఇతర శాఖల సమన్వయంతో జిల్లాలో రెండు పోలీస్ టీమ్‌లను ఏర్పాటు చేసి జిల్లా వ్యాప్తంగా 32మంది పిల్లలను సంరక్షించామని ఎస్పీ తెలిపారు. వెట్టిచాకిరికి గురవుతున్న పిల్లల సమాచారం స్థానిక పోలీసుస్టేషన్ లేదా చైల్డ్ వెల్ఫేర్ టోల్‌ఫ్రీ 1059 లేదా 100, డీఎస్పీ సూర్యాపేట 9440795624, డీఎస్పీ కోదాడ 8332902421 ఫోన్ నెంబర్లకు తెలియజేయాలని ఎస్పీ సూచించారు.

రోడ్ సేఫ్టీ పోస్టర్ ఆవిష్కరణ


పోస్టర్ ఆవిష్కరిస్తున్న ఎస్పీ పరిమళహననూతన్

సూర్యాపేట క్రైం : ముందు జాగ్రత్తలతోనే రోడ్డు ప్రమాదాలను నివారించవచ్చునని జిల్లా ఎస్పీ జె.పరిమళహననూతన్ అన్నారు. మంగళవారం జిల్లా పోలీసు కార్యాలయంలో రోడ్డు సేఫ్టీ స్టిక్కర్స్, పోస్టర్లను ఆవిష్కరించి ఆమె మాట్లాడారు. రోడ్డు ప్రమాదాల వల్ల చాలామంది ప్రాణాలు కోల్పోతున్నారని అనేక కుటుంబాలు పెద్ద దిక్కును కోల్పోతున్నాయని తెలిపారు. వాహనదారుల్లో మార్పు రావాలన్న ఉద్ధేశంతో జిల్లా పోలీసు శాఖ ఒక వినూత్న రీతిలో ప్రమాదాల నివారణకు, రోడ్డు భద్రత పట్ల అవగాహనకు రోడ్డు సేఫ్టీ స్టిక్కర్స్‌ను రూపొందించడం జరిగిందని చెప్పారు. ఈ స్టిక్కర్స్‌ను స్థానిక ప్రజలు, విద్యార్థులతో కలిసి ప్రతి వాహనానికి అంటిస్తామని పేర్కొన్నారు. అదే విధంగా షార్ట్‌ఫిలిమ్స్ పోస్టర్స్ ఆవిష్కరణ చేశారు. ప్రజలకు అవగాహన కల్పించడానికి స్నేహిత, షీటీమ్స్‌పై లఘు చిత్రాన్ని నిర్మించడం జరిగిందని తెలిపారు. ఈ చిత్రాల నిర్మాణానికి కృషి చేసిన డీఎస్పీ సునితామోహన్ తదితరులను ఆమె అభినందించారు. కార్యక్రమంలో డీఎస్పీలు, సీఐలు, ఎస్ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత


పోలీసు పునరావాసం చెక్కు అందజేస్తున్న ఎస్పీ

సూర్యాపేట క్రైం : ఎలాంటి ఆధారం లేనివారికి పోలీసు శాఖ ఆధ్వర్యంలో ఆర్థిక సాయం చేస్తూ చేయూతనిస్తున్నట్లు జిల్లా ఎస్పీ జె.పరిమళహననూతన్ తెలిపారు. మంగళవారం జిల్లా పోలీసు కార్యాలయంలో సూర్యాపేట పట్టణానికి చెందిన శ్రీనాథ్‌కు ఆరోగ్యం బాగా లేకపోవడంతో వైద్య ఖర్చుల కోసం రూ.10 వేల చెక్కును ఆమె అందజేసి మాట్లాడారు. హుజూర్‌నగర్ పట్టణంలో ఇద్దరు పేద పిల్లలను పాఠశాలలో చేర్పించి వారికి సాయం చేస్తున్నామన్నారు. పునరావాస కార్యక్రమానికి ప్రతి నెల విరాళాలు అందజేస్తున్న సిబ్బందికి ఎస్పీ అభినందనలు తెలియజేశారు. కార్యక్రమంలో డీఎస్పీలు, సీఐలు, ఎస్ఐలు పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

- జేసీ సంజీవరెడ్డి


రికార్డులు పరిశీలిస్తున్న జాయింట్ కలెక్టర్

చివ్వెంల(సూర్యాపేట) : ప్రభుత్వ పథకాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా జాయింట్ కలెక్టర్ కె.సంజీవ్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండల పరిధిలోని గుంజలూరు గ్రామంలో రైతులు దరఖాస్తు చేసుకున్న సాదా బైనామా రికార్డులను పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో భూ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం రెవెన్యూ గ్రామసభలు నిర్వహిస్తోందని పేర్కొన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ ఇ.వి.రమణరావు, వీఆర్ఓ షాబోద్దిన్ తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగులు సమన్వయంతో పనిచేయాలి

- సీపీఓ సుబ్బారావు



మాట్లాడుతున్న సీపీఓ, హాజరైన ప్రభుత్వ ఉద్యోగులు

సూర్యాపేట : ప్రభుత్వ పథకాలు ప్రజలకు చేరి ఆశించిన ఫలితాన్ని ఇవ్వడంలో క్షేత్రస్థాయిలో ఉద్యోగుల సహకారం, సమన్వయం చాలా అవసరం అని ముఖ్య ప్రణాళిక అధికారి సుబ్బారావు తెలిపారు. మంగళవారం స్థానిక ఎస్వీ ఇంజనీరింగ్ కళాశాలలో ప్రభుత్వ ఉద్యోగులకు ఈ లెర్నింగ్‌పై 3 రోజుల శిక్షణ తరగతుల కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. చక్కని ప్రణాళికతో పనులను త్వరగా పూర్తి చేయవచ్చన్నారు. నిర్ధేశించిన పనిపట్ల దీక్ష కలిగి ఉండాలని స్పష్టం చేశారు. ప్రణాళికాయుతంగా పనిచేసేందుకు చేసిన పనిని సకాలంలో నివేదించేందుకు ఆధునిక పరిజ్ఞానాన్ని వాడే ప్రక్రియ పట్ల సామర్థ్యాన్ని పెంచుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఈ డిస్ట్రిక్ట్ మేనేజర్ అహ్మద్ గఫార్, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

నిరుద్యోగులకు ఇంటర్వ్యూలు


ఇంటర్వ్యూ నిర్వహిస్తున్న ప్రతినిధులు

దురాజ్‌పల్లి(సూర్యాపేట) : రాష్ట్ర ప్రభుత్వం, ఉబర్ సంస్థ ఆధ్వర్యంలో నిరుద్యోగులకు ఉపాధి కల్పించడానికి ఏర్పాటు చేసిన డ్రైవర్ ఎంపవర్‌మెంట్ స్కీం లబ్ధిదారుల ఎంపికకు మంగళవారం కలెక్టరేట్‌లో ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఎస్సీకులాల అభ్యర్థులు గతంలో 396మంది దరఖాస్తు చేసుకోగా 208 మంది ఇంటర్వ్యూలకు హాజరయ్యారు. బీసీ అభ్యర్థులు 496మంది దరఖాస్తు చేసుకోగా సోమవారం నిర్వహించిన ఇంటర్వ్యూకు 377 మంది, మంగళవారం 36మంది హాజరయ్యారు. అదే విధంగా మైనార్టీలు 78మంది దరఖాస్తు చేసుకోగా 52మంది ఇంటర్వ్యూకు హాజరయ్యారు. బుధవారం ఇంటర్వ్యూలు కొనసాగనున్నాయి. కార్యక్రమంలో ఎస్సీ సంక్షేమశాఖ అధికారి దయానందరాణి, బీసీ సంక్షేమ అధికారి నరేందర్ రెడ్డి, ఉబర్ ప్రతినిధులు పాల్గొన్నారు.

3ఆర్స్ తప్పనిసరిగా సాధించాలి

ఆత్మకూర్(ఎస్)(సూర్యాపేట) : ప్రభుత్వ పాఠశాలలు ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా ఉండాలంటే ప్రతి పాఠశాలలో 3ఆర్స్ తప్పనిసరిగా అమలు చేయాలని స్టేట్ అబ్జర్వర్ యానాల వెంకటరెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని విద్యావనరుల కేంద్రంలో నిర్వహించిన 3ఆర్స్‌పై సమీక్ష సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలలో చదివే ప్రతి విద్యార్థి రాయడం, చదవడం, లెక్కల్లో నైపుణ్యాన్ని సాధించే విధంగా ఉపాధ్యాయులు చూడాలన్నారు. కార్యక్రమంలో ఎంఈఓ ధారాసింగ్, క్లస్టర్ ప్రధానోపాధ్యాయులు డి శంకర్‌నాయక్, పుప్పాల మల్లయ్య, బొడ్డు రాధాక్రిష్ణ, వెంకటేశ్వర్లు, మండల పరిధిలోని ప్రధానోపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

పాఠశాల పేరుపై వివాదం



కలకోవలోని జెడ్పీ ఉన్నత పాఠశాల భవనం

మునగాల (కోదాడ) : మండలంలోని కలకోవ జెడ్పీ ఉన్నత పాఠశాల పేరుకు సంబంధించి నెల రోజులుగా గ్రామంలోని రెండు వర్గాల మధ్య వివాదం కొనసాగుతోంది. పూర్తి వివరాలిలా ఉన్నాయి. గ్రామంలోని ఓ ప్రజాప్రతినిధి సహకారంతో గతంలో పాఠశాల నిర్మాణం కోసం కొంత భూమిని విరాళంగా అందజేశారు. దీంతో ఆ భూమిలో పాఠశాల భవన నిర్మాణం జరిగి విద్యా బోధన జరుగుతోంది. కాగా గతంలో సర్పంచ్‌గా పనిచేసి మృతిచెందిన మండవ కోటయ్య పేరును పాఠశాల గోడలపై రాశారు. ఇది జరిగి కొన్నేళ్లయింది. వారం రోజుల క్రితం పాఠశాలలో నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో గ్రామంలోని రెండు వర్గాల మధ్య ఘర్షణ నెలకొంది. ఆ తర్వాత మంగళవారం పాఠశాలపై ఉన్న మండవ కోటయ్య పేరును పాఠశాల ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయుడు తొలగిస్తుండగా గ్రామంలోని ఒక వర్గం పాఠశాలకు చేరుకొని అడ్డుకున్నారు. ఉపాధ్యాయులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. డీఈఓ ఆదేశాల మేరకు తాము పాఠశాలపై ఉన్న పేరును తొలగిస్తున్నామని పాఠశాల ఇన్‌చార్జి ఉపాధ్యాయురాలు వై.జ్యోతి వారికి తెలిపారు. పాఠశాలలో వివాదం జరుగుతుండడంతో విద్యార్థులు పాఠశాలను వదలి ఇళ్లకు వెళ్లారు. పాఠశాల విషయమై ఎప్పుడు ఏం జరుగుతుందోనని విద్యార్థులు, ఉపాధ్యాయులు, గ్రామస్తులు ఆందోళనకు వ్యక్తం చేస్తున్నారు.

వేల్పుచర్ల అంగన్‌వాడీ కేంద్రాన్ని ఆదర్శంగా తీసుకోవాలి

జిల్లా సంక్షేమ అధికారి మున్నయ్య


రిజిస్టర్‌ను పరిశీలిస్తున్న జిల్లా సంక్షేమ అధికారి

అర్వపల్లి (తుంగతుర్తి) : వేల్పుచర్ల అంగన్‌వాడీ కేంద్రాన్ని జిల్లాలోని అన్ని అంగన్‌వాడీలు ఆదర్శంగా తీసుకోవాలని జిల్లా సంక్షేమ అధికారి వి. మున్నయ్య కోరారు. మంగళవారం తిమ్మాపురం, నాగారం, రామన్నగూడెం, వేల్పుచర్ల గ్రామాల్లో అంగన్‌వాడీ కేంద్రాలను ఆయన తనిఖీ చేశారు. ఈసందర్భంగా మున్నయ్య మాట్లాడుతూ వేల్పుచర్ల అంగన్‌వాడీలో చిన్నారులు ఎంతో చురుకుగా ఉన్నారని బాగా చదువుకుంటున్నారని తెలిపారు. కలెక్టర్ కూడా ఇటీవలే ఈ కేంద్రం చిన్నారులతో మాట్లాడి సంతోషం వ్యక్తం చేశారన్నారు. జిల్లాలో 1209 అంగన్‌వాడీ కేంద్రాలు నడుస్తున్నాయని వీటిలో 80వేల మంది చిన్నారులు చదువుకుంటున్నారని చెప్పారు. వేల్పుచర్ల కేంద్రాన్ని మోడల్ అంగన్‌వాడీగా తీర్చదిద్దనున్నట్లు మున్నయ్య తెలిపారు. కార్యక్రమంలో హెచ్ఎం ఆనంద, అంగన్‌వాడీ టీచర్లు కె. ధనలక్ష్మి, పుష్ప, రాధ, పరమేశ్వరి, అరుణ తదితరులు పాల్గొన్నారు.

‘రెడ్డి కులస్తులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి’


వేంకటరామారెడ్డికి నివాళులర్పిస్తున్న నాయకులు

తిరుమలగిరి (తుంగతుర్తి) : రెడ్డి కులస్తుల అభివృద్ధి కోసం ప్రభుత్వం ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని రెడ్డి జాగృతి రైతు విభాగం జిల్లా అధ్యక్షుడు కంబాల శ్రీనివాస్‌రెడ్డి, యువజన విభాగం అధ్యక్షుడు మందడి సోమేష్‌రెడ్డి కోరారు. రాజ్‌బహదూర్ వేంకటనామారెడ్డి 149వ జయంతి వేడుకలను మండలంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి మాట్లాడారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు ఈసం లింగారెడ్డి, రైతు విభాగం జిల్లా ఉపాధ్యక్షుడు రవీందర్‌రెడ్డి నాయకులు సంకెపల్లి కొండల్ రెడ్డి, కలకోట మల్లారెడ్డి, కె.రవీందర్‌రెడ్డి, కాకి వెంకట్‌రెడ్డి, ఎస్.సత్తిరెడ్డి, మూల రవీందర్‌రెడ్డి, విఠల్‌రెడ్డి, మూల వెంకట్‌రెడ్డి, దుంపల కృష్ణారెడ్డి, కె.సోమిరెడ్డి పాల్గొన్నారు.



సాహితీ సమ్మోహనుడు

ఆయన మాట్లాడితేనే కవితలు వెల్లువలా వస్తుంటాయి.. రచనలు అచ్చ తెలుగులో అక్షరాలు నాట్యమాడినట్లుగా ఉంటాయి.. సాధారణ భాషలో ఉండే కవితలు సామాన్యులకు కూడా ఇట్టే అర్థమవుతాయి. పుస్తకమంతా చదివినా అప్పుడే అయిపోయిందా అనే రీతిలో ఉంటాయి మిర్యాలగూడ పట్టణానికి చెందిన మోహన్‌రుషి కవితలు. ఈయన కవితలు మిర్యాలగూడకే కాదు తెలుగు వారందరికీ పరిచయమే. మోహన్‌రుషి రాసిన జీరోడిగ్రీ పుస్తకానికి అవార్డు సైతం లభించింది. ఇటీవల విడుదల చేసిన దిమాక్ ఖరాబ్ పుస్తకానికి మంచి ఆదరణ లభిస్తోంది.

\- మిర్యాలగూడ

సాహిత్యం

- మోహన్‌రుషి మొట్టమొదటి పుస్తకం 'జీరోడిగ్రీ'కి అవార్డు
- దిమాక్ ఖరాబ్‌కు ఆదరణ
- మరో సంపుటికి కవితలు సిద్ధం

మిర్యాలగూడ పట్టణం నందిపాడు రోడ్డులోని ఆటోనగర్‌కు చెందిన భావనారుషి, రాజమల్లమ్మ కుమారుడు మోహన్‌రుషి. మిర్యాలగూడలోని ఎన్ఎస్‌పీ క్యాంపు పాఠశాలలో ప్రాథమిక విద్య, బకల్‌వాడ ఉన్నత పాఠశాలలో ఉన్నత విద్యను పూర్తి చేశారు. ఆ తర్వాత ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్‌మీడియట్‌ను పూర్తి చేసిన రుషి డిగ్రీ కేఎన్ఎం డిగ్రీ కళాశాలలో చదివారు. మోహన్‌రుషి తండ్రి భావనారుషి ప్రభుత్వ ఉపాధ్యాయుడు (తెలుగు పండిట్)గా పాఠశాలల్లో పని చేశారు. దాంతో మోహన్‌రుషికి తండ్రి వద్ద ఉన్న తెలుగు సాహిత్యం పుస్తకాలు చదవడం ఉన్నత విద్యా దశలోనే అలవర్చుకున్నాడు. అదే అలవాటు కవితలు రాసే వరకు వెళ్లింది. పాఠశాల, కళాశాల స్థాయి నుంచే చిన్న చిన్న కవితలు రాస్తూ మోహన్‌రుషి అందరి మన్ననలు పొందేవారు. అప్పట్లో ఆయన కవితలు అన్ని పత్రికలు, మ్యాగ్జిన్లలో ముద్రించారు. మొట్టమొదటి కవిత 'గుర్తింపు' 1992లో ఆంధ్రప్రభ పత్రికలో ముద్రించబడింది. ఆ తర్వాత కొంతకాలం పాటు పూర్తిగా కవితలు రాస్తూ సమయం గడిపారు. ప్రస్తుతం మోహన్‌రుషి హైదరాబాద్‌లోని ఓ ప్రైవేట్ యాడ్ ఏజెన్సీలో కాపీ రైటర్‌గా పనిచేస్తున్నారు.

కవి సంగమంతో కవితాలోకంలోకి..

చిన్ననాటి నుంచి కవితలు రాసిన మోహన్‌రుషి



సుమారు ఎనిమిది ఏళ్ల పాటు కవితలకు విరామం ఇచ్చారు. కాగా ఖమ్మం జిల్లాకు చెందిన కవి యాకుబ్ ఫేస్‌బుక్‌లో 'కవి సంగమం' పేరుతో గ్రూప్ క్రియేట్ చేయడం, మోహన్‌రుషి కూడా గ్రూప్‌లో సభ్యుడిగా ఉండడం వల్ల తిరిగి కవితల సంపుటిని మొదలు పెట్టారు. ఆ తర్వాత 2014లో 'జీరోడిగ్రీ' అనేక పుస్తకాన్ని రాశారు. జీరోడిగ్రీ కవిత్వంలో నగర జీవితంపై గ్లోబలైజేషన్‌లో మానవ సంక్షోభం గురించి రాశారు. ఆ తర్వాత 2015లో తెలంగాణ కథల సంపుటిలో మోహన్‌రుషి రాసిన 'థర్డ్ డిగ్రీ' ప్రచురితమైంది. ఇటీవల కాలంలో 'దిమాక్ ఖరాబ్' పుస్తకాన్ని ఆవిష్కరించారు. కాగా పుస్తకానికి సాహితీ ప్రియుల నుంచి మంచి


'దిమాక్ ఖరాబ్' పుస్తకావిష్కరణ(ఫైల్)

ఆదరణ లభించింది.

తొలి పుస్తకం 'జీరోడిగ్రీ'కి అవార్డు

మోహన్‌రుషి రాసిన తొలి పుస్తకం 'జీరో డిగ్రీ'కి అవార్డు లభించింది. ఖమ్మం జిల్లా రొట్టమాకు రేవు గ్రామానికి చెందిన కవి యాకుబ్ 'రొట్టమాకు రేవు' పేరుతో నెలకొల్పిన సంస్థ ద్వారా అందజేసిన 'కె.ఎల్ నర్సింహారావు స్మారక అవార్డు'ను మోహన్‌రుషి 2015లో 'జీరోడిగ్రీ'కి అందుకున్నారు. నమస్తే తెలంగాణా పత్రిక ఎడిటర్ కట్టా శేఖర్‌రెడ్డి, ఎమ్మెల్యే రసమయి బాలకృష్ణతో పాటు పలువురి ప్రముఖుల ద్వారా అవార్డు అందుకున్నారు. ప్రస్తుతం రాసిన రెండవ కవితా సంపుటి 'దిమాక్ ఖరాబ్'ను కూడా ఇటీవల మిర్యాలగూడలో నమస్తే తెలంగాణా పత్రిక ఎడిటర్ కట్టా శేఖర్ రెడ్డి, సాక్షి కార్టూనిస్ట్ శంకర్, ప్రజా గాయకుడు గోరటి వెంకన్నలతో పాటు పలువురు ప్రముఖులతో పుస్తకాన్ని ఆవిష్కరించారు. కాగా మూడవ కవితా సంపుటిని కూడా 2018వ సంవత్సరంలో ముద్రించడానికి సిద్ధంగా ఉన్నారు.



నెరవేరిన కల


- త్రిపురారంలో ప్రారంభానికి సిద్ధంగా గ్రంథాలయం
- సుమారు రూ.20లక్షలతో నిర్మాణం
- హర్షం వ్యక్తం చేస్తున్న ప్రజలు
- రేపు మంత్రి జగదీశ్‌రెడ్డి చేతుల మీదుగా ప్రారంభం

త్రిపురారం(నాగార్జునసాగర్) : మండల కేంద్రంలోని సాగర్ రహదారికి సమీపంలో నూతనంగా నిర్మించిన శాఖా గ్రంథాలయ భవనం అధునాతన హంగులతో రూపుదిద్దుకుంది. ఈ భవనం నిర్మాణ పనులు పూర్తికావడంతో పాఠకుల ఏళ్ల నాటి కల నెరవేరనుంది. గత 30 ఏళ్లుగా మండల కేంద్రంలోని అద్దె భవనంలో కొనసాగుతున్న విషయాన్ని గమనించిన ప్రభుత్వం గ్రంథాలయ భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేసింది. మండల కేంద్రంలోని సాగర్ రహదారికి సమీపంలో భవన నిర్మాణం కోసం అధికారులు స్థలాన్ని కేటాయించారు. రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి జగదీశ్‌రెడ్డి అభివృద్ధి నిధులు రూ. 5లక్షలు, నల్లగొండ ఎంపీ గుత్తా సుఖేందర్‌రెడ్డి అభివృద్ధి నిధులు రూ. 5లక్షలు, ఎమ్మెల్సీ పూల రవీందర్ నిధులు రూ. 2లక్షలతో పాటు మండల కేంద్రంలోని పలువురి దాతల సహకారంతో సుమారు రూ. 20లక్షల నిధులతో గత ఏడాది గ్రంథాలయ నూతన భవన నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. ఈ భవనం నిర్మాణ పనులు పూర్తి కావడంతో ప్రారంభానికి సిద్ధంగా ఉంది. సొంత భవన నిర్మాణం చేపట్టడం వల్ల మండల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈనెల 24న రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి జగదీశ్‌రెడ్డి చేతుల మీదుగా ఈ గ్రంథాలయ భవనం ప్రారంభించనున్నట్లు తెలిసింది.

అందుబాటులో పుస్తకాలు

గ్రంథాలయంలో సామాజిక, ధార్మిక, చారిత్రక పుస్తకాలు 2800 వరకు ఉన్నాయి. వివిధ పోటీ పరీక్షలకు సిద్ధమయ్యేందుకు పుస్తకాలను అందుబాటులో ఉంచారు. గ్రంథాలయానికి శాశ్వత సభ్యులుగా 200 మంది, రోజువారి పాఠకులు మరో 60 మంది వరకు ఉన్నారు.

చిలుకూరు స్ఫూర్తితో గ్రంథాలయ నిర్మాణం



చిలుకూరు గ్రంథాలయ నిర్మాణం స్ఫూర్తితోనే త్రిపురారంలో నూతన గ్రంథాలయ భవనానికి శ్రీకారం చుట్టాం. భవన నిర్మాణానికి ప్రజాప్రతినిధులు, త్రిపురారం వ్యాపారస్తులు సహాయ సహకారాలు అందించారు. దీంతో నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తి చేయగలిగాం. భవన నిర్మాణానికి నిధులు సహకరించిన దాతలకు ప్రత్యేక కృతజ్ఞతలు.

\-అనుముల నర్సింహారెడ్డి, గ్రంథాలయ నిర్మాణ కమిటీ చైర్మన్

ఆధ్యాత్మికం

వైభవంగా సువర్ణ పుష్పార్చన

యాదగిరికొండ (ఆలేరు) : యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో మంగళవారం సువర్ణ పుష్పార్చన, అష్టోత్తరాలు, సాయంకాలం అమ్మవారికి వెండి జోడు సేవలను ఆలయ అర్చకులు వైభవంగా నిర్వహించారు. సుదర్శన హోమం, లక్ష్మీ, గరుడ, గంధర్వ, నారాయణ, ఆంజనేయం, సుదర్శనం, వంటి దేవతల మూల మంత్రాలతో హవనం చేశారు. దేవస్థానం ఏర్పాటు చేసిన 108 బంగారు పుష్పాలతో సువర్ణ పుష్పార్చన, స్వయం భూమూర్తులకు వేదమంత్రాలతో అభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక సేవలో అమ్మవారిని అధిష్టింపచేసి శ్రీసూక్తంతో అమ్మవారిని కొలిచి ఆరాధన చేసి ప్రత్యేక పూజలు, స్వామిఅమ్మవార్లకు తులసీ దళాలతో పుష్పార్చన చేశారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం ఈఓ గీతారెడ్డి, ఆలయ ప్రధానార్చకులు నల్లందీగళ్ లక్ష్మీనరసింహాచార్యులు, మంగళగిరి నరసింహామూర్తి, కాండూరి వెంకటాచార్యులు, ఆలయ అదికారులు రఘు, వేముల వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.


ఆలయంలో నిత్య కల్యాణం చేస్తున్న ఆలయ అర్చకులు

స్వామి అమ్మవార్లను దర్శించుకున్న ఇంటలిజెన్స్ ఐజీ

యాదగిరికొండ (ఆలేరు) : ఇంటలిజెన్స్ ఐజీ సజ్జనార్ మంగళవారం లక్ష్మీ నరసింహస్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయనకు ఆలయ అర్చకులు పూలమాలతో స్వాగతం పలికారు. గర్భాలయంలోని స్వామి అమ్మవార్లకు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆయనకు ఆలయ అర్చకులు వేద మంత్రాలతో ఆశీర్వచనం చేశారు. ఈకార్యక్రమంలో ఆలయ ప్రధానార్చకులు కారంపూడి నరసింహాచార్యులు, చింతపట్ల రంగాచార్యులు, వజ్జల లక్ష్మణాచార్యులు, మంగళగిరి నరసింహామూర్తి ఆలయ అధికారులు దోర్బల భాస్కర శర్మ, రఘు, సింహాచార్యులు తదితరులు పాల్గొన్నారు.


ఐజీ సజ్జనార్‌ను ఆశీర్వదిస్తున్న ఆలయ అర్చకులు

ఆందోళన వద్దు

- గంధమల్ల, బస్వాపురం నిర్వాసితులకు న్యాయం చేస్తాం : కలెక్టర్
- అభిప్రాయాలు చెప్పిన 93 మంది..
- బాధితులకు అండగా ఉంటామన్న ప్రజాప్రతినిధులు

సాక్షి, యాదాద్రి :

కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగా నిర్మించనున్న గంధమల్ల, బస్వాపురం రిజర్వాయర్ల భూనిర్వాసి తులకు న్యాయం చేస్తామని, బాధితులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని కలెక్టర్ అనితారామచంద్రన్ అన్నారు. పర్యావరణ అనుమతులపై జిల్లా కలెక్టర్ అధ్యక్షతన మంగళవారం జిల్లా కేంద్రం సమీపంలోని రాయిగిరిలోని ఓ ఫంక్షన్ హాల్‌లో ప్రజాభిప్రాయ సేకరణ చేపట్టారు. ఇందులో ప్రజాప్రతినిధులు, ముంపు గ్రామాల ప్రజలు అన్నివర్గాలకు చెందిన 93 మంది తమ అభిప్రాయాలు, సూచనలు తెలిపారని కలెక్టర్ అనితారామచంద్రన్ తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అందరి అభిప్రాయాలు సలహాలను తీసుకుని కేంద్ర ప్రభుత్వ పర్యావరణ, అటవీ వాతావరణ మార్పులు మంత్రిత్వ శాఖకు పంపనున్నట్లు చెప్పారు. కాళేశ్వరం ప్రాజెక్టుకు సంబంధించి నిర్వహించిన ప్రజాభిప్రాయ సేకరణ పర్యావరణ అనుమతుల కోసమేనన్నారు. నిర్వాసితుల భూసేకరణ, నష్ట పరిహారం చెల్లింపు, సహాయ పునరావాస చర్యల విషయంలో ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు సీఈ హరిరాం నాయక్ మాట్లాడుతూ కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగా గంధమల్ల, బస్వాపూర్ రిజర్వాయర్లతో 2.33 లక్షల ఎకరాల కొత్త ఆయకట్టుకు నీరివ్వనున్నట్లు పేర్కొన్నారు. 12 మండలాలు నాలుగు నియోజకవర్గాల్లో 120 రోజులు సాగు నీరిచ్చే విధంగా డిజైన్ చేశామన్నారు. 10 వేల హెక్టార్ల విస్తీర్ణం దాటితే పర్యావరణం కోసం ప్రజాభిప్రాయ సేకరణ చేయాలన్నారు. కార్యక్రమంలో జేసీ రవినాయక్, భువనగిరి ఆర్డీఓ ఎంవీ భూపాల్‌రెడ్డి, ఆలేరు, భువనగిరి మార్కెట్ కమిటీ చైర్మన్లు కాలె సుమలత, పంతులునాయక్, ప్రజాప్రతినిధులు, నాయకులు, ఆయా గ్రామాల ప్రజలు ఎడ్ల సత్తిరెడ్డి, ఉప్పలయ్య మేరెడ్డి శ్యాంప్రసాద్‌రెడ్డి, మేడి రాంనర్సయ్య, బోరెడ్డి రాంరెడ్డి, చందర్‌గౌడ్, నవీన్‌కుమార్, కల్లూరి వెంకటనర్సింహారెడ్డి, పిన్నంరాజు, నర్సింహాచారి, గుండ్లపల్లి స్వామి, రాసాల నిర్మల, మోహన్‌రావు, లగ్గాల రమేష్, శమంతరెడ్డి, కంచర్ల గోవర్ధన్‌రెడ్డి, రాజు, బొట్ల పరమేష్, సోమిరెడ్డి, శ్రీరాములు, బుచ్చిరెడ్డి, ఎగ్గిడి బాలమ్మ, ప్రభాకర్‌రెడ్డి, విష్ణు, అనసూయ, స్వప్న, మమతారెడ్డి, స్వామి, నర్సింహులు బాలరాజు తదితరులున్నారు.



మాట్లాడుతున్న కలెక్టర్ అనితారామచంద్రన్

ప్రజాభిప్రాయ సేకరణ సభ బహిష్కరణ

తుర్కపల్లి(ఆలేరు) : గంధమల్ల, బస్వాపూర్ రిజర్వాయర్ల నిర్మాణానికి భువనగిరి మండలం రాయగిరిలో ప్రభుత్వం చేపట్టిన ప్రజాభిప్రాయ సేకరణ సభను మంగళవారం గంధమల్ల గ్రామస్తులు బహిష్కరించారు. ఇంతవరకు ముంపు గ్రామ రైతులకు ఎటువంటి హామీలు ఇవ్వకుండా నిర్వహించే ప్రజాభిప్రాయ సేకరణను వ్యతి రేకించాలని గంధమల్ల గ్రామస్తులు ఏకతాటిపై నిలిచారు. ఉదయం గంధమల్ల ప్రాజెక్ట్ నిర్మాణానికి ప్రజాభిప్రాయ సేకరణకు వెళ్లాలని డప్పు చాటింపు చేయించిన కొద్దిసేపటికే గ్రామంలో ప్రజలు,రైతుల మధ్య ఆందోళన చెలరేగింది. దీంతో గ్రామస్తులంతా గ్రామపంచాయతీ వద్ద చేరి సమాలోచనలు చేసుకున్నారు. ప్రజాభిప్రాయ సేకరణకు రైతులు, నాయకులు, ప్రజాప్రతినిధులు ఎవరూ హాజరుకావొద్దని గ్రామస్తులంతా సమష్టి నిర్ణయం తీసుకున్నారు.

పరిహారం ప్రకటించే వరకూ సమావేశాలకు హాజరుకాం..



ముంపునకు గురవుతున్న గంధమల్ల గ్రామానికే అధికారులు వచ్చి రైతులకు, ఇటు గ్రామస్తులకు పరిహారం ప్రకటించే వరకూ ఎటువంటి సమావేశాలకు హాజరుకావొద్దని గ్రామస్తులమంతా నిర్ణయం తీసుకున్నాం. నష్టపోతున్న భూనిర్వాసితులకు, ఇళ్లు కోల్పుతున్న వారికి పరిహారం ప్రకటించకుండా సభలు, సమావేశాలు నిర్ణయిస్తే ఏ విధంగా హాజరవుతాం. రైతులకు ఇళ్లు కోల్పోతున్న వారికి ఎటువంటి పునరావాసం కల్పిస్తారో తెలిపే వరకూ గ్రామస్తులమంతా ఏకతాటిపైన నిలబడతాం.

అనుముల వెంకట్‌రెడ్డి, సర్పంచ్, గంధమల్ల



ఆందోళన చేస్తున్న బస్వాపురం గ్రామస్తులు



ధర్నా చేస్తున్న బీజేపీ నాయకులు

ఏవిధంగా ఆదుకుంటారో చెప్పాలి



ప్రాజెక్టుల నిర్మాణంతో గ్రామాలను, వ్యవసాయ భూములను కోల్పోతున్న ప్రజలను, భూనిర్వాసితులను ఏ విధంగా ఆదుకుంటారో స్పష్టం చేయాలి. గ్రామాల్లోకి వెళ్లి ప్రజల అభిప్రాయం తెలుసుకున్న తర్వాతనే భూములు తీసుకోవాలి.

- దొంతిరి శ్రీధర్‌రెడ్డి, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు

పాత పద్ధతినే కొనసాగించాలి



బస్వాపూర్, గంధమల్ల ప్రాజెక్టుల నిర్మాణాన్ని పాత పద్ధతిలోనే కొనసాగించాలి. దీంతో ఏ గ్రామం కూడా ముంపునకు గురి కాకుండా ఉంటుంది. భూములు కోల్పోతున్న రైతులు, ప్రజల వద్దకు వెళ్లి వారి అభిప్రాయం తెలుసుకోవాలి.

- ఎలిమినేటి సందీప్‌రెడ్డి, టీడీపీ జిల్లా కన్వీనర్

అప్పు పుట్టడం లేదు



మేము వ్యవసాయం చేసుకుందామని అప్పు చేద్దామంటే మా గ్రామం ముంపునకు గురవుతుందని ఎవరు అప్పు ఇవ్వడం లేదు. డిమాండ్‌ను బట్టి మా భూములను నష్టపరిహారం ఇస్తేనే మేము గ్రామంలో నుంచి వెళ్లిపోతాం. అప్పటిదాకా వెళ్లే ప్రసక్తే లేదు.

- నర్సింహాచారి, బీఎన్ తిమ్మాపూర్

ఏడు జిల్లాల రైతాంగానికి జీవన రేఖ



తెలంగాణ రాష్ట్రంలో రైతాంగ సమస్యను తీర్చడానికి కాళేశ్వరం ప్రాజెక్టును నిర్మించడం గొప్ప విషయం. ఈ ప్రాజెక్టు వల్ల ఏడు జిల్లా రైతాంగం మంచిగా ఉంటుంది. అంతే కాకుండా ఏడు జిల్లాల రైతాంగానికి జీవన రేఖ వంటిది.

- గొంగిడి మహేందర్‌రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ వంగపల్లి

మా పొట్ట కొట్టొద్దు



మేము గతంలోనే నాగార్జున సాగర్ ప్రాజెక్టు నిర్మాణంలో ఇళ్లు, వాకిళ్లు, మా భూములు కోల్పోయి ఇక్కడి వచ్చి బతుకుతున్నాం. ఇప్పుడు బస్వాపూర్ ప్రాజెక్టును నిర్మాణం చేస్తామని, మమల్ని పంపించే ప్రయత్నాలు జరుగుతున్నాయి. గిరిజనులమైన మా పొట్టకొట్టకుండా ప్రభుత్వం వ్యవహరించాలి.

- భద్రునాయక్, లప్పానాయక్‌తండా

ప్రాజెక్టులకు వ్యతిరేకం కాదు



ప్రాజెక్టుల నిర్మాణానికి సీపీఐ వ్యతిరేకం కాదు, కానీ ప్రాజెక్టుల నిర్మాణంతో ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నందుకు మేము పోరాటాలు చేస్తున్నాం. గతంలో చేపట్టిన బునాదిగాని కాల్వ పనులు ఇంకా పూర్తి కాలేదని, యాదాద్రి దేవస్థానం అభివృద్ధికి భూసేకరణ జరిపి, నిర్వాసితులకు డబ్బులు ఇవ్వలేదు.

- గోద శ్రీరాములు, సీపీఐ జిల్లా కార్యదర్శి

వందశాతం న్యాయం చేస్తాం



రాష్ట్రంలోని కోటి ఎకరాల పంటలకు సాగు నీరు ఇవ్వాలనే దృఢ సంకల్పంతో సీఎం కేసీఆర్ కాళేశ్వరం ప్రాజెక్టును నిర్మిస్తున్నారు. ఈ ప్రాజెక్టు నిర్మించి లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా మల్లన్న సాగర్ నుంచి గంధమల్ల, బస్వాపూర్ రిజర్వాయర్లకు నీరు అందించడానికి కృషి చేస్తున్నారు. దీంతో ఆలేరు, భువనగిరి ప్రాంతాలు సస్యశ్యామలంగా ఉంటాయి.

- ఎంపీ బూర నర్సయ్యగౌడ్

వాగులు లేనిచోట రిజర్వాయర్‌లా..



గంధమల్ల, బస్వాపురం రిజర్వాయర్‌లను అధిక సామర్థ్యంతో నిర్మిస్తున్నారు. పెద్ద ఎత్తున నిర్మిస్తున్న జలాశయాలు నీటిని ఆపే శక్తి వాటికి ఉంటుందా, కిందికి వాగులు లేకపోవడం వల్ల జరిగే ప్రమాదాలు ఎలా నివారిస్తారు. చిన్నచిన్న చెరువులను నింపడం ద్వారా రైతులకు మేలు చేయవచ్చు.

- కొమ్మిడి నర్సింహారెడ్డి, మాజీ ఎమ్మెల్యే, భువనగిరి

మూసీకి అనుసంధానం చేయాలి



కాళేశ్వరం ప్రాజెక్టును మూసీకి అనుసంధానం చేయాలి. దాని ద్వారా మూసీ ప్రక్షాళన జరుగుతుంది. అలాగే భారీ రిజర్వాయర్లతో పర్యావరాణానికి ప్రమాదాలు ఉన్నాయా స్పష్టం చేయాలి.

-ఎలిమినేటి కృష్ణారెడ్డి, ఎమ్మెల్సీ

భావితరాల కోసం రిజర్వాయర్లు



ఆలేరు, భువనగిరి ప్రాంతాల్లో వెయ్యి ఫీట్లు బోర్లు వేసిన నీళ్లు పడని దుస్థితి నెలకొంది. భావి తరాలు నీటి సమస్య తలెత్తకుండా గంధమల్ల, బస్వాపూర్ రిజర్వాయర్లను సీఎం కేసీఆర్ నిర్మిస్తున్నారు. భూ నిర్వాసితులకు ఎవరికి అన్యాయం చేయం, వారందరికి మేము భరోసాగా నిలుస్తాం.

- పైళ్ల శేఖర్‌రెడ్డి, ఎమ్మెల్యే, భువనగిరి

పర్యావరణానికి వంద శాతం క్లియరెన్స్



కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మించడానికి పర్యావరణ అనుమతులు వందశాతం లభించాయి. ప్రజాభిప్రాయ సేకరణలో రాజకీయ పార్టీల నాయకులు, ప్రజలు వందశాతం క్లియరెన్స్ తెలిపారు. ఈ ప్రజాభిప్రాయ సేకరణలో ఎవరు కూడా అడవులు, వన సంపద, జంతువులకు ఇబ్బందులు తలెత్తుతాయనే అంశాన్ని చర్చించలేదు.

- కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి, ఎమ్మెల్యే, మునుగోడు

పచ్చదనానికి ప్రాజెక్టులు కావాలి



పచ్చదనం కావాలంటే కచ్చితంగా ప్రాజెక్టులు నిర్మించుకోవాలి. ప్రపంచంలోనే అతి పెద్ద ఫ్లోరోసిస్ ప్రాంతంగా ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని మునుగోడు, ఆలేరు, భువనగిరి ప్రాంతాలుగా గుర్తించారు. ఈ ప్రాంతాలకు కాళేశ్వరం ద్వారా గోదావరి నీళ్ల తీసుకువచ్చి ఫ్లోరైడ్ భూతాన్ని సీఎం తరిమికొడుతున్నారు.

- కర్నె ప్రభాకర్, ఎమ్మెల్సీ

నిరంకుశంగా వ్యవహరిస్తున్నారు



అధికారులు నిరంకుశంగా వ్యవహరిస్తున్నారు. పంట పొలాలు, వన సంపద పూర్తిగా నాశనం చేసే విధంగా ప్రభుత్వం వ్యవహరిస్తుంది. పునరావాసం, నష్ట పరిహారం మాట వివరాలు స్పష్టం చేయాలి.

- జహంగీర్, సీపీఎం జిల్లా కార్యదర్శి

రైతుల అభ్యున్నతే ప్రభుత్వ లక్ష్యం

- విద్యుత్ శాఖ మంత్రి జగదీశ్‌రెడ్డి
- సహకార సంఘాలు బలోపేతం కావాలి
- కోదాడ సహకార సంఘ భవనం ప్రారంభం

కోదాడ:

తెలంగాణ రైతుల అభ్యున్నతే తమ ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి జి. జగదీష్‌రెడ్డి అన్నారు. రైతుల కోసం కేసీఆర్ అనేక సాగునీటి ప్రాజెక్టులను చేపట్టారని, వాటిని రానున్న రెండు సంవత్సరాల్లోనే పూర్తి చేసి హరిత తెలంగాణను సాధించబోతున్నామని పేర్కొన్నారు. మంగళవారం కోదాడలోరూ.65 లక్షల నిధులతో నిర్మించిన కోదాడ ప్రాథమిక సహకార సంఘ నూతన భవనాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. సహకార సంఘాలు బలోపేతమై రైతులకు మరిన్ని సేవలందించాలని కోరారు. కోదాడ సంఘం భవనానికి సొంత నిధులు సమకూర్చుకోవడం అభినందనీయమని, ఈ సంఘాన్ని ఇతర సంఘాలు ఆదర్శంగా తీసుకోవాలని కోరారు. వచ్చే సంవత్సరం నుంచి ఎకరాకు రూ.8వేల ఆర్థికసాయాన్ని తెలంగాణ ప్రభుత్వం ఇస్తోందని, దీంతో రైతులు పెట్టుబడులకు అప్పులు చేయాల్సిన బాధ తప్పుతుందన్నారు.

24 గంటల కరెంట్ వద్దంటున్నారు..

తెలంగాణ ప్రభుత్వం వ్యవసాయానికి 24 గంటల ఉచిత విద్యుత్ ఇస్తున్నామని, రైతులు మాత్రం మాకు వద్దని చెపుతున్న విచిత్ర పరిస్థితి రాష్ట్రంలో ఉందన్నారు. ఆంధ్ర ప్రాంతానికి చెందిన కొందరు నేతలు మీకు ఇదేలా సాధ్యమైందని అడుగుతున్నారన్నారు. కోదాడ పీఏసీయస్ చైర్మన్ తోట జ్యోతి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో నల్లగొండ ఎంపీ గుత్తా సుఖేందర్‌రెడ్డి, కోదాడ ఎమ్మెల్యే ఎన్.పద్మావతి, డీసీసీబీ చైర్మన్ పాండురంగారావు, మున్సిపల్ చైర్‌పర్సన్ వంటిపులి అనిత, మార్కెట్ చైర్మన్ శశీధర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే చందర్‌రావు, నాయకులు డేగబాబు, గరిణె కోటేశ్వరరావు, మట్టపల్లియాదవ్, పారసీతయ్య, ఎర్నేని బాబు, పాశం లక్ష్మి, కుక్కడపు బాబు, సత్యబాబు, ఓరుగంటి ప్రభాకర్, బొల్లు ప్రసాద్, యాదా రమేష్, మట్టపల్లి శ్రీనివాస్, రాయపూడి వెంకటనారాయణ, నాగరాజు, రాయల కష్ణ పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి జగదీశ్‌రెడ్డి

సామాజిక న్యాయానికి ఐక్యంగా ఉద్యమించాలి


సమావేశంలో మాట్లాడుతున్న విశ్వేశ్వరరావు

భువనగిరి : సామాజిక న్యాయానికి ఐక్యంగా ఉద్యమించాలని తెలంగాణ మేధావుల ఫోరం రాష్ట్ర కన్వీనర్ ప్రొఫెసర్ విశ్వేశ్వరరావు పిలుపునిచ్చారు. మంగళవారం పట్టణంలోని ఎస్వీ హోటల్‌లో జరిగిన మేధావుల ఫోరం జిల్లా విస్తృత స్థాయి సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. తెలంగాణ వస్తే సామాజిక న్యాయం వస్తుందని చెప్పిన ముఖ్యమంత్రి మూడేళ్లు గడుస్తున్నాఎస్సీ, ఎస్టీ, బీసీ, ఎంబీసీ ,మైనార్టీలు అనేక ఇబ్బందులు పడుతున్నరన్నారు. బంగారు తెలంగాణ నిర్మాణానికి కృషి చేస్తున్నామని చెబుతున్న ప్రభుత్వం సామాజిక వర్గాల ప్రజలను మాత్రం పట్టించుకోవడం లేదన్నారు. భారత దేశంలో తెలంగాణను నంబర్ వన్ ల్యాండ్ మాఫియాగా మార్చిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. నర్సింహ్మా అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో రాష్ట్ర కో కన్వీనర్ హిమబిందు, మేధావుల నాయకులు అశయ్య, జహంగీర్, నర్సింహ్మా, బాలరాజ్, మల్లేష్, గోట్టిపాముల బాబురావ్, శంకర్, యాదగిరి, అంజయ్య,భువనగిరి శ్రీనివాస్, బట్టు రాంచంద్రయ్యలు పాల్గొన్నారు.

దర్గా అభివృద్ధికి కృషి


దర్గాలో ప్రార్థనలు చేస్తున్న ఎమ్మెల్యే రవీంద్రకుమార్

చింతపల్లి : దర్గా అభివృద్ధికి కృషి చేస్తామని జెడ్పీ చైర్మన్ నేనావత్ బాలునాయక్, ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని పీకేమల్లేపల్లిలోని హజరత్ అబ్బాస్ దర్గాలో పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భక్తుల సౌకర్యార్థం అన్నదాన సత్రానికి ఎమ్మెల్యే తన సొంత నిధుల నుంచి రూ.ఐదు లక్షలు మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు. కార్యక్రమంలో టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గోపిడి కిష్టారెడ్డి, మాజీ ఎంపీపీ బొరిగం భూపాల్, ఉజ్జిని విద్యాసాగర్‌రావు, ఉడుతల అక్రమ్‌యాదవ్, చందర్‌నాయక్, ప్రసాద్, దర్గా చైర్మన్ రమేశ్‌రాజు,సయ్యద్‌పాషా పాల్గొన్నారు.

అవినీతి రహిత సమాజాన్ని స్థాపించాలి

- రాజ్యాధికారం వంశపారంపర్యం కాదు
- హైకోర్టు విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ బి.చంద్రకుమార్

నల్లగొండ కల్చరల్ : అవినీతి రహిత సమాజాన్ని స్థాపించాల్సిన అవసరం ఉందని హైకోర్టు విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ బి.చంద్రకుమార్ అభిప్రాయపడ్డారు. జిల్లా కేంద్రలోని నీలగిరి కళాశాలలో రాజ్యాంగ పరిపాలన పరిరక్షణపై మంగళవారం నిర్వహించిన అవగాహన సదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ప్రజలకు రాజ్యాంగం కల్పించిన హక్కులను కాపాడాలన్నారు. అయితే రాజ్యాధికారం వంశపారంపర్య పాలన కాదని ధనవంతుడికి పేదవాడికి ఒకే రకమైన అధికారం గల సమాజాన్ని నిర్మించాలన్నారు. కులమత శక్తులకు అతీతంగా విద్యార్థిదశ నుంచే నాయకత్వ లక్షణాలను పెంపొదించాలన్నారు. కార్యక్రమంలో విశ్రాంత ఐఏఎస్ అధికారి చొల్లేటి ప్రభాకర్, నాగేంద్రరెడ్డి సాంబశివరావు పి.మధుసూధన్, వివిధ వర్గాల నాయకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న రిటైర్డ్ జస్టిస్ బి. చంద్రకుమార్

సామాజిక న్యాయ నినాదంతో ఉద్యమం

సామాజిక న్యాయ నినాదంతో త్వరలో ఉద్యమించనున్నట్టు హైకోర్టు విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ బి.చంద్రకుమార్ తెలిపారు. మంగళవారం ఆయన స్థానిక ప్రెస్‌క్లబ్‌లో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. సమావేశంలో సామాజిక న్యాయ సాధన సమితి రాష్ట్ర కార్యవర్గ వెంకటనర్సయ్య, డి.సాంబశివరావు , ఎర్రకృష్ణ, మధుసుధన్, సీహెచ్ సుధాకర్ , కె. పర్వతాలు పాల్గొన్నారు.

వేర్వేరు కారణాలతో ముగ్గురి మృతి

దేవరకొండ : పాము కాటుతో వ్యక్తి మృతి చెందాడు. ఈ ఘటన మంగళవారం దేవరకొండ మండల పరిధిలో చోటు చేసుకుంది. సీఐ రామకృష్ణ తెలిపిన వివరాల ప్రకారం.. మండల పరిధిలోని కొండభీమనపల్లి పంచాయతీ కాచారం గ్రామానికి చెందిన అంబోజు యాదయ్య (40) వ్యవసాయం చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. ఈ క్రమంలో మంగళవారం తెల్లవారుజామున వ్యవసాయ పొలం వద్ద ఉన్న దోసకాయల బస్తాను తీసుకొస్తుండగా పాము కాటుకు గురయ్యాడు. ఇది గమనించిన బంధువులు, గ్రామస్తులు దేవరకొండ ప్రభుత్వాస్పత్రికి తరలించారు. అక్కడి నుంచి హైదరాబాద్‌కు తరలిస్తుండగా మార్గమధ్యలో మృతిచెం దాడు . మృతుడికి భార్య, ముగ్గురు పిల్లలున్నారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టినట్లు సీఐ తెలిపారు.

పురుగుల మందు తాగి ..

తిప్పర్తి : పురుగుల మందు తాగి ఓ వ్యక్తి బలవన్మరణానికి పాల్పడ్డాడు. ఈ ఘటన మండలంలోని ఇండ్లూరు గ్రామంలో మంగళవారం చోటు చేసుకుంది. గ్రామస్తులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం గుంటూరు జిల్లా గురజాల మండలం దైద గ్రామానికి చెందిన శ్రీను(35) కొంతగాలంగా తన భార్యతో కలిసి మండలంలోని ఇండ్లూరులో ఉంటున్నాడు. గ్రామంలో రైతుల వద్ద భూమిని కౌలుకు తీసుకుని వ్యవసాయం చేసుకుంటున్నాడు. ఈ క్రమంలో కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్నాడు.అయితే మంగళవారం తీవ్ర మనస్తాపానికి గురై ఇంట్లోనే పురుగుల మందు తాగాడు. గమనించిన కుటుంబ సభ్యులు వెంటనే నకిరేకల్ ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందాడు. మృతుడికి భార్య ఇద్దరు కుమార్తెలు ఉన్నారు.

చెరువుకట్టపై నుంచి జారి పడి..

తిరుమలగిరి(నాగార్జునసాగర్): చేపటవేటకు వెళ్లి ప్రమాదవశాత్తు మత్స్యకారుడు మృతిచెందాడు. ఈ ఘటన మంగళవారం మండల పరిధిలోని చిల్లాపురంలో చోటు చేసుకుంది. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన తూటిపెల్లి వెంకటేశ్వర్లు (49) వృత్తిరీత్యా చేపలు పట్టి జీవనం సాగిస్తున్నాడు. రోజుమాదిరిగానే ఉదయం చిల్లాపురం చెరువులో చేపలు పట్టడానికి వెళుతున్నాడు. ఈ క్రమంలో చెరువుకట్టపై నుంచి జారిపడటంతో తలకు బలమైన గాయం కావడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడికి భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు.

న్యాయబద్ధంగా పరిహారం చెల్లించాలి



సమావేశంలో మాట్లాడుతున్న భిక్షమయ్యగౌడ్

- డీసీసీ అధ్యక్షుడు బూడిద భిక్షమయ్యగౌడ్
- అన్యాయం జరిగిందనే కోర్టులకు వెళ్తున్నామని స్పష్టీకరణ

సాక్షి, యాదాద్రి : కాళేశ్వరం ప్రాజెక్టు లో భూములు కోల్పోతున్న రైతులకు 2013 భూ సేకరణ చట్టం ప్రకారం నష్టపరిహారం ఇవ్వాలని ఉమ్మడి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు బూడిద భిక్షమయ్యగౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం భువనగిరి రహదారి బంగ్లాలలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. భూ సేకరణ జరిగే గ్రామాలలో పర్యావరణ ప్రజాభిప్రాయ సేకరణ సమావేశం నిర్వహించాలన్నారు. ముంపు గ్రామాలకు దూరంగా ప్రజాభిప్రాయ సేకరణ సమావేశాలు పెట్టడాన్ని ఆయన తప్పు పట్టారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో ప్రాజెక్టులు నిర్మించిన గ్రామాల్లోనే సమావేశాలు పెట్టి భూములు కోల్పోయిన రైతులు అడిగిన మేరకు పరిహారం చెల్లించామన్నారు. కాంగ్రెస్ పార్టీ న్యాయ స్థానాలకు వెళ్ళి ప్రాజెక్టులు అడ్డుకుంటుందని అధికార పార్టీఆరోపించడాన్ని ఆయన ఖండించారు. నిర్వాసితులు అన్యాయం జరుగుతుంటే న్యాయస్థానికి వెళ్లి వారికి న్యాయం చేసేందుకు మాత్రమే కోర్టులకు వెళ్లాం తప్పా ప్రాజెక్టులను అడ్డుకోవడానికి కాదన్నారు. ముస్లింలకు 12 శాతం రిజర్వేషన్ బిల్లును మోడీ అంగీకరించకపోతే న్యాయపోరాటం చేస్తామని సీఎం కేసీఆర్ చెప్పిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. ముఖ్యమంత్రి న్యాయం స్థానం ఉంటుంది కాని పేద ప్రజలకు న్యాయ స్థానం ఉండదా అని ఆయన ప్రశ్నించారు. పేద ప్రజలు అన్యాయం జరిగేతే కాంగ్రెస్ పార్టీ చూస్తూ ఉరుకోదన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ కేవలం మాటలకే పరిమితం అవుతున్నారు తప్పా చేతల్లో పూర్తిగా విఫలయం అయ్యారన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పోత్నక్ ప్రమోద్‌కుమార్,కాంగ్రెస్ పార్టీ పట్టణ, మండల శాఖ అధ్యక్షులు బీసు కుంట్ల సత్యనారాయణ, మండల శాఖ అధ్యక్షులు కోట పెద్దస్వామి, కాంగ్రెస్ పార్టీ ఎస్సీ, మైనార్టీ జిల్లా చైర్మన్లు ఎడమ బాలకృష్ణ, బబ్లు, యువజన కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి చిక్కుల వెంకటేశం, దర్గాయి హరిప్రసాద్, రావుల రాజు, తాడూరి బిక్షపతి, చిన్నం శ్రీను, రాజు, దండు నరేష్‌లు పాల్గొన్నారు.

కోర్టు ధిక్కారం కేసులో మున్సిపల్ కమిషనర్‌కు నోటీసులు ..?

మిర్యాలగూడ : పట్టణంలోని ఓ కమర్షియల్ కాంప్లెక్స్ ఆస్తి పన్ను వసూళ్ల విషయంలో కోర్టు ధిక్కారానికి పాల్పడ్డారన్న అభియోగం మేరకు మున్సిపల్ కమిషనర్ సత్యబాబుకు హైకోర్టు నోటీసులు జారీ చేసినట్లు తెలిసింది. పది రోజుల పాటు కస్టడీ, రూ.రెండు వేల జరిమానా విధిస్తూ హైకోర్టు నోటీసులో పేర్కొన్నట్లు సమాచారం. కోర్టు వివాదంలో ఉన్న కాంప్లెక్స్‌లో ఆస్తి పన్నుకు జప్తు చేయడాన్ని న్యాయస్థానం తప్పుపట్టి కమిషనర్‌కు నోటీసులు జారీ చేసినట్లు తెలిసింది. వివరాల ప్రకారం.. మిర్యాలగూడ పట్టణం సాగర్ రోడ్డులో మోర్ మార్కెట్ ఉన్న కమర్షియల్ కాంప్లెక్స్‌కు 2013 నుంచి మున్సిపల్ అధికారులు ఆస్తి పన్ను వేస్తున్నారు. కానీ కాంప్లెక్స్ యజమాని ఆస్తి పన్ను నిబంధనలకు విరుద్ధంగా ఎక్కువగా వేశారని కోర్టుకు వెళ్లాడు. కాగా నాటి నుంచి నేటి వరకు కూడా ఆస్తి పన్ను చెల్లించకపోవడం వల్ల రూ.22 లక్షల ఆస్తి పన్ను బకాయిలు పేరుకుపోయాయి. కాగా 2017 మార్చి మాసంలో ఆస్తి పన్ను వసూలుకు గాను మున్సిపల్ అధికారులు ఆస్తి జప్తు చేశారు. కోర్టులో ఆస్తి పన్ను విషయంలో వివాదం ఉండగా జప్తు చేశారని కాం ప్లెక్స్ యజమాని హైకోర్టులో పిటిషన్ వేశారు. దాంతో కోర్టు ధిక్కారం కింద మున్సిపల్ కమిషనర్ సత్యబాబుకు హైకోర్టు సోమవారం నోటీసులు జారీ చేసినట్లు సమాచారం. కాంప్లెక్స్ కేసు విషయంపై హైకోర్టుకు వెళ్లానని, కానీ తనకు ఏలాంటి నోటీసులు రాలేదని మున్సిపల్ కమిషనర్ సత్యబాబు తెలిపారు. ఒక వేల నోటీసులు వస్తే తాము కూడా హైకోర్టుకు అప్పీలు చేసుకుంటామని తెలిపారు.



భారీ ప్రమాదాలు
తీవ్ర గాయాలు
ఇతర ప్రమాదాలు
మరణాలు

సంఖ్యలకు ఇచ్చిన రంగుల ఆధారంగా..

గత ఐదేళ్లలో సింగరేణి కాలరీస్ సంస్థలో ప్రమాదాల వివరాలు

సింగరేణిలో బొగ్గు వెలికితీత కోసం వందల కోట్ల రూపాయలు వెచ్చించి అధునాతన సాంకేతిక పరిజ్ఞానం వినియోగిస్తున్నా ప్రమాదాలు మాత్రం తగ్గడం లేదు. ఐదు జిల్లాల్లో విస్తరించి ఉన్న సింగరేణి కాలరీస్ కంపెనీ పరిధిలో 17 ఓపెన్ కాస్ట్ గనులు, 30 భూగర్భ గనులు ఉండగా, వీటిలో 56 వేల మంది కార్మికులు పనిచేస్తున్నారు. యేటా 600 లక్షల మెట్రిక్ టన్నుల ఉత్పత్తి సాగించే ఈ సంస్థ ఆదాయం 2015–16లో రూ. 1066 కోట్లు.

దేశంలోని అతిపెద్ద ప్రభుత్వ రంగ బొగ్గు ఉత్పత్తి సంస్థ కోల్ ఇండియా లిమిటెడ్ పరిధిలో బీసీసీఎల్, సీసీఎల్, ఈసీఎల్, ఎంసీఎల్, ఎన్‌సీఎల్, ఎస్‌ఈసీఎల్, డబ్ల్యూసీఎల్, సీఎంపీడీఐతోపాటు నార్త్ ఈస్టర్న్ కోల్ ఫీల్డ్స్ కంపెనీలు వివిధ రాష్ట్రాల్లో బొగ్గు ఉత్పత్తి చేస్తున్నాయి.

ప్రమాదాల సింగరేణి!

- ★ అధునాతన పరికరాలు వినియోగించినా తగ్గని ప్రమాదాలు
- ★ కోల్ ఇండియా పరిధిలోని 8 కంపెనీల్లో తక్కువ ప్రమాదాలు
- ★ గడిచిన ఐదేళ్లలో ఏటా సగటున 10 మరణాలు
- ★ వందల సంఖ్యలో గాయాల పాలవుతున్న కార్మికులు
- ★ కోల్ ఇండియాలో ప్రతి 3 లక్షల మందిలో గాయాలైన వారు 0.2%
- ★ సింగరేణిలో ప్రతి 3 లక్షల మందికి 7 శాతానికి పైగా నమోదు




మంచిర్యాల నుంచి పోలంపల్లి ఆంజనేయులు:

సింగరేణి సంస్థలోని 30 భూగర్భ గనుల్లో 34వేల మంది కార్మికులు పనిచేస్తుండగా, బొగ్గు ఉత్పత్తి యేటా 106 లక్షల టన్నులు. ఈ భూగర్భ గనుల్లో నుంచి బొగ్గును వెలికితీసే క్రమంలోనే ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయి. భూగర్భ గనుల్లో రూఫ్ వాల్, సైడ్ వాల్ ప్రమాదాలతోపాటు విషవాయువులు వెలువడడం, హాలేజ్ ప్రమాదాలు ఎక్కువ. వీటి నివారణకు సంస్థ అధునాతన టెక్నాలజీతో గత కొంతకాలంగా లాంగ్‌వాల్, కంటి న్యూయస్ మైనర్, బ్లాస్టింగ్ గ్యాలరీ, ఎస్టీఎల్, ఎల్‌హెచ్‌డీ పద్ధతులను వినియోగిస్తోంది. అయినా అడపాదడపా ప్రమాదాలు జరుగుతూ పదుల సంఖ్యలో కార్మికులు మరణిస్తుం డగా, వందల సంఖ్యలో కార్మికులు గాయాలపాలై ఇంటికే పరిమితమవుతున్నారు.

సింగరేణి సంస్థలో భద్రత కోసం పాటిస్తున్న ప్రమాణాలు..

- ❒ సిమ్‌టార్స్, ఆస్ట్రేలియా కంపెనీ సహకారంతో సేఫ్టీ మేనేజ్‌మెంట్ సిస్టం అభివృద్ధిపై సింగరేణిలో శిక్షణ ఇప్పిస్తున్నారు.
- ❒ సేఫ్టీ వీక్, ఫస్ట్ ఎయిడ్, రెస్క్యూ కాంపిటేషన్స్‌ను కంపెనీ స్థాయిలో నిర్వహిస్తున్నారు. అలాగే సేఫ్టీ కాన్ఫరెన్స్‌ల నిర్వహణ, బొగ్గు గనుల్లో భద్రతపై స్టాండింగ్ కమిటీ సూచనలను తీసుకోవడం, ట్రైపార్టీ భద్రతా సమీక్ష సమావేశాలు జరుపుతున్నారు.
- ❒ జియో టెక్నికల్ స్టడీస్‌కు అనుగుణంగా గనుల పైకప్పు ఏర్పాటు చేయడం.
- ❒ మైనర్, లాంగ్ వాల్ టెక్నాలజీస్‌ను ప్రవేశపెట్టి పనుల సమయంలో భద్రతను పెంచడం
- ❒ రెసిన్ క్యాప్సుల్ బోల్టింగ్‌ల కోసం రూఫ్ బోల్టర్స్‌ను ఏర్పాటు చేయడం
- ❒ అన్ని భూగర్భ గనుల్లో 'మెన్ సపోర్ట్ సిస్టమ్స్' ఏర్పాటు
- ❒ భూగర్భ గనుల్లో మిథేన్, కార్బన్ మోనాక్సైడ్ వాయువుల వల్ల ప్రమాదం జరగకుండా మానిటరింగ్ సిస్టం ఏర్పాటు.
- ❒ రాడార్ వంటి అధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో భద్రతను పర్యవేక్షించే దిశగా ఆలోచనలు చేయడం.



కళతప్పిన 'సాగరం'

కామారెడ్డి నుంచి సేపూరి వేణుగోపాలచారి:

వరుస కరువులతో అల్లాడిన ఇందూరు ప్రజల సాగు, తాగు నీటి కష్టాలను తీర్చేందుకు నిజాంల కాలంలో నిర్మించిన జలాశయం నిజాం సాగర్ ప్రాజెక్టు. సుమారు 2.75 లక్షల ఎకరాల ఆయకట్టుకు నీరందిం చాలన్న లక్ష్యంతో చేపట్టిన ఈ ప్రాజెక్టు తెలంగాణలోనే మొదటి బహు ళార్థసాధక ప్రాజెక్టు. సాగర గర్భం నిండా పూడిక నిండడం, ఎగువన ఆనకట్టలు కట్టడంతో ఈ ప్రాజెక్టు జీవకళ కోల్పోతోంది. పూర్తిస్థాయిలో రెండు పంటలకు నీరందించలేకపోతోంది.

మంజీరా ఉపనదిపై నిజాంసాగర్ మండలం అచ్చంపేట గ్రామం వద్ద 1923లో ప్రారంభమైన నిజాంసాగర్ నిర్మాణం 1931లో పూర్త యింది. ప్రస్తుత కామారెడ్డి జిల్లాలోని బాన్సువాడ, జుక్కల్ నియోజక వర్గాలతోపాటు నిజామాబాద్ జిల్లాకు ప్రధాన నీటి వనరుగా ఈ ప్రాజెక్టు నిలుస్తోంది. ఆయకట్టు విస్తీర్ణం 2.75 లక్షల ఎకరాలు. బోధన్, నిజామాబాద్ పట్టణాల ప్రజల తాగునీటి అవసరాలనూ తీరుస్తోంది.

ప్రాజెక్ట్ రిపోర్టు

- ప్రాజెక్టు : నిజాంసాగర్
- సమయం : 1923 -1931
- నిర్మాణం : మంజీర నది
- వ్యయం : రూ. 3.15 కోట్లు
- నీటినిల్వ(అప్పట్లో): 1,400 అ.
- 1975లో నిల్వ : 11.89 టీఎంసీలు
- 1978లో నిల్వ : 1,405 అ.
- ఆయకట్టు : 2.75 లక్షల ఎకరాలు
- ప్రధాన కాలువ : 155 కిలోమీటర్లు
- డిస్ట్రిబ్యూటరీలు : 84

ప్రాజెక్టు వద్ద జల విద్యుదుత్పత్తి కేంద్రం, అచ్చంపేటలో చేపపిల్లల ఉత్పత్తి కేంద్రం ఉన్నాయి. 1978లో ఈ ప్రాజెక్టు ఎత్తు 4.5 అడుగుల మేరకు పెంచారు.

వైఎస్ హయాంలో రూ. 459.5 కోట్లు..

చివరి ఆయకట్టు వరకు నీరందించాలన్న లక్ష్యంతో నిజాంసాగర్ ప్రాజెక్టు ప్రధాన కాలువ ఆధునికీక రణ పనుల కోసం దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి రూ.459.5 కోట్లు మంజూరు చేశారు. ఆ నిధులతో ప్రధాన కాలువకు సిమెంట్ లైనింగ్ చేపట్టారు. పనులు చివరిదశలో ఉన్నాయి. ప్రధాన కాలువ పటిష్టం అవుతుం డడంతో ప్రాజెక్టు ఆధునికీకరణపై దృష్టి సారించాలని, నీటినిల్వ సామర్థ్యం పెంచాలని ఆయకట్టు రైతులు కోరుతున్నారు.

భారీగా పేరుకుపోయిన మట్టి..

కర్ణాటక, మహారాష్ట్ర సరిహద్దుల్లో కురిసిన వర్షాల వల్ల వరదలతోపాటు మట్టిరావడంతో ప్రాజెక్టులోకి పూడిక చేరి నీటి నిల్వ సామర్థ్యం తగ్గింది. దీంతో ఆయకట్టుకు పూర్తిస్థాయిలో నీరందించడం కష్టంగా మారింది. వర్షాకాలంలో భారీ వర్షాలు కురిసి పూర్తిస్థాయిలో నిండినా.. రబీకి బెంగ తప్పడం లేదు. ఎగువన మంజీర నదిపై ప్రాజెక్టులు నిర్మించడంతో ప్రాజెక్టు నిండడమే గగనమవుతోంది.

సర్వే చేసి రెండేళ్లైనా..

రెండేళ్ల క్రితం రాష్ట్రంలోని అన్ని ప్రాజెక్టుల మాదిరిగా నిజాం సాగర్ ప్రాజెక్టులో నీటినిల్వ సామర్థ్యంపై ఆంధ్రప్రదేశ్ ఇంజి నీరింగ్ రిసోర్స్‌సెంటర్ అధికారులు పదిహేను రోజులపాటు సర్వే చేశారు. సర్వే పూర్తై రెండేళ్లు కావస్తున్నా.. నిజాంసాగర్ ప్రాజెక్టులో నీటినిల్వ సామర్థ్యం ఎంత ఉందన్న లెక్కను అధి కారులు తేల్చలేకపోతున్నారు.

4.5 అడుగులు ఎత్తు పెంచినా..

1975 సంవత్సరంలో ప్రాజెక్టు నీటినిల్వ సామర్థ్యంపై ఇంజి నీరింగ్ అధికారులు సర్వే చేశారు. 11.89 టీఎంసీలకు నీటి సామర్థ్యం పడిపోయినట్లు గుర్తించి, ప్రాజెక్టు ఎత్తు పెంచా లని సిఫారసు చేశారు. దీంతో ఎఫ్ఆర్ఎల్ లెవన్‌ను 4.5 అడుగులకు పెంచారు. 1978 సంవత్సరం నుంచి ప్రాజెక్టు నీటిమట్టం 1,405 అడుగులతో 17.8 టీఎసీంలకు చేరింది.



నిజాంసాగర్‌కు బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ అయిన సింగూరు నుంచి నీటిని హైదరాబాద్ ప్రజల తాగునీటి అవసరాలకు వినియోగిస్తుండడం, తాజాగా సింగూరు ప్రాజెక్టు పరీవాహక ప్రాంతాలకు సాగునీటిని అందించే కార్యక్రమాలు చేపట్టడంతో నిజాంసాగర్ జలకళ కోల్పోయింది.

సంవత్సరం	నీటిమట్టం	వదిలిన నీళ్లు (టీఎంసీల్లో)
2008-09	17.8	13.6
2009-10	1.6	-
2010-11	17.8	12.8
2011-12	16.7	8.2
2012-13	4.0	-
2013-14	15	-
2014-15	3.8	-
2015-16	0.4	-
2016-17	17.8	33.07
2017-18	1.3	-

డ్రంక్ అండ్ డ్రైవ్‌లో 18 మందికి జరిమానా

సూర్యాపేట క్రైం : మద్యం సేవించి వాహనాలు నడుపుతున్న 18 వాహనయులను మంగళవారం ట్రాఫిక్ ఎస్ఐ సంతోష్‌కుమార్ బ్రీత్ ఎనలైజర్ చేసి కేసులు నమోదుచేశారు. వారిని ప్రథమ శ్రేణి న్యాయమూర్తి కోర్టుకు పంపించారు. న్యాయమూర్తి శ్రీకాంత్‌బాబు ఒక్కొక్కరికి రూ.1500, రూ.2 వేల చొప్పున జరిమానాలు విధించారు. మరోసారి మద్యం సేవించి వాహనాలు నడిపితే జైలు శిక్ష విధిస్తామని వారిని హెచ్చరించారు.

రమణాచారికి మాతృవియోగం

సూర్యాపేట : రాష్ట్ర టీపీఎఫ్ ఉపాధ్యక్షుడు తెలంగాణ ఉద్యమంలో కీలకపాత్ర పోషించిన సీహెచ్.రమణాచారి మాతృమూర్తి అన్నపూర్ణమ్మ(86) మంగళవారం తెల్లవారుజామున కన్నుమూశారు. ఈ సందర్భంగా నకిరేకల్ శాసనసభ్యుడు వేముల వీరేశం, జిల్లా గ్రంథాలయ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్‌గౌడ్, మున్సిపల్ చైర్‌పర్సన్ గండూరి ప్రవళికలు తదితరులు అన్నపూర్ణమ్మ మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు.

సిబ్బందిని నియమించాలి

కోదాడ ఎమ్మెల్యే పద్మావతి

తాళ్లగడ్డ (సూర్యాపేట) : కోదాడ పట్టణంలోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌లో ప్రజలకు నాణ్యమైన వైద్యాన్ని అందించేదుకు వైద్యులు, సిబ్బందిని నియమించాలని కోదాడ శాసనసభ్యురాలు నలమాద పద్మావతి అన్నారు. మంగళవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ఏరియా ఆస్పత్రిలో డీసీహెచ్ఎస్ రెంటాల సంపత్‌కుమార్‌ను కలిసి ఆమె వినతిపత్రం అందజేశారు. ఆస్పత్రిలో సరిపడా వైద్యులు, సిబ్బంది లేకపోవడంతో ప్రభుత్వ వైద్యం కుంటుపడుతోందన్నారు. వెంటనే ఆస్పత్రిలో సిబ్బందిని నియమించి ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలని కోరారు. ఆమె వెంట కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు బైరు వెంకన్నగౌడ్ ఉన్నారు.



వినతిపత్రం అందజేస్తున్న ఎమ్మెల్యే పద్మావతి

Zone Guide

సెప్టెంబర్ 1న కలెక్టరేట్ ఎదుట ధర్నా

సూర్యాపేటరూరల్ : సీపీఎస్ రద్దు చేయాలని కోరుతూ సెప్టెంబర్ 1 టీపీటీఎఫ్ సంఘం ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట జరిగే ధర్నాను విజయవంతం చేయాలని టీపీటీఎఫ్ సూర్యాపేట మండల అధ్యక్షుడు రాంసింగ్ పిలుపునిచ్చారు. మంగళవారం మండలంలోని కుసుమవారిగూడెం, కాసరబాద, జమునానగర్, తాళ్లఖమ్మంపహాడ్ గ్రామాల ప్రభుత్వ పాఠశాలల్లో టీపీటీఎఫ్ సంఘ సభ్యత్వ నమోదు నిర్వహించి ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు ముస్కు వెంకటరెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి పుల్లయ్య, నాయకులు లాలయ్య, కిషన్ సింగ్, బాలాజీ, శ్రీనువాస్, రెడ్యానాయక్, తదితరులు పాల్గొన్నారు.

మౌలిక వసతులు కల్పించడమే లక్ష్యం

మున్సిపల్ చైర్‌పర్సన్ గండూరి ప్రవళిక

తాళ్లగడ్డ (సూర్యాపేట) : పట్టణ ప్రజలకు మౌలిక వసతులు కల్పించడమే తమ లక్ష్యమని మున్సిపల్ చైర్‌పర్సన్ గండూరి ప్రవళిక అన్నారు. మంగళవారం పట్టణంలోని 7వ వార్డులో తడి, పొడి చెత్తబుట్టలు పంపిణీ కార్యక్రమానికి ఆమె హాజరై ప్రసంగించారు. మంత్రి జగదీశ్‌రెడ్డి ఆదేశానుసారం పట్టణాభివృద్ధికి ప్రణాళికబద్ధమైన చర్యలు తీసుకుంటున్నామన్నారు. శివారు ప్రాంతమైన శ్రీరాంనగర్ ప్రజలకు రహదారులు, డ్రెయినేజీల సౌకర్యం కల్పిస్తామని ఆమె తెలిపారు. అనంతరం చెత్తబుట్టలతో పాటు మొక్కలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో గండూరి ప్రకాష్, కౌన్సిలర్ వంశీ, మున్సిపల్ అధికారులు సారగండ్ల శ్రీనివాస్, సూర్గి శంకర్, రమేష్‌నాయక్, ఎండీ గౌసుద్దీన్, చక్రహరి నాగరాజు, కుంభం నాగరాజు, ఉమారాణి, శ్వేత తదితరులు పాల్గొన్నారు.



చెత్తబుట్టలు పంపిణీ చేస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్

'యువతను నిరుద్యోగ సమస్య వేధిస్తోంది'

సూర్యాపేటటౌన్ : రాష్ట్రంలో నిరుద్యోగ సమస్య యువతను తీవ్రంగా వేధిస్తోందని ఆర్‌వీఎస్‌పీ జిల్లా కన్వీనర్ బంటు సందీప్ అన్నారు. మంగళవారం స్థానిక సంఘం కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కొర్టు సమస్యలతో ఇబ్బందులు పడేలా ప్రభుత్వం ఉద్యోగ ప్రకటనలు జారీ చేస్తోందని అన్నారు. కార్యక్రమంలో లింగయ్య, రాజు, రమేష్, నాగరాజు, మణికంఠ, వెంకన్న, సందీప్, ప్రవీణ్, అఖిల్ పాల్గొన్నారు.

ఆలయంలో ఆర్డీఆర్ పూజలు



భానుపురి(సూర్యాపేట) : తాళ్లగడ్డలోని ముత్యాలమ్మతల్లి దేవాలయంలో మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్‌రెడ్డి మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణ ప్రజలు సుఖశాంతులతో జీవించాలని ఆకాంక్షించినట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో టీఆర్ఎస్ ప్రభుత్వం వచ్చాక పేద ప్రజల జీవితాల్లో చీకట్లు కమ్ముయన్నారు. 2019 ఎన్నికల్లో రాష్ట్రం, కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలని అమ్మవారిని కోరుకుంటున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకుడు కొప్పుల వేణారెడ్డి, వీఆర్‌డీఆర్ సేవా సమితి అధ్యక్షుడు బైరు వెంకన్నగౌడ్, కక్కిరేని సత్యనారాయణగౌడ్, అయూబ్‌ఖాన్, కుమ్మరికుంట్ల వేణుగోపాల్, బైరు మహేష్, వెంపటి సురేష్, ఎండీ.అంజద్‌అలీ, వీరన్ననాయక్, సునీల్‌రెడ్డి, బైరు సాయికిరణ్, శ్రీను, సాయికృష్ణ, రాంబాబు, నిఖిల్, బాబి, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

అక్రమంగా తరలిస్తున్న ఆవులు స్వాధీనం

చివ్వెంల : అక్రమంగా వ్యాన్‌లో తరలిస్తున్న ఆవులను స్వాధీనం చేసుకుని గోశాలకు తరలించినట్లు ఎస్ఐ ప్రవీణ్‌కుమార్ తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం.. రాజమండ్రికి చెందిన కొందరు వ్యక్తులు మంగళవారం డీసీఎంలో తరలిస్తున్న 15 ఆవులను తొండ తిర్మలగిరి వద్ద ఎస్ఐ మహేష్ వాహన తనిఖీల్లో భాగంగా పట్టుకుని చివ్వెంల మండల పరిధిలోని దురాజ్‌పల్లి గ్రామ శివారులో ఉన్న గోశాలకు తరలించే క్రమంలో చివ్వెంల మండల ఎస్ఐ ప్రవీణ్‌కుమార్‌కు అప్పగించారు. పోలీసులు 15 గోవులను గోశాలకు అప్పగించారు.

విద్యార్థుల భవిష్యత్‌పై దృష్టి సారించాలి

చివ్వెంల : విద్యార్థుల భవిష్యత్‌పై తల్లిదండ్రులు దృష్టి సారించాలని స్ఫూర్తి లయన్స్ క్లబ్ అధ్యక్షురాలు మన్నెం పద్మావతి అన్నారు. మంగళవారం మండల పరిధిలోని వాల్యతండా ఆవాసం మంగలితండా ప్రాథమిక పాఠశాలలో పీహెచ్‌సీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న తట్టు, రుబెల్లా టీకా కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. కార్యక్రమంలో డీసీ కన్నంతరెడ్డి వనజ, ఎఎన్ఎంలు ఇందిర, జ్యోతి,ఉషా తదితరులు పాల్గొన్నారు,

మొక్కలు నాటిన వ్యవసాయ విద్యార్థులు

ఆత్మకూర్(ఎస్) : మండల పరిధిలోని కందగట్ల గ్రామంలో కృషి విజ్ఞాన కేంద్రం గడ్డిపల్లి ఆధ్వర్యంలో మంగళవారం భగవత్ యూనివర్శిటీ (అజ్మీర్) విద్యార్థులు ప్రాజెక్టులో భాగంగా హరితహారం మొక్కలు నాటారు. కార్యక్రమంలో ఎంపీడీఓ రమేష్, సర్పంచ్ ముద్దం విజయలక్ష్మీ క్రిష్ణారెడ్డి, ఎంపీటీసీ సకినాల శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి మాధవరెడ్డి, విద్యార్థులు తదితరులు ఉన్నారు.

బ్యాంకు ఉద్యోగుల సమ్మె

సూర్యాపేట అర్బన్ : బ్యాంకింగ్ రంగంలో ఉన్న సమస్యల పరిష్కారాలని డిమాండ్ చేస్తూ మంగళవారం సూర్యాపేటలో తొమ్మిది బ్యాంకు ఉద్యోగుల సమాఖ్య ప్రతినిధులు, సిబ్బంది సమ్మెలో పాల్గొన్నారు. బ్యాంకులు కార్పొరేటు రంగాలకు ఇచ్చిన మొండి బకాయిలను వసూలు చేయాలని లేకుంటే వారిపై క్రిమినల్ కేసులు పెట్టాలని, ఎఫ్ఆర్‌డీఐ బిల్లును ఉపసంహరించాలని, బ్యాంకు బోర్డు బ్యూరోను రద్దు చేయాలని అదేవిధంగా బ్యాంకుల విలీనాన్ని చేపట్టకూడదని వారు కోరారు. ఎస్‌బీఐ స్టాఫ్ అసోసియేషన్ జోనల్ సెక్రటరీ నీలా శ్రీనివాస్ మాట్లాడుతూ జీఎస్‌టీ పేరు మీద సర్వీస్ చార్జీల పెంపును వ్యతిరేకిస్తున్నామని అన్నారు. కార్యక్రమంలో అన్ని బ్యాంకుల ప్రతినిధులు పాల్గొన్నారు.



ఎస్‌బీఐ ఎదుట సమ్మె చేస్తున్న సిబ్బంది

'గణేశ్ మండపాలకు అనుమతి తప్పనిసరి'

పెన్‌పహాడ్ : వినాయకచవితిని పురస్కరించుకుని గ్రామాల్లో గణేశ్ మండపాలను ఏర్పాటు చేసే నిర్వాహకులు తప్పనిసరిగా పోలీస్‌స్టేషన్‌లో అనుమతి తీసుకోవాలని ఎస్ఐ కేటీ మల్లేష్ తెలిపారు. సోమవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రజలకు ఇబ్బంది కలిగించే డీజేలను నిషేధించామని ఆయన అన్నారు.

విద్యార్థులు క్రీడల్లో రాణించాలి

పెన్‌పహాడ్ : విద్యార్థులు క్రీడల్లో రాణిస్తూ జాతీయ స్థాయికి ఎదగాలని ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయుడు జమాల్ షరీఫ్ కోరారు. మంగళవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన ఎస్‌జీఎఫ్ఐ మండల స్థాయి క్రీడా పోటీలను ఆయన ప్రారంభించారు. మండలంలోని అండర్ 14, 17 బాలబాలికలకు కబడ్డీ, ఖోఖో, వాలీబాల్ పోటీలను నిర్వహించినట్లు తెలిపారు. ఈ పోటీల్లో ప్రతిభ కనబర్చిన విద్యార్థులను జోనల్ స్థాయి పోటీలకు పంపనున్నట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో పీఈటీలు లింగాల రవి, నాగేశ్వర్‌రావు పాల్గొన్నారు.

ఇంటర్వ్యూ

శ్రీనివాస్
అంశం : ఆర్టీసీ పనితీరు
సూర్యాపేట డిపో మేనేజర్



భానుపురి(సూర్యాపేట) :

ప్రశ్న : డిపో పరిధిలో ఆర్టీసీ పనితీరు ఎలా ఉంది ?

జవాబు : ఎప్పటికప్పుడు పరిస్థితులను సమీక్షించే రద్దీ రూట్లలో బస్సులను నడుపుతున్నాం. ప్రస్తుతం డిపో పరిధిలో 77 ఆర్టీసీ బస్సులు, 44 అద్దె బస్సులు ఉన్నాయి.

ప్రశ్న : ఆన్‌లైన్ ద్వారా అందిస్తున్న బస్సు పాసుల జారీ ప్రక్రియలో ఏమైనా లోపాలు ఉన్నాయా ?

జవాబు : ఆన్‌లైన్ ద్వారా సమర్థవంతంగా పాసులు జారీ చేస్తున్నాం. ఇప్పటి వరకు ఒక్క ఫిర్యాదు కూడా రాలేదు.

ప్రశ్న : ఈ విధానంలో ఎన్ని పాసులు జారీ చేశారు ?

జవాబు : ఆన్‌లైన్ విధానంతో 7500 పాసులు ఇచ్చాం. వాటిలో 5వేల రాయితీ పాసులు, 2500 ఉచిత పాసులు ఇచ్చాం.

ప్రశ్న : యూజర్ ఐడీలు పొందేందుకు విద్యాసంస్థలు స్పందిస్తున్నాయా ?

జవాబు : చాలా విద్యాసంస్థలు మొదట ముందుకు రాలేదు. ఆర్టీసీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ప్రచారం చేశాం. యూజర్ ఐడీలు తీసుకోకుంటే విద్యార్థులు ఎలా నష్టపోతారో వివరించాం. అవసరమైన అన్ని విద్యాసంస్థలు ఐడీలు పొందారు.

ప్రశ్న : విద్యార్థి సంఘాల నూతన బస్సు సర్వీసుల డిమాండ్‌పై ఏమైనా స్పందించారా ?

జవాబు : విద్యార్థుల సమయానుగుణంగా బస్సులను నడుపుతున్నాం. ప్రజల డిమాండ్ మేరకు సర్వీసులను పెంచుతున్నాం.

'రెడ్ రివర్' అని ఏ నదిని పిలుస్తారు?



ముల్కల రమేష్
సబ్జెక్టు నిపుణులు

మాదిరి ప్రశ్నలు

1. కింది వాటిలో పశ్చిమ కనుమల్లో జన్మించని నది ఏది?
1) గోదావరి 2) కృష్ణా
3) శరావతి 4) మహానది

2. కృష్ణానది ఏ ప్రాంతంలో సముద్రంలో కలుస్తుంది?
1) అంతర్వేది 2) దివిసీమ
3) హంసలదీవి 4) కృష్ణపట్నం

3. కింది వాటిలో సరికాని వాక్యం ఏది?
1) కోసి నదిని 'బిహార్ దుఃఖదాయని' అని పిలుస్తారు
2) దామోదర్ నదిని 'బెంగాల్ దుఃఖదాయని' అని పిలుస్తారు
3) గండక్ నదిని 'అసోం దుఃఖదాయని' అని పిలుస్తారు
4) భారత్‌లో అతి పొడవైన నది గంగా

4. ప్రపంచంలో అతిపెద్ద డెల్టా అయిన 'సుందర్‌బన్స్ డెల్టా' ఏ నదుల వల్ల ఏర్పడింది?
1) సింధూ, బ్రహ్మపుత్ర
2) బ్రహ్మపుత్ర, గంగా
3) సింధూ, గంగా
4) గంగా, యమున

5. కింది వాటిలో ఏ రెండు నదులు దాదాపుగా ఒకే ప్రాంతంలో జన్మిస్తాయి?
1) గంగా, సింధూ
2) గంగా, బ్రహ్మపుత్ర
3) బియాస్, తపతి
4) సింధూ, బ్రహ్మపుత్ర

6. కృష్ణానది జన్మస్థానం ఏది?
1) మానస సరోవరం
2) మహాబలేశ్వరం
3) త్రయంబకేశ్వర్
4) చిక్‌బల్లాపూర్

7. కింది వాటిలో ఉత్తరం వైపు ప్రవహించే నది ఏది?
1) కావేరి 2) నర్మద
3) చంబల్ 4) బ్రహ్మపుత్ర

8. కింది వాటిలో ఉత్తర భారతదేశం నుంచి దక్కన్ పీఠభూమిని విభజించే నది ఏది?
1) చంబల్ 2) కృష్ణా
3) గోదావరి 4) నర్మద

9. 'జయమంగళి' అనేది ఏ నదికి ఉపనది?
1) కృష్ణా 2) తుంగభద్ర
3) మంజీర 4) పెన్నా

10. అలక్‌నంద, భాగీరథి నదులు ఏ ప్రాంతంలో కలుస్తాయి?
1) దేవ ప్రయాగ 2) రుద్ర ప్రయాగ
3) రిషికేష్ 4) కరణ్ ప్రయాగ

11. బంగ్లాదేశ్‌లో గంగానదిని ఏమని పిలుస్తారు?
1) కర్ణావతి 2) భాగీరథి
3) జమున 4) పద్మ

12. కింది వాటిలో గంగానది ఒడ్డున లేని నగరం ఏది?
1) వారణాసి 2) అలహాబాద్
3) కాన్పూర్ 4) లక్నో

13. జతపరచండి.
జాబితా-I
i) కుమవున్ హిమాలయాలు
ii) నేపాల్ హిమాలయాలు
iii) పంజాబ్ హిమాలయాలు
iv) అసోం హిమాలయాలు
జాబితా-II
a) ఇండస్, సట్లెజ్ మధ్య
b) కాళీ, తీస్తా మధ్య
c) తీస్తా, బ్రహ్మపుత్ర మధ్య
d) సట్లెజ్, కాళీ మధ్య
1) i-c, ii-d, iii-b, iv-a
2) i-c, ii-b, iii-d, iv-a
3) i-d, ii-b, iii-a, iv-c
4) i-d, ii-c, iii-a, iv-b

14. సాత్పురా, వింధ్య పర్వతాల మధ్య ప్రవహించే నది ఏది?
1) నర్మద 2) గండక్
3) తపతి 4) గోదావరి

15. భారతదేశంలో బ్రహ్మపుత్ర నది మొదట ఏ రాష్ట్రంలో ప్రవేశిస్తుంది?
1) అసోం 2) త్రిపుర
3) సిక్కిం 4) అరుణాచల్‌ప్రదేశ్

16. కింది వాటిలో పశ్చిమం వైపు ప్రవహిస్తున్న నది ఏది?
1) గోదావరి 2) నర్మద
3) కావేరి 4) కృష్ణ

17. నదులు, వాటి జన్మస్థానాలకు సంబంధించి కింది వాటిలో సరికాని జత ఏది?
1) జీలం – వెరినాగ్
2) చీనాబ్ – బారాలప్చాలా
3) రావి – రోహతంగ్ కనుమ
4) సట్లెజ్ – రూపానగర్

18. బ్రహ్మపుత్ర నది భారతదేశంలో ఏయే రాష్ట్రాల ద్వారా ప్రవహిస్తుంది?
1) సిక్కిం, అసోం
2) అసోం, మేఘాలయ
3) అసోం, అరుణాచల్‌ప్రదేశ్
4) అరుణాచల్‌ప్రదేశ్, సిక్కిం

19. 'రెడ్ రివర్' అని ఏ నదిని పిలుస్తారు?
1) గంగా 2) కృష్ణా
3) కావేరి 4) బ్రహ్మపుత్ర

20. 'భీమ' దేనికి ఉపనది?
1) కృష్ణా 2) గోదావరి
3) నర్మద 4) కావేరి

21. గోదావరి నదికి మరో పేరు?
1) ఉత్తర గంగ 2) తూర్పు గంగ
3) దక్షిణ గంగ 4) పశ్చిమ గంగ

22. కింది వాటిలో బంగాళాఖాతంలో కలవని నది ఏది?
1) గోదావరి 2) కృష్ణా
3) తపతి 4) కావేరి

23. లక్నో నగరం ఏ నది ఒడ్డున ఉంది?
1) గోమతి 2) సట్లెజ్
3) గంగా 4) సరయు

24. బ్రహ్మపుత్ర నది పొడవు (సుమారుగా)?
1) 1900 కి.మీ. 2) 2900 కి.మీ.
3) 3900 కి.మీ. 4) 2800 కి.మీ.

25. కింది వాటిలో గోదావరి నది ఉపనది ఏది?
1) ఇంద్రావతి 2) స్వర్ణముఖి
3) చిత్రావతి 4) కుందేరు

26. కింది వాటిలో భారతదేశంలో జన్మించని నది ఏది?
1) బియాస్ 2) చీనాబ్





3) రావి 4) సట్లెజ్

27. జోగ్ జలపాతం ఏ నదిపై ఉంది?
1) తపతి 2) శరావతి
3) కావేరి 4) భీమ

28. వెంబనాడ్, లోక్‌తక్ సరస్సులు వరసగా ఏయే రాష్ట్రాల్లో ఉన్నాయి?
1) తమిళనాడు, రాజస్థాన్
2) కేరళ, మణిపూర్
3) కేరళ, ఒడిశా
4) ఒడిశా, రాజస్థాన్

29. ఆరావళి పర్వతాల్లో జన్మించి, కాంభే గల్ఫ్‌లోకి ప్రవహించే నది ఏది?
1) నేత్రావతి 2) లూని
3) సబర్మతి 4) తపతి

30. కింది వాటిలో 'లూని' నది దేనిలోకి ప్రవహిస్తుంది?
1) గంగాడెల్టా 2) కేరళతీరం
3) కచ్‌తీరం 4) గోదావరి డెల్టా

31. కింది వాటిలో చైనా, భారత్‌లో ప్రవహించే నది ఏది?
1) గంగ 2) యమున
3) బ్రహ్మపుత్ర 4) దామోదర్ నది

32. శ్రీనగర్ ఏ నది ఒడ్డున ఉంది?
1) రావి 2) సట్లెజ్
3) జీలం 4) చీనాబ్

33. 'లూనీ' నది జన్మస్థానం ఏది?
1) సాంబార్ సరస్సు
2) అష్టముడి సరస్సు
3) లోనార్ సరస్సు
4) అన్నాసాగర్ సరస్సు

34. దేశంలోని నగరాలు, అవి ఉన్న నదీ తీరాలకు సంబంధించి కింది వాటిలో సరికాని జత ఏది?
1) అయోధ్య – సరయు
2) సూరత్ – తపతి
3) పనాజి – కావేరి
4) లుధియానా – సట్లెజ్

35. కావేరి నది ఏయే రాష్ట్రాల్లో ప్రవహిస్తోంది?
1) ఆంధ్రప్రదేశ్, తమిళనాడు
2) కర్ణాటక, ఆంధ్రప్రదేశ్
3) ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర
4) కర్ణాటక, తమిళనాడు

36. అమరావతి నది ఏ నదికి ఉపనది?
1) కావేరి 2) కృష్ణా
3) పెన్నా 4) గోదావరి

37. కింది వాటిలో సరికానిది ఏది?
1) నర్మదా నది అమర్ కంటక్ వద్ద జన్మిస్తోంది
2) తపతి నది ముల్తాయి వద్ద జన్మిస్తోంది
3) తుంగభద్ర నది నందిదుర్గ కొండల్లో జన్మిస్తోంది
4) మహానది చత్తీస్‌గఢ్ దండకారణ్యంలోని 'శిహావా' ప్రాంతంలో జన్మిస్తోంది

38. తోచి, గిల్గిట్, హుంజా అనేవి ఏ నదికి ఉపనదులు?
1) సింధూ 2) యమున
3) గంగ 4) బ్రహ్మపుత్ర

39. నాసిక్ నగరం ఏ నది ఒడ్డున ఉంది?
1) గోమతి 2) గోదావరి
3) నర్మద 4) తపతి

40. కింది వాటిలో ఏ నది ప్రఖ్యాతి చెందిన 'మార్బుల్ ఫాల్స్'గా తయారవుతోంది?
1) నర్మద 2) తపతి
3) శరావతి 4) కావేరి

41. భారతదేశంలో ఏ నది వల్ల ఎక్కువగా వరదలు సంభవిస్తాయి?
1) గోదావరి 2) గోమతి
3) బ్రహ్మపుత్ర 4) కావేరి

42. కింది వాటిలో ఏ నదీతీరం అత్యధిక నీటి పరీవాహక ప్రాంతాన్ని కలిగి ఉంది?
1) గంగ 2) బ్రహపుత్ర
3) యమున 4) గోదావరి

43. కింది వాటిలో సరికానిది ఏది?
1) కోల్‌కతా – హుగ్లీ
2) మధురై – కావేరి
3) ఢిల్లీ – యమున
4) రూర్కెలా – బ్రహ్మణీ

44. అసోంలో ఏ నది వల్ల తీవ్ర వరదలు సంభవిస్తాయి?
1) గోమతి 2) గంగ
3) బ్రహ్మపుత్ర 4) యమున

45. బ్రహ్మపుత్ర నది జన్మస్థానం ఏది?
1) గంగోత్రి 2) పశ్చిమ కనుమలు
3) టిబెట్ పీఠభూమి
4) పూర్వాంచల్ పర్వతాలు

46. చిత్రావతి ఏ నదికి ఉపనది?
1) పెన్నా 2) గోదావరి
3) కృష్ణా 4) తుంగభద్ర

47. కెన్ నది జన్మస్థానం ఏది?
1) బండార్ పుంచ్ శిఖరం
2) జనపావో కొండలు
3) వరాహ పర్వతాలు
4) కైమూర్ కొండలు

48. కింది వాటిలో సరికానిది ఏది?
1) కెన్‌నదిని 'కర్ణావతి' అని పిలుస్తారు
2) వంశధార నదిని 'లాంగుల్యా' అని పిలుస్తారు
3) గండక్‌నదిని బిహార్‌లో 'నారాయణి' అని పిలుస్తారు
4) బ్రహ్మపుత్ర నదిని బంగ్లాదేశ్‌లో 'జమున' అని పిలుస్తారు

49. పూర్ణ, బేతుల్, పాట్కి అనేవి ఏ నదికి ఉపనదులు?
1) మహానది 2) పెన్నా
3) తపతి 4) నర్మద

50. 'నాళ్' సరస్సు ఏ రాష్ట్రంలో ఉంది?
1) మహారాష్ట్ర 2) రాజస్థాన్
3) గుజరాత్ 4) జమ్ము-కశ్మీర్

51. కింది వాటిలో సరికానిది ఏది?
1) గౌహతి – బ్రహ్మపుత్ర
2) జంషెడ్‌పూర్ – సువర్ణరేఖ
3) శ్రీరంగపట్నం – పెన్నా నది
4) కటక్ – మహానది

52. బరాకర్, కోనార్ ఏ నదికి ఉపనదులు?
1) మహానది 2) దామోదర్
3) యమున 4) సబర్మతి

53. కింది వాటిలో ఏ నదిని 'నేత్రావతి' అని పిలుస్తారు?
1) బెట్వా 2) చంబల్
3) కోసి 4) యమున

54. చంబల్, బెట్వా, కెన్‌లు ఏ నదికి ఉపనదులు?
1) నర్మద 2) తపతి
3) యమున 4) దామోదర్

55. కింది వాటిలో పెన్నా నదికి ఉపనది కానిది ఏది?
1) కుందేరు 2) సిగిలేరు
3) లోకపావని 4) చెయ్యేరు

56. సోన్ నది గంగానదిలో ఎక్కడ కలుస్తుంది?
1) అలహాబాద్ 2) పాట్నా
3) రుద్ర ప్రయాగ 4) చాప్రా

57. నర్మదానది దేశంలో ఏయే రాష్ట్రాల ద్వారా ప్రవహిస్తోంది?
1) ఉత్తరప్రదేశ్, మహారాష్ట్ర, గుజరాత్
2) ఉత్తరప్రదేశ్, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్
3) మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, గుజరాత్
4) మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, రాజస్థాన్

58. దిబాంగ్, లోహిత్ ఏ నదికి ఉపనదులు?
1) గంగా 2) సింధు
3) యమున 4) బ్రహ్మపుత్ర

59. గంగా నది ఏ రాష్ట్రంలో అత్యధిక దూరం ప్రవహిస్తోంది?
1) పశ్చిమ బెంగాల్
2) ఉత్తరప్రదేశ్ 3) బిహార్
4) ఉత్తరాఖండ్

60. కింది వాటిలో సరైంది ఏది?
1) దామోదర్ నది చోటానాగ్‌పూర్ పీఠభూమిలోని 'టోరి' అనే ప్రాంతంలో జన్మిస్తోంది
2) చంబల్ నది మధ్యప్రదేశ్‌లోని 'మౌ' అనే ప్రదేశంలో జన్మిస్తోంది
3) పెన్నా నది కర్ణాటకలో నంది దుర్గ కొండల్లో జన్మిస్తోంది
4) పైవన్నీ సరైనవే

సమాధానాలు

1) 4	2) 3	3) 3	4) 2	5) 4
6) 2	7) 3	8) 4	9) 4	10) 1
11) 4	12) 4	13) 3	14) 1	15) 4
16) 2	17) 4	18) 3	19) 4	20) 1
21) 3	22) 3	23) 1	24) 2	25) 1
26) 4	27) 2	28) 2	29) 3	30) 3
31) 3	32) 3	33) 4	34) 3	35) 4
36) 1	37) 3	38) 1	39) 2	40) 1
41) 3	42) 1	43) 2	44) 3	45) 3
46) 1	47) 4	48) 2	49) 3	50) 3
51) 3	52) 2	53) 1	54) 3	55) 3
56) 2	57) 3	58) 4	59) 2	60) 4

What is the percentage earning..



N. Vinaykumar Reddy
Director, IACE,
Hyderabad.

Model Questions

Directions (Q.No. 1 - 5) In each of these questions two equations are given. You have to solve these equations and give answer.

a) If $x < y$ b) If $x > y$
c) If $x = y$ d) If $x \geq y$
e) If $x \leq y$

1. I. $x(x + 7) = 30$
   II. $y = \left(\frac{100}{9}\right)^{1/2}$
2. I. $3x^2 - 16x + 21 = 0$
   II. $6y^2 + 25y + 21 = 0$
3. I. $2x^5(x^{-2}) = 128$
   II. $\frac{1}{3}y^9 = \frac{1}{24}y^{11}$
4. I. $20x^2 - 108x + 144 = 0$
   II. $25y^2 - 90y + 72 = 0$
5. I. $2x^2 + 18x + 36 = 0$
   II. $y^2 - 3y - 18 = 0$
6. Ram sold an article with 2.5% loss. If he sold it 100/- more then Ram get 7.5% profit. What will be the selling price of article if Ram wants to earn 12.5% profit?
   a) 1200 b) 1000
   c) 1205 d) 1125
   e) None of these
7. A takes 4 days to complete 1/3rd of a job. B takes 3 days to complete 1/6th of the same work and C takes 5 days to complete half of the job. If all of them work together for 3 days and A & C quit, how long will it take for B to complete the remaining work done?
   a) 6 days b) 8.1 days
   c) 5.1 days d) 7 days
   e) None of these
8. Arun borrowed a sum of money from Jayant at the rate of 8% per annum simple interest for the first four years, 10% per annum for the next 6 years and 12% per annum for the period beyond 10 years. If he pays a total of Rs. 12160 as interest only at the end of 15 years, how much money





did he borrow?
   a) Rs. 8000
   b) Rs. 10000 c) Rs. 12000
   d) Rs. 9000
   e) None of these
9. Kalyani took a loan at simple interest rate of 6% in the first year with an increase of 0.5 % in each subsequent year. She paid interest of Rs. 3375 after 4 years. How much loan did she take?
   a) Rs. 15000
   b) Rs. 12500 c) Rs. 16000
   d) Rs. 12000
   e) None of these
10. Peter earned 50% more than sum of Ravi and Rajesh whereas Rajesh earnings are one third of that of Peter. What is the percentage earning of Ravi more than Rajesh?
   a) 10% b) 15%
   c) 50% d) 0%
   e) 100%
11. In one litre of mixture of alcohol and water, water is 30%. The amount of alcohol that must be added to the mixture, so that the part of water in the mixture becomes 15%, is:
   a) 1000 ml b) 700 ml
   c) 300 ml d) 900 ml
   e) None of these
12. A box contains 2 blue caps, 4 red caps, 5 green caps and 1 yellow cap. If one cap is picked at random, what is the probability that it is either blue or yellow?
   a) $\frac{2}{9}$ b) $\frac{1}{4}$
   c) $\frac{3}{8}$ d) $\frac{6}{11}$
   e) None of these
13. A and B enter into a partnership with their capitals in the ratio 3 : 5. At the end of 4 months, A withdraws his capital. If they receive the profits in the ratio 4 : 5, find how long B's capital was used?
   a) 2 months
   b) 5 months c) 4 months
   d) 3 months
   e) None of these
14. The cost price of article B is 20% more than that of article A. Articles A and B were marked up by 50% and 25% respectively. Article A was sold at discount of 5% and article B was sold at a discount of 9%. If the selling price of article A was Rs. 30/- more than the selling price of article B, what was the cost price of article A?
   a) Rs. 600/- b) Rs. 400/-
   c) Rs. 500/- d) Rs. 540/-
   e) None of these


Directions (Q. No. 15-19) : What should came in place of the question mark (?) in the following number series?

15. 6, 7, 16, 51, 208, ?, 6276
   a) 1045 b) 941
   c) 836 d) 1254
   e) None of these
16. 3, 5, 8, 12, 17, ?, 30
   a) 25 b) 27
   c) 22 d) 24
   e) None of these
17. 1, 8, 27, 64, ?, 216, 343
   a) 145 b) 160
   c) 125 d) 180
   e) None of these
18. 4, 6, 12, ?, 90, 315, 1260
   a) 42 b) 36
   c) 24 d) 30
   e) None of these
19. 18, 21, 16, 23, 12, 25, ?
   a) 24 b) 8
   c) 14 d) 10
   e) None of these

Key & Solutions

1. I. $x^2 + 7x - 30 = 0$
   $x^2 + 10x - 3x - 30 = 0$
   $x(x + 10) - 3(x + 10) = 0$
   $x = -10, 3$
   II. $y = \sqrt{\frac{100}{9}} = \frac{10}{3} = 3.33$
   Hence, $x < y$ ***Ans: a***
2. I. $3x^2 - 16x + 21 = 0$
   $3x^2 - 9x - 7x + 21 = 0$
   $(3x - 7)(x - 3) = 0$
   $x = 3, \frac{7}{3}$
   II. $6y^2 + 25y + 21 = 0$
   $6y^2 + 18y + 7y + 21 = 0$
   $y = -\frac{7}{6}, -3$
   Hence, $x > y$ ***Ans: b***
3. I. $2x^5 (x^{-2}) = 128$
   $2x^3 = 128$
   $x = 4$
   II. $y^9 = \frac{y^{11}}{8}$
   $8 = y^2$
   $y = 2\sqrt{2}$
   Hence, $x > y$ ***Ans: b***
4. I. $20x^2 - 108x + 144 = 0$
   $20x^2 - 60x - 48x + 144 = 0$
   $20x (x - 3) - 48(x - 3) = 0$
   $x = 3, 2.4$
   II. $25y^2 - 90y + 72 = 0$
   $25y^2 - 60y - 30y + 72 = 0$
   $5y (5y - 12) - 6(5y - 12) = 0$
   $y = 2.4, 1.2$
   Hence, $x \geq y$ ***Ans: d***
5. I. $2x^2 + 18x + 36 = 0$
   $x^2 + 9x + 18 = 0$
   $x^2 + 6x + 3x + 18 = 0$
   $x(x + 6) + 3(x + 6) = 0$
   $x = -6, -3$
   II. $y^2 - 3y - 18 = 0$
   $y^2 - 6y + 3y - 18 = 0$
   $y(y - 6) + 3(y - 6) = 0$
   $y = 6, -3$
   Hence, $x \leq y$
   Ans: e
6. $\frac{107.5}{100}C - \frac{97.5}{100}C = 100$
   $\therefore C = 1000$
   $\therefore$ Selling price
   $= \frac{112.5}{100} \times C \Rightarrow \frac{112.5}{100} \times 1000 \Rightarrow 1125$
   Ans: d
7. A $\Rightarrow \frac{1}{3}$rd work in 4 days
   A $\Rightarrow$ total work in
   $3 \times 4 = 12$ days.
   B $\Rightarrow \frac{1}{6}$th work in 3days
   B $\Rightarrow$ total work in
   $6 \times 3 = 18$ days
   C $\Rightarrow$ half the work in 5 days
   C $\Rightarrow$ total work in
   $2 \times 5 = 10$ days
   LCM of 12, 18, 10 is 180 units
   A's 1 day's work = 15 units
   B's 1 day's work = 10 units
   C's 1 day's work = 18 units
   A, B and C's 3 day's work = 3 (15 + 10 + 18) = 129 units
   Remaining work = 180 – 129 = 51 units
   B completes the remaining work in 5.1 days.
   Ans: c
8. (4 years) (6 years) (5 years)
   $8 \times 4 + 10 \times 6 + 12 \times 5$
   32 + 60 + 60 = 152%
   152% $\Rightarrow$ 12,160
   Principle $\Rightarrow$ 100%
   $= 12160 \times \frac{100}{152} = 8000$ ***Ans: a***
9. Total interest % = 6 + 6.5 + 7 + 7.5 = 27%
   $\therefore$ 27% $\Rightarrow$ 3375
   Principle $\Rightarrow$ 100%
   $= \frac{3375 \times 100}{27} = 12500$ ***Ans: b***
10. Peter $= \frac{150}{100}(\text{Ravi} + \text{Rajesh}) \rightarrow (1)$
   Rajesh $= \frac{\text{Peter}}{3} \rightarrow (2)$
   By substituing eq. (2) in (1)
   3Rajesh = 1.5 Ravi +1.5 Rajesh
   1.5 Ravi = 1.5 Rajesh
   Ravi = Rajesh
   Their earnings are equal.
   Ans: d
11. In 1000 ml of mixture
   Alcohol = 700 ml
   Water = 300 ml
   Let x ml of alcohol is mixed
   According to question
   $= \frac{300}{1000 + x} \times 100 = 15 \Rightarrow x = 1000\text{ml}$
   Ans: a
12. 2B, 4R, 5G, 1Y
   $P(B \text{ or } Y) = \frac{2C_1}{12C_1} + \frac{1C_1}{12C_1} = \frac{2}{12} + \frac{1}{12}$
   $= \frac{3}{12} \Rightarrow \frac{1}{4}$ ***Ans: b***
13. A : B
   $3 \times 4 : 5 \times t$
   Profit ratio $= \frac{4}{5}$
   $\Rightarrow \frac{12}{5t} = \frac{4}{5}$
   t = 3 months ***Ans: d***
14. Let the cost price of article A = Rs. x
   Cost price of article
   $B = x \times \frac{120}{100} = \frac{6x}{5}$
   Marked price of article
   $A = x \times \frac{150}{100} = \frac{3x}{2}$
   Marked price of article
   $B = \frac{6x}{5} \times \frac{125}{100} \Rightarrow \frac{3x}{2}$
   According to question,
   $\frac{3x}{2} \times \frac{95}{100} - \frac{3x}{2} \times \frac{91}{100} = 30$
   $\frac{3}{2}x \times \frac{4}{100} = 30$
   $\therefore x$ = Rs.500/- ***Ans: c***
15. 6 7 16 51 208 **?=1045** 6276
   (+1)×1 (+1)×2 (+1)×3 (+1)×4 (+1)×5 (+1)×6
   $\therefore ? = (208 + 1) \times 5 = 1045$
   Ans: a
16. 3 5 8 12 17 **? = 23** 30
   +2 +3 +4 +5 +6 +7
   $\therefore ? = 17 + 6 = 23$ ***Ans: e***
17. $1 \Rightarrow 1^3$, $8 \Rightarrow 2^3$, $27 \Rightarrow 3^3$,
   $64 \Rightarrow 4^3$, $? = 5^3 \Rightarrow 125$
   $216 \Rightarrow 6^3$, $343 \Rightarrow 7^3$
   $\therefore ? = 5^3 = 125$ ***Ans: c***
18. 4 6 12 **?=30** 90 315 1260
   ×1.5 ×2.0 ×2.5 ×3.0 ×3.5 ×4
   $\therefore ? = 12 \times 2.5 = 30$
   Ans: d
19. 18 21 16 **23** 12 25 ?=8
   +3 -5 +7 −11 +13 −17
   Here 3, 5, 7, 11, 13, 17 are prime numbers
   $\therefore ? = 25 - 17 = 8$ ***Ans: b***

కింది రెండు బొమ్మల మధ్య ఉన్న 5 తేడాలను గుర్తించండి





నాన్నా చెప్పవా?

ఒంటె పాలను తాగవచ్చా?



ఆవుల పాలకన్నా ఒంటె పాలు పుష్టిని, ఆరోగ్యాన్ని కలిగిస్తాయి. అందుకే ఒంటెలను పెంచే ప్రాంతాలలో చాలా మంది తమ పిల్లలకు ఒంటె పాలను తాగిస్తుంటారు. ఆవు పాలతో పోల్చినప్పుడు ఒంటె పాలకు అనేక ప్రత్యేకతలు ఉన్నాయి. ఒంటెలు ఎడారుల వంటి చాలా కఠోరమైన పరిసరాలలో జీవించే కారణంగా అవి తమ సంతానం కోసం అనేకవిధాలుగా మేలు చేసే పాలను ఉత్పత్తి చేసి అందిస్తాయి. ఆవుపాలు కేవలం 12 గంటలలోనే పులిసిపోతే ఒంటె పాలు మాత్రం రెండు రోజులపాటు (48 గంటలు) పాడవకుండా ఉంటాయి. రుచిలో ఆవుపాల కొంచెం ఉప్పగా ఉండే ఒంటె పాలు పోషకాల విషయంలో మాత్రం చాలా సుసంపన్నంగా ఉంటాయి. ఆవుపాలలోకన్నా ఒంటె పాలలో సి-విటమిను 3 రెట్లు ఎక్కువగాను, ఇనుము 10 రెట్లు ఎక్కువగాను ఉంటాయి. అదేవిధంగా ఆరోగ్యకరమైన ఆమ్లాలు బి-విటమిన్ కూడా ఒంటె పాలలో పుష్కలంగాఉంటాయి. వ్యాధి కారక సూక్ష్మజీవులకు, వైరస్‌లకు వ్యతిరేకంగా పని చేసే స్వభావం ఆవుపాలలోకన్నా ఒంటె పాలలో పది రెట్లు ఎక్కువగా ఉంటుంది. అయితే ఆవుపాలలో కొవ్వు శాతం 4.5% ఉంటే ఒంటె పాలలో అది కేవలం 2% మాత్రమే ఉంటుంది. ఇలా ఒక పక్క వివిధ పోషకాలను, విటమిన్లను పుష్కలంగా కలిగి ఉంటూ మరోపక్క హానికారకమైన కొవ్వులాంటి పదార్థాలు తక్కువగా ఉండే కారణంగా డయాబెటిస్, గుండె జబ్బులు వంటివి ఉన్న వారికి గతంలో పోషకాహార లోపంతో శరీరం క్షీణించిన వారికి, రోగ రోధక శక్తి తక్కువగా ఉండి అది పెంచుకోవలసిన అవసరం ఉన్న వారికి ఒంటెపాలు చాలా మంచివని వైద్య నిపుణులు చెబుతున్నారు. అంతేకాదు. కొన్ని ప్రాంతాలకు చెందిన ప్రజలు ... జీర్ణకోశంలో వచ్చే గడ్డలు, ఇతర అపసవ్యతలు, జలుబు, క్షయ, ఉబ్బసం, రికెట్స్, హెపటైటిస్ వంటి పలు రుగ్మతలను నయం చేసుకునేందుకు ఒంటెపాలను ఓ చక్కటి ఔషధంలా వాడుకుంటారు.

మీకు తెలుసా?

మిడత వెనకకాళ్లను తరుచూ తడిమితే మనతో స్నేహం చేస్తుంది



బ్రిటన్‌లో 90% జనాభా వారంలో కనీసం ఒక్కసారైన పిజ్జా తింటారు



1939లో సంభవించిన ఒక్క ఉరుముతోనే 835 గొర్రెలు చనిపోయాయి




నీడలను గుర్తించండి


పైన కొన్ని బొమ్మలు ఉన్నాయి. కింద వేరు వేరు స్థానాల్లో వాటి నీడలు ఉన్నాయి. ఏ బొమ్మ నీడ దేనిదో గుర్తించి బొమ్మలతో వాటి నీడలను జతచేయండి.




లెక్కించండి.. రంగులు వేయండి

ఇక్కడ ఉన్న బొమ్మల్లో ఏవి ఎన్ని ఉన్నాయో లెక్కించి, కింద రంగులలో ఇచ్చిన బొమ్మల దగ్గర రాయండి. అన్నిటికీ కింద ఇచ్చిన మాదిరిగా రంగులు వేయండి.





కింద ఇచ్చిన ఏనుగు బొమ్మను పక్కన ఉన్న ఖాళీ గళ్లలో గీసి రంగులు వేయండి



కాపుగల్లులో పశువైద్య శిబిరం

కోదాడఅర్బన్ : మండల పరిధిలోని కాపుగల్లు గ్రామంలో మంగళవారం నిర్వహించిన పశువైద్య శిబిరంలో హైదరాబాద్‌కు చెందిన పీవీ నర్సింహారావు పశువైద్య విశ్వవిద్యాలయ విద్యార్థులు పాల్గొని పశువులకు చికిత్స అందించారు. విశ్వవిద్యాలయ ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో విద్యార్థులతో ఈ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఎన్ఎస్ఎస్ అధికారి డాక్టర్ రాజన్న తెలిపారు. జిల్లా పశుసంవర్ధక శాఖ జేడీ డాక్టర్ నర్సింహారెడ్డి మాట్లాడుతూ కోదాడ ప్రాంతంలో పశువులకు అందించే గ్రాసం, ఇతర ఆహారాల్లో జింక్ లోపం ఉన్నట్లు గుర్తించామని, దీనిని నివారించేందుకు తమ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో దాణా మిశ్రమాలను తయారు చేసి రైతులకు అందిస్తున్నట్లు తెలిపారు. సమావేశంలో కోదాడ ఏడీఏ డాక్టర్ అనిల్‌కుమార్, కాపుగల్లు పశువైద్యురాలు శ్రావణి పాల్గొన్నారు.


పశువులకు చికిత్స చేస్తున్న విద్యార్థులు

పరీక్ష రుసుము 30వ తేదీలోపు చెల్లించాలి

సూర్యాపేటటౌన్ : జిల్లాలోని ప్రభుత్వ ప్రైవేట్, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు 2017–18 విద్యాసంవత్సరం సమ్మేటివ్ అసైన్‌మెంట్ పరీక్ష రుసుమును ఆగస్టు 30వ తేదీ నాటికి చెల్లించాలని జిల్లా విద్యాశాఖ అధికారి వెంకటనర్సమ్మ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. సెక్రటరీ బీసీఈడీ సూర్యాపేట పేరు మీద ఎస్‌బీఐ సూర్యాపేటలో చెల్లుబాటు అయ్యేవిధంగా డీడీ తీసి కార్యాలయంలో అందించాలన్నారు. స్కూల్ గేమ్‌ఫీజ్ 9, 10 తరగతుల వారికి రూ.3 చొప్పున డీఈఏఅండ్‌సెక్రటరీ ఎస్‌జీఎఫ్ సూర్యాపేట పేరున డీడీతోపాటు ఓచర్లను జిల్లా పరిషత్ బాలుర పాఠశాల సూర్యాపేటలో ఆగస్టు 30లోపు అందించాలన్నారు.

మెరుగైన వసతులు కల్పించాలి

మంత్రి జగదీశ్‌రెడ్డి

కోదాడ :


ప్రజలకు మెరుగైన వసతులు కల్పించడానికి పాలకులు కృషి చేయాలని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి జి. జగదీశ్‌రెడ్డి కోరారు. మంగళవారం పట్టణంలోని కట్టకొమ్ముగూడెం రోడ్‌లో రూ.18 లక్షల వ్యయంతో నిర్మించతలపెట్టిన సీసీరోడ్డు పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో అభివృద్ధి పనులకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు. అనంతరం 21వ వార్డులో మంత్రి మొక్కలను నాటారు. అంతకుముందు ఆయన 22వ వార్డు మున్సిపల్ కౌన్సిలర్ కెఎల్ఎన్ ప్రసాద్ ఇంటికి వెళ్లి ఆయన పుట్టిన రోజు వేడుకల్లో పాల్గొని కేక్‌కట్ చేశారు. ఈ కార్యక్రమాల్లో ఎంపీ గుత్తా సుఖేంధర్‌రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ వంటిపులి అనిత, మార్కెట్ చైర్మన్ శశిధర్‌రెడ్డి, చిలుకూరు ఎంపీపీ బొలిశెట్టి నాగేంద్రబాబు, కౌన్సిలర్లు కెఎల్ఎన్ ప్రసాద్, పాలూరి ఈశ్వరి, పార సీతయ్య, కమిషనర్ అమరేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.


సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేస్తున్న మంత్రి

ప్రపంచంలో సమాచార విప్లవం నడుస్తోంది

కోదాడ : ప్రపంచవ్యాప్తంగా ప్రస్తుతం సమాచార విప్లవం నడుస్తోందని, సమాచార రంగానికి ఎంతో ప్రాధాన్యత ఉందని రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి జగదీశ్‌రెడ్డి అన్నారు. మంగళవారం కోదాడలోని ఎర్నేని టవర్‌లో ఎఫ్ఎం రేడియో 'రేడియోగురు' ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కచ్చితమైన సమాచారాన్ని సకాలంలో అందించే సంస్థలకు ఎంతో ఆదరణ ఉంటుందన్నారు. వినోద అంశాల కన్నా విజ్ఞాన సంబంధ అంశాలను శ్రోతలకు అందించాలని మంత్రి కోరారు. కోదాడ లాంటి చిన్న పట్టణంలో ఎఫ్ఎం రేడియో సేవలను అందుబాటులోకి తీసుకువచ్చిన నిర్వాహకులను ఆయన అభినందించారు. కార్యక్రమంలో నల్లగొండ ఎంపీ గుత్తా సుఖేంధర్‌రెడ్డి, కోదాడ ఎమ్మెల్యే ఎన్. పద్మావతి, బీసీ కమిషన్ సభ్యుడు జూలూరి గౌరీశంకర్, మున్సిపల్ చైర్‌పర్సన్ వంటిపులి అనిత, మార్కెట్ చైర్మన్ శశిధర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్‌రావు, చిలుకూరు ఎంపీపీ బొలిశెట్టి నాగేంద్రబాబు, ఎర్నేనిబాబు, అందె సత్యం, చలసాని శ్రీనివాసరావు, అంజన్ గౌడ్, నిర్వాహకులు కె. వెంకటరెడ్డి, బాదెరాము, రామారావు, జగన్, కృష్ణ,, సూర్య, కిట్టు తదితరులు పాల్గొన్నారు.


ఎఫ్ఎం రేడియోను ప్రారంభిస్తున్న మంత్రి జగదీశ్‌రెడ్డి





హుజూర్‌నగర్ : మేళ్లచెరువు మండలం కందిబండలోని ఎస్సీ కాలనీలోని వీధిలో సీసీ రోడ్ల నిర్మాణానికి నోచుకోలేదు. చిన్నపాటి వర్షానికి కూడా బురదమయంగా మారుతుండటం వల్ల రాకపోకలకు ఇబ్బందులు పడుతున్నారు.
ఫొటో పంపినవారు: పత్తిపాటిరాజు, కందిబండ

వాట్సప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్ : 9603158840

కాలిబాటలతో సాగు.. బహుబాగు



చింతలమ్మగూడెం సమీపంలో కాలిబాటలు తీసిన వరిపొలాలు

మఠంపల్లి : సేంద్రియ సాగు వల్ల వ్యవసాయంలో ఎంత లాభం ఉంటుందో కాలిబాటల వల్ల కూడా అంతే ప్రయోజనం ఉంటుందని వ్యవసాయాధికారులు పేర్కొంటున్నారు. దీనిపై మండల రైతులకు అవగాహన కల్పించడంలో అధికారులు సఫలీకృతమయ్యారు. దీంతో ఆయకట్టు ప్రాంతంలో కాలబాటలో వరి సాగుకు రైతులు మొగ్గు చూపుతున్నారు. మండలంలోని చింతలమ్మగూడెం, పెదవీడు, మఠంపల్లి, చౌటపల్లి, బక్కమంతులగూడెం, యాతవాకిళ్ల, హనుమంతులగూడెం, అల్లీపురం తదితర గ్రామాల పరిధిలోని సుమారు 2 వేల ఎకరాల వరి పొలాల్లో కాలిబాటలు ఏర్పాటు చేశారు. ఈ కాలిబాటల వల్ల పొలంలో ఎలుకలు సంచరించకుండా దోహదపడతాయి. అంతేగాక పొలంలో కలుపు మొక్కలు పెరగవు. గాలి, వెలుతురు, నీరు సమాంతరంగా అందుతుందని అధికారులు తెలుపుతున్నారు. దీంతోపాటు వరి పొలాల్లో కాలిబాటల ద్వారా రసాయనిక ఎరువులు చల్లేందుకు, క్రిమి సంహారక మందులు పిచికారీ చేసేందుకు ఈ కాలిబాటలు దోహదపడతాయని రైతులు సైతం పేర్కొంటున్నారు. వరి పొలం కూడా ఏపుగా పెరిగి అధిక దిగుబడులు వచ్చేందుకు కాలిబాటల సాగు మంచి ఫలితాలను ఇస్తుంది. అంతేగాక శాస్త్రీయ సాగు విధానంలో కాలి బాటల సాగు ఎంతో ప్రాముఖ్యత సంతరించుకుందని వ్యవసాయాధికారులు కూడా తెలుపుతున్నారు.

- కాలిబాటలతో అధిక దిగుబడి
- నష్టాలు తక్కువ..
- ఆయకట్టులో 2 వేల ఎకరాల్లో వరి సాగు

ఎరువులు చల్లేందుకు మంచి అవకాశం



వరిలో కాలిబాటలు తీయడం వల్ల పొలంలో ఎలాంటి తొక్కిడి జరగదు. నేరుగా కాలిబాటల మధ్య నడుచుకుంటూ రెండు వైపులా ఎరువులు, క్రిమి సంహారక మందులు పిచికారీ చేయడానికి అనుకూలంగా ఉంటుంది. పొలంలో ఈ ఎలుకలు సంచరించకుండా ఉంటుంది. దీంతో పాటు పొలం ఏపుగా పెరిగి అధిక దిగుబడులు వస్తాయి.

- వీరారెడ్డి, రైతు, బక్కమంతులగూడెం

న్యూస్ బాక్స్

పరిశ్రమ సహకారం అభినందనీయం



పనులు ప్రారంభిస్తున్న సర్పంచ్ ప్రవతి

మఠంపల్లి : మఠంపల్లి మేజర్ గ్రామపంచాయతీ అభివృద్ధికి స్థానిక సాగర్ సిమెంట్ పరిశ్రమ అందిస్తున్న సహకారం అభినందనీయమని సర్పంచ్ ఆదూరి ప్రవతికిషోర్ రెడ్డి అన్నారు. మంగళవారం మఠంపల్లిలో పరిశ్రమ మంజూరు చేసిన 500 మీటర్ల పొడవు సీసీ రోడ్డు నిర్మాణ పనులను స్థానిక రెడ్డి బజార్‌లో ప్రారంభించి మాట్లాడారు. ప్రభుత్వ నిధులకు దీటుగా స్థానిక పరిశ్రమ అన్నిరకాల మౌలిక సదుపాయాలను కల్పిస్తుందన్నారు. కార్యక్రమంలో జెడ్పీ కోఆప్షన్ సభ్యులు గోపురాజా రెడ్డి, ఉప సర్పంచ్ బాలగురవయ్య, మాజీ సర్పంచ్ రాయపురెడ్డి, పరిశ్రమ అధికారులు బి.భాస్కర్‌రెడ్డి, డి.వెంకటరెడ్డి, నాయకులు బుచ్చయ్య, హుస్సేన్‌గౌడ్, కిరణ్, నాగయ్య, జయభారత్ రెడ్డి, వార్డు సభ్యులు నీలిమ, గోపయ్య, వీరబాబు, జానీపాషా, దానయ్య, చంద్రయ్య ఉన్నారు.

గ్రామాభివృద్ధికి దాతల సహకారం



సర్పంచ్‌కు బల్లలు అందజేస్తున్న దాతలు

హుజూర్‌నగర్ రూరల్ : బూరుగడ్డ గ్రామాభివృద్ధికి పలువురు దాతలు ముందుకు వచ్చారు. మంగళ వారం గ్రామానికి చెందిన హెల్పింగ్ హ్యాండ్ యూత్ క్లబ్ కమిటీ ఆధ్వర్యంలో గ్రామంలో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా గ్రామానికి చెందిన సబ్‌ఇన్‌స్పెక్టర్ ఎస్‌కె లాలుమదార్ కుటుంబ సభ్యులు రూ.30 వేలతో ఎల్‌ఈడీ వీధిలైట్లు అందించారు. గుండు నర్సింహారావు రూ.5 వేలతో సిమెంట్ బల్లలు, కానిస్టేబుల్ గూడెపు ఉపేందర్ రూ.5 వేలను స్కూల్ అభివృద్ధికి అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ రాధిక అరుణ్ కుమార్, ఎస్‌కె లాల్‌మాదర్, గోవింద్, సురభి రమేష్, కాసాని గోపాలం, గువ్వల వీరయ్య, రామకృష్ణ, ఉపేందర్, అశోక్, నాగరాజు, శివలింగం పాల్గొన్నారు.

రేషన్‌డీలర్లు సమయపాలన పాటించాలి



తహసీల్దార్‌ను సన్మానిస్తున్న రేషన్ డీలర్లు

హుజూర్‌నగర్ : రేషన్ డీలర్లు సమయ పాలన పాటించి ప్రజలకు సరుకులు సకాలంలో అందజేయాలని తహసీల్దార్ జి.చంద్రశేఖర్ అన్నారు. మంగళవారం పట్టణంలో మండల రేషన్ డీలర్ల సంఘం ఆధ్వర్యంలో ఆయనను శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల నుంచి ఎలాంటి ఫిర్యాదులు రాకుండా దుకాణాలు నిర్వహించాలన్నారు. పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు మట్టి విగ్రహాలను పూజించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్ వెంకటరమణ, ఆర్ఐలు నర్సయ్య, సూర్యనారాయణ, డీలర్లు విజయకుమారి, పోటు నాగేశ్వరరావు, పాషా, ధనమూర్తి, చంద్రకళ, వరలక్ష్మి, సువార్త, సత్యావతి తదితరులు పాల్గొన్నారు.

టీకా ఇప్పించే బాధ్యత తల్లిదండ్రులదే



రఘునాథపాలెంలో టీకాలు వేస్తున్న వైద్యసిబ్బంది

హుజూర్‌నగర్ : ఒక్క టీకాతో రెండు వ్యాధులను దూరం చేసే రుబెల్లా టీకాను ఇప్పించే బాధ్యతను తల్లిదండ్రులే తీసుకోవాలని వైద్యాధికారి కల్పనాదుర్గ అన్నారు. మంగళవారం గోవిందాపురం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలతో పాటు ఎండీఆర్ హైస్కూల్‌లో విద్యార్థులకు మీజిల్స్ రుబెల్లా టీకాలు వేశారు. ఈ కార్యక్రమంలో హెచ్ఈఓ జాన్‌బాషా, సూపర్‌వైజర్లు ప్రమీల, పార్వతి, వెంకటేశ్వర్లు, రామకృష్ణ, సంతోషం, విజయ, ఝాన్సీ, అలివేలు, మాధవి, వరలక్ష్మి, ప్రశాంతి పాల్గొన్నారు.

పిల్లలందరికీ ఎంఆర్ టీకా వేయించాలి

మఠంపల్లి : మండలంలోని అన్ని గ్రామాల్లో 15 సంవత్సరాలలోపు బాల బాలికలందరికీ తల్లిదండ్రులు తప్పనిసరిగా ఎంఆర్ టీకాలు వేయించాలని మండల పీహెచ్‌సీ వైద్యాధికారి ఫిరోజ్ కోరారు. మంగళవారం రఘునాథపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మీజిల్స్ రుబెల్లా (ఎంఆర్) టీకాల కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సీహెచ్ఓ కృపానందం, దయామణి, సూపర్‌వైజర్ ప్రభాకర్, బెల్లంకొండ శ్రీనివాస రావు, ఆర్.భాస్కర్, ఏఎన్ఎంలు మంగమ్మ, నిర్మల, చంద్రకళ, రజని, సీత, రాధిక, సరిత, ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ కార్యకర్తలు ఉన్నారు.

లోకల్ వాయిస్

వాటర్ ట్యాంక్‌కు కనెక్షన్ ఇవ్వాలి



హుజూర్‌నగర్ రూరల్ : అంజలీపురంలో వాటర్ ట్యాంక్ నిర్మించారు. కాని దాని పైప్‌లైన్‌కు కనెక్షన్ ఇవ్వలేదు. దీంతో కాలనీవాసులు నీళ్ల కోసం ఇబ్బందులు పడుతున్నారు. నీళ్లను దూరం నుంచి మోసుకోవాల్సి వస్తుంది. ఇప్పటికైనా అధికారులు స్పందించి వాటర్ ట్యాంక్‌కు నల్లా పైపులకు కనెక్షన్ ఇవ్వాలి.

- పి.ప్రకాశం, అంజలీపురం

సీసీ రోడ్డు నిర్మించాలి



హుజూర్‌నగర్ రూరల్ : అమరవరం 2వ వార్డులోని రోడ్డు బాగా లేదు. వానొస్తే వీధి మొత్తం బురదయంగా అవుతున్నది. ఈ వీధిలో మురుగు కాల్వలు కూడా లేవు. దీంతో రోడ్డుమీద నీరునిలిచి దుర్గంధం వెదజల్లుతోంది. పాలకులు, అధికారులు స్పందించి సీసీరోడ్డు నిర్మించాలి.

- గంటా అచ్చమ్మ, అవరవరం

మిగతా జోన్ వార్తలు 12వ పేజీలో

న్యూస్ బాక్స్

మధ్యాహ్న భోజనం అమలు చేయాలి

హుజూర్‌నగర్ : ప్రభుత్వ కళాశాలల్లో మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేయాలని పీడీఎస్‌యూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.భిక్షం అన్నారు. మంగళవారం పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రధాన గేటు వద్ద ఆ సంఘం ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్ష, కార్యదర్శులు శివాజీ, చందర్‌రావు, కోటేష్, సంతోష్, జానీ, అశోక్, వంశీ, సిద్ధు, ప్రశాంత్, వినోద్ ఉన్నారు.

బీసీ హాస్టళ్లకు నిధులు కేటాయించాలి

గరిడేపల్లి : రెడ్డి హాస్టల్ మాదిరిగా రాష్ట్రంలోని బీసీ కులాల హాస్టళ్ల నిర్మాణాలకు నిధులు కేటాయించాలని బీసీ సంక్షేమ సంఘం జిల్లా ఆర్గనైజర్ కార్యదర్శి గుండు రాంబాబు గౌడ్ కోరారు. మంగళవారం గరిడేపల్లిలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.

ఎస్సీలకు రుణాలందించాలి

మేళ్లచెరువు : ఎస్సీలు, ఎస్టీ ఉపకులాలకు సబ్సిడీ రుణాలు అందించడానికి ఎంపీడీఓలు చొరవ చూపాలని టీఆర్‌ఎస్ ఎస్సీ సెల్ నియోజకవర్గ అధ్యక్షుడు నందిగామ కరుణాకర్ కోరారు. ఆయన మంగళవారం ఎంపీడీఓ కు శివకుమార్‌కు వినతిపత్రం అందించి మాట్లాడారు.కార్యక్రమంలో వైస్ ఎంపీపీ మధిర సత్యనారాయణరెడ్డి, సత్యం, బాదె కాశయ్య, పాండు, సయ్యద్ సైదా పాల్గొన్నారు.

దోమల నివారణపై దృష్టి సారించాలి

హుజూర్‌నగర్ : ప్రస్తుత వర్షాకాలం సీజన్‌లో ప్రతి ఒక్కరూ తమ నివాస పరిసరాల్లో దోమల నివారణపై దృష్టి సారించాలని సబ్ యూనిట్ ఆఫీసర్ శ్రీనివాసరాజు అన్నారు. మంగళవారం పట్టణంలోని పలు వీధుల్లో దోమల నివారణ మందులను ఆయన పిచికారీ చేయించారు.

ట్రాక్టర్ డ్రైవర్లకు బీమా కల్పించాలి

నేరేడుచర్ల : ట్రాక్టర్ డ్రైవర్లకు ప్రభుత్వం బీమా సౌకర్యం కల్పించి ఆదుకోవాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు డి.ధనుంజయనాయుడు డిమాండ్ చేశారు. మంగళవారం ఆయన రాంపురం, సోమవారం గ్రామాల్లో నిర్వహించిన ట్రాక్టర్ డ్రైవర్ల సమావేశంలో మాట్లాడారు. సమావేశానికి బొల్లెద్దు సైదులు అధ్యక్షత వహించగా బాజీ, సైదులు, మరియమ్మ, నర్సయ్య, పుల్లయ్య, నాగయ్య, పాల్గొన్నారు.

నిధులు మంజూరు చేయాలని వినతి

గరిడేపల్లి : మండలంలో ప్రహరీ, గదులు లేని పాఠశాలలకు ప్రభుత్వం నిధులు కేటాయించేలా చూడాలని కోరుతూ మంగళవారం రాష్ట్రీయ విద్యార్థి సేన పరిషత్ ఆధ్వర్యంలో నాయకులు డీఈఓకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆ సంఘం రాష్ట్ర సంయుక్త కార్యదర్శి కొలిపాక జగదీష్ మాట్లాడుతూ గానుగుబండ పాఠశాలకు తక్షణమే తరగతి గదులు మంజూరి చేయాలని కోరారు. జిల్లా అధ్యక్షుడు బంటు సతీష్, కోటమర్తి సురేష్, బద్రి పాల్గొన్నారు.

మాదిగలంతా ఐక్యంగా పోరాడాలి

గరిడేపల్లి : ఎస్సీ వర్గీకరణ చట్టబద్ధత చేసేంత వరకు మాదిగలంతా ఐక్యంగా పోరాడాల్సిన సమయం ఆసన్నమైందని టీఎంఆర్‌పీఎస్ జిల్లా అధ్యక్షుడు కొండమీది గోవిందరావు అన్నారు. మంగళవారం గరిడేపల్లిలో జరిగిన టీఎం జేపీఎస్ మండల సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. సమావేశంలో తెలంగాణ మాదిగ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు ఇంద్రబాబు, సర్పంచ్ బజారమ్మ వీరయ్య ఉన్నారు.

గుడుంబా నివారణకు కృషి చేయాలి


కిరాణ దుకాణాలను ప్రారంభిస్తున్న ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్

నేరేడుచర్ల : గుడుంబా నివారణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని హుజూర్‌నగర్ ఎక్సైజ్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్ అన్నారు. మంగళవారం ఆయన నేరేడుచర్లలో గుడుంబా నివారణ పునరావాస పథకం కింద నెలకొల్పిన రెండు కిరాణ షాపులను ప్రారంభించి మాట్లాడారు. సారా నిర్మూలిస్తేనే పేదల జీవితాల్లో వెలుగులు నిండుతాయన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రమావత్ గీత రాంచందర్ జెడ్పీటీసీ భూక్యా లక్ష్మీగోపాల్, సర్పంచ్ శ్రీను నాయక్, ఎంపీడీఓ కె.నాగపద్మజ, కో–ఆప్షన్ మెంబర్ ఖాదర్, ఎంపీటీసీ ప్రకాశ్, ఎక్సైజ్ సబ్ ఇన్స్‌పెక్టర్ వెంకటేశ్వర్లు, సూపరింటెండెంట్ మూర్తి, లబ్ధిదారులు సైదమ్మ, అంజమ్మ పాల్గొన్నారు.

అభిమానులు సేవ చేయాలి

హుజూర్‌నగర్ :

ప్రముఖ సినీ హీరో, ఎంపీ చిరంజీవి అభిమానులు సమాజ సేవకు పాటుపడాలని మెగాఫ్యాన్స్ రాష్ట్ర నాయకులు ఆవుల సైదేశ్వరరావు అన్నారు. మంగళవారం పట్టణంలోని టౌన్‌హాల్‌లో జరిగిన చిరంజీవి జన్మదిన వేడుకలలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. చిరంజీవి అభిమానులు ఆపదలో ఉన్న ప్రతి ఒక్కరికీ రక్తదానం చేసేందుకు ముందుకు రావాలన్నారు. బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు మండవ శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ ఆపదలో ఉన్న వారికి యువత ఆపన్నహస్తం అందించేందుకు సిద్ధంగా ఉండాలని కోరారు. అనంతరం నియోజకవర్గానికి చెందిన రంగస్థల కళాకారులను శాలువాలతో సన్మానించారు. కార్యక్రమంలో మెగా ఫ్యాన్స్ శీలం నాగరాజు, సైదులుయాదవ్, షేక్‌హుసేన్ మియా, కొండాసైదులుగౌడ్, నాగేశ్వరరావు, శ్రీనివాస్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు తన్నీరు మల్లికార్జున్‌రావు, వర్కింగ్ ప్రెసిడెంట్ అమర్‌నాథరెడ్డి, ధనుంజయనాయుడు, ధూళి పాళశ్రీనివాస్, సైదావలి, చందు, శ్రీను, శివ, మురళి, చంటి,రాంబాబు పాల్గొన్నారు.


కేక్ కట్ చేస్తున్న సైదేశ్వరరావు

ఆలయంలో పూజలు

హుజూర్‌నగర్ రూరల్ : చిరంజీవి పుట్టినరోజును పురస్కరించుకుని ఆయన అభిమానులు మండలంలోని గోపాలపురం ఆంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేయించారు. కార్యక్రమంలో మెగా స్టార్ అభిమాన సంఘం నాయకులు ఆవుల సైదేశ్వరరావు, మండవ శ్రీనివాస్‌గౌడ్, శీలం నాగరాజు, వంశీ, సైదులు యాదవ్, పాల్గొన్నారు.

యువత సేవాభావం కలిగి ఉండాలి

నేరేడుచర్ల : యువత సేవాభావం కలిగి ఉండాలని చిరంజీవి ఫ్యాన్స్ నియోజకవర్గ అధ్యక్షుడు ఏవీ రావు అన్నారు. మంగళవారం ఆయన నేరేడుచర్లలో చిరంజీవి జన్మదిన వేడుకలలో పాల్గొని మాట్లాడారు. అనంతరం కేక్‌ను కట్ చేసి ఆస్పత్రిలో రోగులకు పండ్లు, పాలు, బ్రెడ్‌ను అందజేశారు. ఈ కార్యక్రమంలో మెగాస్టార్ ఫ్యాన్స్ నియోజకవర్గ నాయకులు సూకల సందీప్‌రెడ్డి, మండల అధ్యక్షుడు పోరెడ్డి ప్రశాంత్‌రెడ్డి, ఖలీమ్, ధనుంజయనాయుడు, నరేష్, సతీష్, పవన్, కోటేశ్వరరావు, శ్రీను, హరీష్, హుస్సేన్, నాగరాజు, పవన్ సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

'సామూహిక సెలవు'కు ఉపాధ్యాయుల మద్దతు

మేళ్లచెరువు : సెప్టెంబర్ 1 ఖిలాఫత్ దివస్ సందర్భంగా టీఎస్‌సీపీఎస్‌ఈఏ తలపెట్టిన సామూహిక సెలవుకు తమ మద్దతు ఉంటుందని వివిధ సంఘాల ఉపాధ్యాయులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మంగళవారం స్థానిక ఎంఆర్‌సీ భవనంలో సెలవు పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సైదానాయక్, పి.భాస్కర్‌రెడ్డి, నాగేశ్వరరావు, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

'సామూహిక సెలవు' పోస్టర్ ఆవిష్కరణ

గరిడేపల్లి : సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలని కోరుతూ సెప్టెంబర్ 1న టీఎస్‌సీపీఎస్‌ఈఏ ఆధ్వర్యంలో జరగనున్న సామూహిక సెలవు పోస్టర్‌ను ఆ సంఘం నాయకులు ఆవిష్కరించారు. మంగళవారం త్కాళ్ళమొల్కాపురం, వెలిదండ ఉన్నత, ప్రాథమిక పాఠశాలల్లో పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు ఒరుగంటి నాగేశ్వరరావు మాట్లాడుతూ సామూహిక సెలవు కార్యక్రమాన్ని ఉపాధ్యాయులందరూ విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వెంకటేశ్వర్లు, ఉపేందర్, సత్యనారాయణ, లక్ష్మయ్య, వెంకటేశ్వర్లు, కేవీ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.


పోస్టర్ ఆవిష్కరిస్తున్న ఉపాధ్యాయులు

Zone Guide

23న చేపల చెరువులకు వేలం

నేరేడుచర్ల : మండలంలోని దిర్శించర్ల గ్రామ పంచాయతీ పరిధిలోని నర్సయ్యగూడెం, కొత్తకుంట, పులగంబండ తండ, గోదారి కుంట చెరువులలో చేపలు పోసుకునేందుకు ఈ నెల 23న లీజు వేలంపాట స్థానిక గ్రామ పంచాయతీ కార్యాలయంలో నిర్వహిస్తున్నట్లు పంచాయతీ కార్యదర్శి ఎ. వెంకటరెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. వేలంపాటలో పాల్గొనే వారు ముందుగా రూ.5000 డిపాజిట్ చేయాలన్నారు.

23న ఉపాధి హామీ సామాజిక తనిఖీ

హుజూర్‌నగర్ : పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయ ప్రాంగణంలో ఈనెల 23న మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం సామాజిక తనిఖీ నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ ఎ.శ్రీనివాస్ తెలిపారు. మంగళవారం స్థానికంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ మండలంలోని 9 గ్రామపంచాయతీల పరిధిలో 2016 జూన్ నెల నుంచి 2017 జూన్ నెల వరకు నిర్వహించిన ఉపాధి హామీ పనులు, కూలీలకు చెల్లించిన వేతనాలు, ఖర్చు చేసిన నిధులపై ఓపెన్ ఫోరం నిర్వహిస్తున్నామన్నారు. ఇప్పటికే ఈనెల 10 నుంచి 22 వరకు అన్ని గ్రామాల్లో సామాజిక తనిఖీ బృందం గ్రామసభలు నిర్వహించడం జరిగిందన్నారు.

బ్యాంకుల ప్రైవేటీకరణను నిలిపి వేయాలి

హుజూర్‌నగర్ : ప్రభుత్వ బ్యాంకుల ప్రైవేటీకరణ నిలిపి వేయాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి శీతల రోషపతి అన్నారు. మంగళవారం స్థానికంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కార్పొరేట్ సంస్థలకు ఊతమిస్తూ అన్నిరంగాల్లో ప్రైవేటీకరణ అమలు చేసేందుకు కుట్రలు చేస్తుందన్నారు. ఈ సమావేశంలో సోమయ్యగౌడ్, నర్సింహారావు, దుర్గారావు, శ్రీను, పర్వతాలు తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్వ్యూ



నాగరాజు
అంశం : విద్యుత్ సరఫరా
విద్యుత్ ఏఈ, మేళ్లచెరువు



మేళ్లచెరువు :

ప్రశ్న : మండలంలో ఎన్ని విద్యుత్ కనెక్షన్లు ఉన్నాయి ?

జవాబు : మండలంలో వ్యవసాయ కనెక్షన్లు 3500 ఉన్నాయి. అలాగే డొమెస్టిక్, కమర్షియల్ కనెక్షన్లు మరో 13 వేలు ఉన్నాయి.

ప్రశ్న : విద్యుత్ సరఫరాలో ఏమన్న లోపాలున్నాయా?

జవాబు : మండల కేంద్రంలోని ప్రధాన లైన్ ఎత్తును పెంచుతుండడంతో పాటు గతంలో లాగిన వైర్లను మార్చుతున్నాం. దీని వల్ల విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుంది.

ప్రశ్న : వ్యవసాయానికి ఎన్ని గంటల విద్యుత్ సరఫరా చేస్తున్నారు?

జవాబు : వ్యవసాయానికి 24 గంటలు త్రీఫేజ్ విద్యుత్‌ను సరఫరా చేస్తున్నాం.

ప్రశ్న : దీనదయాళ్ ఉపాధ్యాయ గ్రామ జ్యోతి యోజన (డీడీయూజీజేవై) కనెక్షన్లు ఇస్తున్నారా?

జవాబు : డీడీయూజీజేవై పథకం ద్వారా మండల కేంద్రంతోపాటు గ్రామాల్లో రూ.125లకే విద్యుత్ కనెక్షన్ ఇస్తున్నాం. దీంతో పాటు లబ్ధిదారులకు వైరు, మీటరు ఉచితంగా అందిస్తున్నాం.

ప్రశ్న : ప్రజలకు మీరిచ్చే సలహా..?

జవాబు : వినియోగదారులు అవసరమున్నంత వరకే విద్యుత్‌ను వాడాలి. వ్యవసాయానికి 24 గంటల విద్యుత్ సరఫరా చేస్తున్నందున రైతులు తమ మోటర్లకు ఆటోమేటిక్ స్టాటర్లు తొలగించుకొని విద్యుత్‌ను ఆదా చేయాలి. నీటిని వృథా చేయకుండా వాడాలి.



కోదాడ : కోదాడ మండల పరిధిలోని కొత్త గుడిబండలో ప్రధాన వీధిలో మురుగు కాల్వలు సక్రమంగా లేక చిన్న వర్షం వచ్చినా బురదమయంగా మారుతున్నాయి.

ఫొటో పంపినవారు : వెంకటేశ్వర్లు, కొత్తగుడిబండ

వాట్సప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్ : 9705346214

మొక్కుబడిగా జనరల్‌బాడీ

- 11గంటలు దాటినా ప్రారంభం కాని సమావేశం
- హాజరు కాని పంచాయతీ కార్యదర్శులు

మోతె :

ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిర్వహించే మండల సర్వసభ్య సమావేశం మొక్కుబడిగా సాగింది. సమస్యపై విస్తృత చర్చ జరగకుండానే మమ అనిపించారు. హాజరు కావాల్సి అధికారులు డుమ్మా కొట్టారు. ఇది మోతె మండల జనరల్‌బాడీ సమావేశం తీరు. సర్వసభ్య సమావేశంలో 17 అంశాలపై జరిగిన చర్చ కేవలం గంటన్నరలోనే ముగిసింది. ఈ సమావేశంలో విద్యుత్, ఆరోగ్య, ఆర్అండ్‌బీ శాఖలకు చెందిన అధికారులు హాజరుకాలేదు.

అధికారులను నిలదీసిన ప్రజాప్రతినిధులు

ఇందిరమ్మ పెండింగ్ బిల్లుల మంజూరికి సంబంధిత అధికారులు లంచాలు అడుగుతున్నారని సర్వారం ఎంపీటీసీ ఆ శాఖ అధికారిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. విభాళాపురంలో వితంతు పింఛన్లకు రేండేళ్ల క్రితం దరఖాస్తు చేసుకొన్నా నేటికీ మంజూరు కాలేదని ఆ గ్రామ ఎంపీటీసీ నిమ్మల శేషగిరి సభా దృష్టికి తెచ్చారు. ఉర్లుగొండ సర్పంచ్ కట్ల రామన ర్సయ్య మాట్లాడుతూ చనిపోయిన వారి పింఛన్లు వివరాలు తెలుపాలని అధికారులను కోరారు. పింఛన్ల దరఖాస్తుల్లో పంచాయతీ కార్యదర్శుల సంతకాలు, ముద్రలు లేకుండానే ఎలా మంజూరతున్నాయని సిరికొండ సర్పంచ్ ఎంపీడీఓను నిలదీశారు.



సమావేశంలో పాల్గొన్న అధికారులు, ప్రజాప్రతినిధులు

నివేదికలు ఇవ్వాలి

అనంతరం ఎంపీపీ గుగులోతు ఝూన్సీ మాట్లాడుతూ అన్ని శాఖల అధికారులు వారం రోజుల ముందుగానే వారి శాఖలకు సంబంధించిన నివేదికను ఎంపీడీఓకు అందజేయాలని కోరారు. పంచాయతీ కార్యదర్శులు సమావేశానికి ఎందుకు హాజరు కాలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో వైస్ ఎంపీపీ మందడి శివరంజన్‌రెడ్డి, జెడ్పీటీసీ శీలం ఉమ, ఎంపీడీఓ ఎండి ఫసియుద్దీన్, ఏఓ రజిని, ఏపీఓ రనియా, ఏఈ ప్రేమ్ కుమార్, ఎంఈఓ గోపాల్‌రావు, ఆర్ఐ శైలజ తదితరులు పాల్గొన్నారు.

న్యూస్ బాక్స్

సంఘబంధం ఎన్నికపై వివాదం

కోదాడఅర్బన్ : అనంతగిరి మండలకేంద్రంలోని సమభావన సంఘాల సంఘబంధం ఎన్నికపై మంగళవారం వివాదం నెలకొనడంతో వాయిదా వేశారు. అనంతగిరిలోని సంఘబంధం ఎన్నిక గత కొంతకాలంగా జరగలేదు. ఈ క్రమంలో మంగళవారం సంఘబంధం సమావేశాన్ని నిర్వహిస్తున్నట్లు సభ్యులకు సమాచారమిచ్చారు. సమావేశానికి మండల సమాఖ్య ఏపీఎం వీరబాబు హాజరై సంఘబంధం ఎన్నికను నిర్వహించనున్నట్లు ప్రకటించారు. దీంతో పలువురు మహిళలు మెజార్టీ సభ్యులు సమావేశానికి హాజరుకాలేదని, ఎన్నికపై తమకు సమాచారం అందించలేదని వాగ్వాదానికి దిగారు. ఈక్రమంలో సమావేశంలో గందరగోళం నెలకొనడంతో సమావేశాన్ని బుధవారానికి వాయిదా వేస్తున్నట్లు ఆయన ప్రకటించారు.

టీసీఎస్ ఐటీ క్విజ్‌లో విద్యార్థుల ప్రతిభ

కోదాడ : టాటా కన్సల్టెట్ సర్వీసెస్(టీసీఎస్) మంగళవారం హైదరాబాద్‌లోని భారతీ విద్యామందిర్‌లో రాష్ట్ర స్థాయిలో పాఠశాల విద్యార్థులకు నిర్వహించిన ఐటీ క్విజ్‌లో కోదాడలోని తేజ విద్యాలయానికి చెందిన విద్యార్థులు ప్రతిభ కనబర్చారు. పాఠశాలకు చెందిన టి.పవన్, గోకుల్‌సాయిలు రాష్ట్ర స్థాయిలో 3వ స్థానం సాధించినట్లు పాఠశాల నిర్వాహకులు రమా సోమిరెడ్డి, జానకిరామయ్యలు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.

మహిళా సంఘాలను బలోపేతం చేయాలి

మోతె : మండలంలో మహిళా సంఘాలను ఆర్థికంగా బలోపేతం చేయాలని ఏరియా కోఆర్డినేటర్ టి. లక్ష్మీనారాయణ అన్నారు. మంగళవారం మండల మహిళా సమాఖ్య కార్యాలయంలో జరిగిన సర్వసభ్య సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. 2016–2017 ఆర్థిక సంవత్సరంలో 18 సంఘ బందాలకు రూ.2కోట్ల 44లక్షల బ్యాంక్ రుణాలు అందించామన్నారు. బ్యాంక్ లింకేజీ ద్వారా 278 సంఘాలకు రూ.9కోట్ల 45లక్షల అందించనున్నామని చెప్పారు. 2017–2018 ఆర్థిక సంవత్సరంలో స్త్రీ నిధి రుణాల లక్ష్యం రూ.7కోట 87 లక్షల అందిస్తామని తెలిపారు. మండల సమాఖ్య అధ్యక్షురాలు కాంపాటి రాణి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఏపీఎం వెంకయ్య, సీసీలు, వీఓలు పాల్గొన్నారు.

టీడీపీ అధ్యక్షుడికి పితృవియోగం

మునగాల : టీడీపీ మండల అధ్యక్షుడు నర్రా ఇంద్రశేఖర్‌రెడ్డికి మంగళవారం పితృవియోగం కలిగింది. ముకుందాపురానికి చెందిన నర్రా ఇంద్రశేఖర్‌రెడ్డి తండ్రి నర్రా వీరారెడ్డి(82) అనారోగ్యంతో తన నివాసంలో మృతి చెందాడు. మృతుడికి నలుగురు కుమారులు, ఓ కుమార్తె ఉన్నారు. వీరారెడ్డి మృతి పట్ల వివిధ పార్టీల నాయకులు సంతాపాన్ని వ్యక్తం చేశారు.

పేద విద్యార్థులకు అండగా ఉంటాం

కోదాడ : ప్రతిభ ఉన్న పేద విద్యార్థులకు అండగా తమ ట్రస్టు ఉంటుందని, వారికి అన్ని విధాలుగా సహాయ సహకారాలను అందిస్తామని గుంతకండ్ల సావిత్రమ్మ ట్రస్టు నిర్వాహకురాలు, మంత్రి జగదీశ్‌రెడ్డి సతీమణి సునీత అన్నారు. మంగళవారం కోదాడలోని కేఆర్ఆర్ డిగ్రీ కళాశాలలో నిర్వహిస్తున్న ఉచిత పోటీ పరీక్షల కేంద్రంలో శిక్షణ పొందుతున్న విద్యార్థులకు, నిరుద్యోగులకు ట్రస్టు తరుపున దాదాపు రూ.50 వేల విలువైన పుస్తకాలను ఆమె అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ అర్వపల్లి శంకర్, మార్కెట్ చైర్మన్ శశిధర్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ వంటిపులి అనిత, అధ్యాపకుడు నరేష్, చిలుకూరు ఎంపీపీ నాగేంద్రబాబు, కుక్కడపు బాబు తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులకు పుస్తకాలను అందజేస్తున్న సునీత

లోకల్ వాయిస్

సీసీరోడ్లు నిర్మించాలి



చిలుకూరు : మండల కేంద్రంలోని వీధులు అధ్వానంగా ఉన్నాయి. చిన్న పాటి వర్షం కురిసినా వీధులు బురదమయంగా మారుతున్నాయి. నీళ్లు ఆగి దోమలు వ్యాప్తి చెందుతున్నాయి. అధికారులకు ఎన్నిసార్లు విన్నవించినా సమస్య పరిష్కారం చేయడం లేదు.

-బొమ్మకంటి వీరబాబు, చిలుకూరు

మట్టి విగ్రహాలు అందజేయాలి



చిలుకూరు : వినాయక చవితికి ప్రభుత్వం ప్రతి గ్రామానికి మట్టి వినాయక విగ్రహాలను అందజేయాలి. పర్యవరణానికి విఘాతం కలిగించే రంగుల విగ్రహాలను నిషేధించాలి. మట్టి విగ్రహాలను అందజేసి పర్యావరణాన్ని కాపాడాలి. గ్రామాల యువతకు అవగాహన కల్పించాలి. అందుకు అన్ని శాఖల అధికారులు వారి సహకారం అందించాలి.

-కొల్లు లక్ష్మీనారాయణ, చిలుకూరు

బ్యాంక్ ఉద్యోగుల సమ్మె



బ్యాంక్ ముందు ధర్నా చేస్తున్న ఉద్యోగులు

కోదాడ : ప్రభుత్వరంగ బ్యాంకుల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ యూనైటెడ్ ఫోరం ఆఫ్ బ్యాంక్ యూని యన్స్ ఇచ్చిన పిలుపు మేరకు మంగళవారం కోదాడలోని బ్యాంకులు ఒక రోజు సమ్మెను చేపట్టాయి. అనంతరం ఉద్యోగులు మున్సిపల్ కార్యాలయం వద్దగల ఎస్‌బీఐ ఎదుట ధర్నా నిర్వహించారు. బ్యాంక్ ఉద్యోగులపై పెరిగిన పని భారాన్ని తగ్గించాలని డిమాండ్ చేశారు. వీరికి సీఐటీయూ నాయకులు మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉద్యోగులు నాగమల్లేశ్వరరావు, దుర్గారెడ్డి, పవన్‌శర్మ, వెంకటరత్నం, జయకృష్ణ, ప్రసాద్, గౌరీశంకర్, వరలక్ష్మి, మంత్రియానాయక్, దేవదాసు, బ్రహ్మయ్య సీఐటీయూ నాయకులు కుక్కడపు ప్రసాద్, ముత్యాలు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలి



దీక్షలను ప్రారంభిస్తున్న మేకల శ్రీనివాసరావు

కోదాడఅర్బన్ : రాష్ట్ర ప్రభుత్వం ఆర్టీసీ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు మేకల శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. ఆర్టీసీ డిపోలలో పనిచేస్తున్న కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో మంగళవారం కోదాడ డిపో ఆర్టీసీ డిపో ఎదుట ఒకరోజు నిరాహార దీక్షను నిర్వహించారు. ఈ దీక్ష కార్యక్రమాన్ని ప్రారంభించిన ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో సంఘం డివిజన్ కార్యదర్శి గోపాలరావు, డిపో అధ్యక్షుడు జివి స్వామి, కార్యదర్శి రాజశేఖర్, నాయకులు బ్రహ్మం, రాజేష్, బాబు, శ్రీనివాస్ పాల్గొన్నారు.

మిగతా జోన్ వార్తలు 12వ పేజీలో

12



మన కోదాడ

సాక్షి సూర్యాపేట

బుధవారం | ఆగస్టు | 23 | 2017

సంక్షిప్తంగా..

ప్రతి మొక్కను సంరక్షించాలి



మునగాల : నాటిన ప్రతిమొక్కను సంరక్షించే బాధ్యతను చేపట్టినప్పుడు హరితహారం నూరు శాతం విజయవంతం అవుతుందని ఎంపీపీ నల్లపాటి ప్రమీల తెలిపారు. మంగళవారం స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నిర్వహించిన హరితహారంలో ఆమె మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు కోల ఉపేందర్‌రావు, మునగాల, రేపాల పీహెచ్‌సీ వైద్యాధికారులు రమేష్, పాపిరెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

ఎమ్మార్ వ్యాక్సిన్ వేయాలి

మోతె : పిల్లల ఆరోగ్య రక్షణకు మీజిల్స్ రుబెల్లా వ్యాక్సిన్ వేయించాలని రావికుంటతండా ప్రభుత్వ పాఠశాల హెచ్‌ఎం వెంకన్న, ఏఎన్‌ఎం పద్మ అన్నారు. మంగళవారం ఉర్లుగొండ, రావికుంటతండాలో ఎంఆర్ వ్యాక్సిన్‌ను విద్యార్థులకు వేశారు. అనంతరం విద్యార్థులతో గ్రామంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులకు దుస్తుల పంపిణీ

మునగాల : ఆకుపాముల జెడ్పీ ఉన్నత పాఠశాలలో మంగళవారం ప్రభుత్వం నుంచి మంజూరైన ఉచిత దుస్తులను సర్పంచ్ లిక్కి రామారాజు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు కొప్పుల విద్యాసాగర్‌రెడ్డి, ఎస్‌ఎంసీ చైర్మన్ చింతల రామయ్య, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థులు క్రీడల్లో రాణించాలి

కోదాడఅర్బన్ : పాఠశాల విద్యార్థులు క్రీడల పట్ల ఆసక్తి పెంచుకుని, వాటిలో రాణించాలని కోదాడ ఎంఈఓ గోపతి గోపయ్య కోరారు. మంగళవారం కోదాడ పట్టణంలోని బాలుర ఉన్నత పాఠశాలలో కోదాడ మండల పరిధిలోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు కబడ్డీ, వాలీబాల్, ఖోఖో పోటీలను నిర్వహించి నియోజకవర్గ స్థాయి పోటీలకు ఎంపిక చేశారు. కార్యక్రమంలో హెచ్‌ఎం రామారావు, జిల్లా ఎస్‌జీఎఫ్ సెక్రటరీ రామిరెడ్డి, పీడీ విశ్వబ్రహ్మచారి, పలుపాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రక్తదాన శిబిరానికి విశేష స్పందన

మునగాల : సూర్యాపేట రెడ్‌క్రాస్ సొసైటీ, మండల వైద్య, ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నిర్వహించిన రక్తదాన శిబిరానికి విశేష స్పందన లభించింది. ఈ శిబిరాన్ని ఎంపీపీ నల్లపాటి ప్రమీల ప్రారంభించారు. ఎంఈఓ వసుకుల రామారావుతో పాటు ఉపాధ్యాయులు పి.రవీందర్‌రెడ్డి, పి.శ్రీనివాసరావు, ఆర్.రవీందర్ రెడ్డి, పి.గోపిరెడ్డి, టి.శ్రీనివాసరావుతో పాటు వివిధ వర్గాలకు చెందిన 70మంది పాల్గొని రక్తదానం చేశారు. రక్తదాన శిబిరంలో పాల్గొన్న వారికి జెడ్పీటీసీ కోల ఉపేందర్‌రావు, తహసీల్దార్ ఎల్.భద్రయ్య, ఎంపీపీ నల్లపాటి ప్రమీల పండ్లు, బ్రెడ్ అందచేశారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికార్లు పోరెడ్డి వెంకటపాపిరెడ్డి, యాదా రమేష్, సిబ్బంది పాల్గొన్నారు.

పాత పింఛన్ విధానాన్నే కొనసాగించాలి



పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న డీఎస్పీ, ఉద్యోగులు

కోదాడ : చందాతో కూడిన పింఛన్ విధానాన్ని రద్దు చేసి పాత పింఛన్ విధానాన్నే అమలు చేయాలని పలువురు ఉద్యోగులు కోరారు. సీపీఎస్ రద్దు కోసం చేస్తున్న ఆందోళన కార్యక్రమాల్లో భాగంగా మంగళవారం కోదాడ డీఎస్పీ కార్యాలయంలో డీఎస్పీ రమణారెడ్డితో కలిసి పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పలువురు ఉద్యోగులు మాట్లాడుతూ పింఛన్ ఉద్యోగి హక్కుగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఒరుగంటి నాగేశ్వరరావు, కొమ్ము శ్రీను, బడుగుల సైదులు, ఏడు కొండలు, ఖాసీం, కరుణాకర్, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

అంకితభావంతో పనిచేయాలి



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీడీఓ ప్రేమ్‌కరణ్‌రెడ్డి

కోదాడఅర్బన్ : ప్రభుత్వ ఉద్యోగులు అంకితభావంతో పనిచేస్తేనే గుర్తింపు పొందుతారని కోదాడ ఎంపీడీఓ ప్రేమ్‌కరణ్‌రెడ్డి అన్నారు. గుడిబండ గ్రామపంచాయతీ కార్యాలయంలో బిల్ కలెక్టర్‌గా పదోన్నతి పొందిన వెంకటేశ్వర్లుకు, స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఉత్తమ పంచాయతీ కార్యదర్శిగా అవార్డు పొందిన గుడిబండ పంచాయతీ కార్యదర్శి జానిపాషాలను మంగళవారం గ్రామంలో జరిగిన కార్యక్రమంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ యరగాని రమణమ్మ, కోఆప్షన్ సభ్యుడు ఎండీ రఫీ, నాయకులు తూమాటి వరప్రసాదరెడ్డి, యరగాని లక్ష్మయ్య, కుక్కడపు నాగరాజు, భిక్షం, పలువురు వార్డు సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

సమావేశాలను విజయవంతం చేయాలి



కోదాడ అర్బన్ : సమావేశంలో మాట్లాడుతున్న రాములు

కోదాడఅర్బన్ : కోదాడలో ఈనెల 29, 30వ తేదీల్లో నిర్వహించే మహిళా వ్యవసాయ కూలీల రాష్ట్ర స్థాయి సమావేశాల్లో మహిళా కూలీలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర నాయకుడు ముల్కలపల్లి రాములు కోరారు. మంగళవారం కోదాడ పట్టణంలోని సుందరయ్య భవన్‌లో జరిగిన సంఘం మహాసభల ఆహ్వాన కమిటీ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న మహిళా కూలీలకు వేతనాలు పెంచాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశాలకు సుభాష్ చంద్రబోస్ మునిమనవరాలు, మాజీ పార్లమెంట్ సభ్యురాలు సుభాషిణి అలీ హాజరు కానున్నట్లు తెలిపారు. సమావేశంలో సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు వెలిదె పద్మావతి, మట్టపల్లి సైదులు, నాయకులు కుక్కడపు ప్రసాద్, మేదరమెట్ల వెంకటేశ్వరరావు, వై.వీరాంజనేయులు, మిట్టగణుపుల ముత్యాలు,రాధాకృష్ణ, జానయ్య పాల్గొన్నారు.

నడిగూడెం : కోదాడలో ఈ నెల 28, 29 తేదీల్లో నిర్వహించనున్న మహిళా కూలీల రాష్ట్ర స్థాయి సదస్సును విజయవంతం చేయాలని రైతు సంఘం డివిజన్ నాయకుడు ఏనుగుల వీరాంజనేయులు కోరారు. మంగళవారం చాకిరాలలో కరపత్రాలను ఆవిష్కరించి మాట్లాడారు. కార్యక్రమంలో సీపీఎం గ్రామ శాఖ కార్యదర్శి బండారు నర్సయ్య, సామేలు, వెంకటేశ్వర్లు, మైసయ్య, తదితరులు పాల్గొన్నారు.

ఉన్నత శిఖరాలకు ఎదగాలి

నడిగూడెం : కష్టపడి చదివి ఉన్నత శిఖరాలకు ఎదగాలని స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ పి.జానకి రాములు కోరారు. మంగళవారం ఆ కళాశాలలో నిర్వహించిన ఇంటర్మీడియెట్ ప్రథమ సంవత్సరం విద్యార్థులకు నిర్వహించిన ఫ్రెషర్స్ డే కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు ఎం.పవన్ కుమార్, జె.వీరయ్య, కర్నాటి శ్రీధర్, విద్యార్థులు పాల్గొన్నారు.

మిషన్ కాకతీయతో రైతులకు లాభం



చెరువును పరిశీలిస్తున్న శశిధర్‌రెడ్డి

చిలుకూరు : మిషన్ కాకతీయ చెరువుల వల్ల రైతులకు అనేక లాభాలు ఉన్నాయని కోదాడ మార్కెట్ కమిటీ చైర్మన్, టీఆర్‌ఎస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి కె.శశిధర్‌రెడ్డి అన్నారు. మంగళవారం బేతవోలులో వీర్లదేవి చెరువును పరిశీలించి మాట్లాడారు. చెరువులకు మరమ్మతులు చేయిడం వల్ల నీళ్ల స్టోరేజ్ పెరిగి రైతులకు నీళ్ల ఇబ్బందులు తొలగినాయన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ బొలిశెట్టి నాగేంద్రబాబు, టీఆర్‌ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు వట్టికూటి నాగయ్య, నాయకులు బండ్ల కోటయ్య, మండవ సైదులు తదితరులు పాల్గొన్నారు.

Zone Guide

రేపు మండల స్థాయి క్రీడాకారుల ఎంపిక

మునగాల: మండలంలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలకు చెందిన 14 నుంచి 17ఏళ్ల వయస్సు గల విద్యార్థులను గురువారం మండల స్థాయి క్రీడా పోటీలకు ఎంపిక చేయనున్నట్లు ఎంఈఓ వి.రామారావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇందులో భాగంగా బుధవారం విద్యార్థులకు కబడ్డీ, ఖోఖో, వాలీబాల్ పోటీలను నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. గురువారం ఉదయం 9గంటలలోగా మునగాల జెడ్పీ ఉన్నత పాఠశాలలో పేరును నమోదు చేసుకోవాలని విద్యార్థులను కోరారు.

భూఆక్రమణదారులపై చర్యలు తీసుకోవాలి



ధర్నా చేస్తున్న గ్రామస్తులు

కోదాడఅర్బన్ : అనంతగిరి మండల పరిధిలోని మొగలాయి కోటలో ప్రభుత్వ భూములను ఆక్రమించిన వారిపై చర్యలు తీసుకుని కోరుతూ మంగళవారం ఆ గ్రామానికి చెందిన పలువురు అనంతగిరి తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాలో పాల్గొన్న పలువురు గ్రామస్తులు, రైతులు మాట్లాడుతూ గ్రామంలోని సర్వేనంబర్ 245లోని 46 ఎకరాల ప్రభుత్వ భూమిని కొందరు ఆక్రమించినా అధికారులు చర్యలు తీసుకోవడం లేదని ఆరోపించారు. ప్రభుత్వ భూములను పరిరక్షించి గ్రామంలోని దళితులకు వాటిని పంచాలని కోరారు. ఈ ధర్నా కార్యక్రమంలో నాయకులు సింగారెడ్డి వెంకటరెడ్డి, పల్లా రంగయ్య, పాపయ్య, శ్రీమన్నారాయణరెడ్డి, జైపాల్‌రెడ్డి, నర్సింహారావు, వినోద్, దేవాధీనం తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్వ్యూ

పేరు :అంది సతీష్

అంశం : వ్యవసాయం

హోదా : ఏఈ, చిలుకూరు



చిలుకూరు:

ప్రశ్న : మండలంలో ఎన్ని హెకార్టుల్లో వరి సాగు చేశారు?

జవాబు: ప్రస్తుతం బావులు, చెరువులు, బోర్లు కింద మండల వ్యాప్తంగా 2200 హెకార్టలో వరి సాగు చేశారు.

ప్రశ్న: ఎన్ని గ్రామాల్లో మట్టి నమూనాలు సేకరించారు ?

జవాబు: ఇప్పటి వరకు మండల వ్యాప్తంగా 1219 మట్టి నమునాలు సేకరించాం. ఈ నమూనాలను మిర్యాలగూడెం భూసార పరీక్ష కేంద్రాలకు పంపించాం.

ప్రశ్న: రైతు సమగ్ర సర్వే ఆన్‌లైన్ ఎంత వరకు పూర్తయింది ?

జవాబు: ఇప్పటి వరకు 8600 దరఖాస్తులకు గాను 4550 దరఖాస్తులను ఆన్‌లైన్‌లో నమోదు చేశాం.

ప్రశ్న: వరి పంటకు ప్రస్తుతం బీమా సౌకర్యం ఉందా?

జవాబు: నేటి వరకు బ్యాంక్‌ల్లో రుణాలు పొందని రైతులు ఈ నెల 31వ తేదీ వరకు అవకాశం ఉంది.

ప్రశ్న: ఎకరానికి ఎంత డీడీ తీయాలి ?

జవాబు: ఎకరాకు రూ.580 డీడీ చెల్లించినట్లేయితే ప్రకృతి వైపరిత్యం వల్ల పంట నష్టం జరిగితే ప్రభుత్వం ఎకరాకు రూ. 29 వేలు ప్రభుత్వం బీమా అందజేస్తుంది.

ప్రశ్న: మినీ భూసార పరీక్ష కేంద్రాల ఏర్పాటు చేశారా ?

జవాబు: చిలుకూరు, బేతవోలు ప్రాథమిక సహకార సంఘాల్లో మినీ భూసార కేంద్రాలను ఏర్పాటు చేశాము. ఇక్కడ రైతులు ఉచితంగా భూసార పరీక్షలు చేయించుకోవచ్చు.

హలో సాక్షి..

తిరుమలగిరి 9010009974, తుంగతుర్తి 9705346259,
నూతనకల్ 9705346256, నాగారం 9948303832,
అర్వపల్లి 9705346251, మద్దిరాల 9550434781

సాక్షి సూర్యాపేట

బుధవారం | ఆగస్టు | 23 | 2017




తిరుమలగిరిలో రోడ్ల పైనే నిలిపిన వాహనాలు

తిరుమలగిరి : తిరుమలగిరిలోని తెలంగాణ చౌరస్తాలో రోడ్ల పైనే వాహనాలు నిలిపి వేస్తుండడంతో ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం కలుగుతోంది. ఉదయం, సాయంత్రం వేళల్లో భారీగా ట్రాఫిక్ జామ్ అయి వాహనదారులు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారు. పోలీస్ శాఖ వారు స్పందించి రోడ్లపై వాహనాలు ఉండకుండా చూడాలని పలువురు కోరుతున్నారు.

వాట్సప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్ : 9010009974

అభివృద్ధికి ఆమడదూరం

కంచుగట్లగూడెం గ్రామ దుస్థితి

అర్వపల్లి :

రెండు మండలాల పరిధిలో ఉన్న ఓ గ్రామం అభివృద్ధికి ఆమడదూరంలో నిలిచింది. మండలంలోని జాజిరెడ్డిగూడెం గ్రామ పంచాయతీ పరిధిలోని కంచుగట్లగూడెం రెండు మండలాల పరిధిలో ఉంది. గతంలో రెండు గ్రామపంచాయతీల మధ్య ఉన్న ఈ గ్రామం మండల పునర్విభజన తర్వాత రెండు మండలాల పరిధిలోకి వెళ్లింది. ఉమ్మడి మండలంలో కంచుగట్లగూడెం గ్రామం కొంత జాజిరెడ్డిగూడెం, మరికొంత వర్ధమానుకోట గ్రామ పంచాయతీ పరిధిలో ఉండేది. మండలాల పునర్విభజన అయ్యాక కొన్ని ఇళ్లు నాగారం, మరికొన్ని అర్వపల్లి మండలంలోకి వచ్చాయి. దీంతో రెండు గ్రామపంచాయతీలు, రెండు మండలాల అధికారులు ఎవరూ సరిగా పట్టించుకోకపోవడంతో సమస్యలతో ప్రజలు సతమతమవుతున్నారు. ఈ గ్రామానికి ఇంత వరకు పక్కా రోడ్డు లేదు. ఫార్మేషన్ రోడ్డు ఉండడంతో వర్షాలకు పూర్తిగా పాడైంది. ఈ దారిలో గుంతలు ఏర్పడి వర్షపు నీరు చేరి ప్రజలు రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అలాగే గ్రామంలో జానెడు సీసీరోడ్డు లేదు. గ్రామంలో నెలకొన్న వివిధ సమస్యలతో ప్రజలు నానా పాట్లు పడుతున్నారు. గ్రామాన్ని ఒకే మండల పరిధిలోకి మార్చి బీటీ రోడ్డు వేసి మౌలిక వసతులు కల్పించాలని గ్రామస్తులు కోరుతున్నారు.


బురద మడుగులా మారిన రోడ్డు

బీటీరోడ్డు వేయాలి



మా గ్రామానికి ఇంత వరకు సరైన రోడ్డు లేదు. తుంగగూడెం, నాగారం రెండు వైపులా మట్టిరోడ్లే. వర్షాలు పడుతున్నప్పుడు బయటకు రాలేం. రోడ్డు బురదమడుగులా మారుతోంది. ఈ బురదలో కాలు తీసి కాలు వేయలేని పరిస్థితి. గ్రామంలో ఎలాంటి వసతులు లేవు. ఒకే మండలం కిందకు గ్రామాన్ని చేసి బీటీరోడ్డు నిర్మించి అభివృద్ధి చేయాలి.

- కంచుగట్ల లింగయ్య, కంచుగట్లగూడెం

న్యూస్ బాక్స్

ప్రభుత్వ పాఠశాలలను సద్వినియోగం చేసుకోవాలి

అర్వపల్లి : ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందించడంతో పాటు అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నందున వాటిని సద్వినియోగం చేసుకోవాలని కాసర్లపహాడ్ పీఎస్ ఎస్ఎంసీ చైర్మన్ మచ్చ నర్సయ్య కోరారు. మంగళవారం ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు దుస్తులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం ఉపేందర్, ఉపాధ్యాయులు కె. వరదాచార్యులు, సీహెచ్. రవీందర్, శ్రీను పాల్గొన్నారు.

ఫణిగిరి గ్రామ వీఆర్ఏ మృతి

నాగారం : ఫణిగిరి గ్రామానికి చెందిన వీఆర్ఏ చిలుకూరి ఇజ్జయ్య (55) అనారోగ్యంతో మంగళవారం మృతి చెందాడు. ఈ సందర్భంగా డిప్యూటీ తహసీల్దార్ శ్రీకాంత్ ఆయన మృతదేహంపై పూలమాల వేసి నివాళులర్పించారు. అలాగే మృతుడి దహనసంస్కారాలకు ప్రభుత్వం తరుపున రూ.10వేల ఆర్థికసాయం అందజేశారు. సంతాపం వ్యక్తం చేసిన వారిలో వీఆర్ఓ శ్రీనివాస్, వీఆర్ఏలు శోభన్‌బాబు, అశోక్, రమేష్ ఉన్నారు.

మాజీ సర్పంచ్ మృతి

నూతనకల్ : తాళ్లసింగారం గ్రామానికి చెందిన సీపీఎం పార్టీ సీనియర్ నాయకుడు, మాజీ సర్పంచ్ చిత్తలూరి సాంబయ్య(90) అనారోగ్యంతో సోమవారం రాత్రి మృతి చెందాడు. మృతదేహాన్ని గుగులోతు నర్సింగ్ నాయక్, కందాల దామోదర్‌రెడ్డి, ఎస్ఏ రజాక్, తొట్ల ప్రభాకర్‌గౌడ్, కందాల శంకర్‌రెడ్డి, తాళ్లూరి లింగయ్య, వల్లమల్ల జయాకర్, సూడి లింగారెడ్డి, పన్నాల సైదిరెడ్డి, తుంగతుర్తి విద్యాసాగర్‌రావులు సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

పోస్టాఫీస్ తరలించడం సమంజసం కాదు

నాగారం : ఫణిగిరిలో ఉన్న పోస్టాఫీస్‌ను నాగారం మండల కేంద్రానికి తరలించడం సరికాదని గ్రామపరిరక్షణ కమిటీ సభ్యులు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో వారు విలేకరులతో మాట్లాడుతూ గ్రామంలో 70 ఏళ్ల క్రితం స్థాపించిన పోస్టాఫీస్ ద్వారా 12 గ్రామాల ప్రజలు సేవలు పొందుతున్నారని అన్నారు. తరలించిన పోస్టాఫీస్‌ను ఫణిగిరికి తీసుకొని రావాలని కోరుతూ సర్పంచ్ కల్లెట్లపల్లి ఎల్లమ్మ ఉప్పలయ్య, ఎంపీటీసీ నాతి పద్మ వీరమల్లులకు వినతి పత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో గ్రామపరిరక్షణ సమితీ సభ్యులు బాలరాజు, నరేష్, కల్యాణ్, వెంకన్న, శోభన్‌బాబు, వెంకటేశ్, సురేష్, పవన్, వంశీ, అరవింద్ పాల్గొన్నారు.

క్రైస్తవుల సంక్షేమానికి ప్రాధాన్యం

అర్వపల్లి : క్రైస్తవుల సంక్షేమానికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తుందని ఎంపీపీ దావుల మనీషావీరప్రసాద్ అన్నారు. మంగళవారం అర్వపల్లిలోని బాప్టిస్ట్ చర్చిలో జరిగిన మండల పాస్టర్స్ అసోసియేషన్ సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడారు. క్రైస్తవుల సంక్షేమం కోసం సీఎం కేసీఆర్ అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని చెప్పారు. క్రైస్తవులకు క్రిస్మస్‌కు దుస్తుల పంపిణీ, విందు భోజనాలు ఏర్పాటు చేయడం, క్రైస్తవ భవన్‌ల నిర్మాణం చేయిస్తున్నారని తెలిపారు. ఈ సందర్భంగా పాస్టర్‌లకు గుర్తింపు కార్డులు పంపిణీ చేశారు. అనంతరం క్రైస్తవ మత పెద్దలను, ఎంపీపీ దావుల మనీషాను పాస్టర్లు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు మామిడి శ్యాంసన్, జిల్లా గౌరవాధ్యక్షుడు ఎం. ప్రభుదాస్, దావుల వీరప్రసాద్, ఎంపీడీఓ శిరీష, ఏపీఎం ప్రమీల, మండల అధ్యక్షుడు ఆర్. దానియేలు, గౌరవాధ్యక్షుడు మేడి బిక్షమయ్య, తీగల డేవిడ్‌రాజు, జీవరత్నం, జాకబ్, జీడి సుందరయ్య, నాగేశ్వర్‌రావు పాల్గొన్నారు.


గుర్తింపు కార్డులు పంపిణీ చేస్తున్న ఎంపీపీ మనీషా

క్రీడాకారులను ప్రోత్సహించాలి


క్రీడలను ప్రారంభిస్తున్న పాశం విజయ

నాగారం : గ్రామీణ ప్రాంతాల్లో చక్కటి ప్రతిభ కలిగిన క్రీడాకారులను జాతీయ, అంతర్జాతీయ స్థాయికి చేరేలా ప్రోత్సహించాలని మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ పాశం విజయయాదవరెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో మండల స్థాయి క్రీడలను ప్రారంభించి మాట్లాడారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడాల్లోనూ రాణించాలని అన్నారు. మొదటగా నాగారం జెడ్పీహెచ్ఎస్‌కు స్థానిక సర్పంచ్ కన్నెబోయిన సావిత్రి వెంకటభిక్షం రూ.5వేల విలువగల క్రీడా దుస్తులను ఉచితంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో పీఈటీలు ఉపేందర్, రాజు, యాకయ్య, కృష్ణమూర్తి, ఇన్‌చార్జి హెచ్ఎం మధుసూదన్‌రెడ్డి, పీఎస్ హెచ్ఎం రామతార, సీఆర్పీ హరిప్రసాద్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.


తుంగతుర్తిలో మాట్లాడుతున్న ఎంపీపీ

తుంగతుర్తి : క్రీడలతో స్నేహభావం పెంపొందుతుందని స్థానిక ఎంపీపీ గుగులోతు స్వాతితేజానాయక్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని జెడ్పీహెచ్ఎస్‌లో మండల స్థాయి క్రీడలను ప్రారంభించి మాట్లాడారు. శారీరకంగా, మానసికంగా ఉల్లాసానిచ్చే క్రీడల నిర్వహణను ప్రతిఒక్కరూ ప్రోత్సహించాలని అన్నారు. కార్యక్రమంలో ఎంఈఓ బోయిని లింగయ్య, హెచ్ఎం సుందర్‌రావు, టీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు గుడిపాటి సైదులు, పీడీ జోసెఫ్, పీఈటీలు అంబేద్కర్, సుభాషిణి, కవిత, సుభద్ర, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

లోకల్ వాయిస్

అన్ని బస్సులు వచ్చేలా చూడాలి



తిరుమలగిరి : తిరుమలగిరి పాత గ్రామంలోకి అన్ని ప్రాంతాలకు వెళ్లే బస్సులు రాకపోవడంతో గ్రామస్తులు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారు. స్థానిక తెలంగాణ చౌరస్తాకు వచ్చి ఇతర ప్రాంతాలకు వెళ్లే బస్సులు ఎక్కాల్సి వస్తోంది. ప్రతి ఒక్కరిపై అదనంగా ఆర్థిక భారం పడుతుంది. ఆర్టీసీ డిపో వారు స్పందించి పాత గ్రామంలోకి బస్సులు వచ్చేలా చూడాలి.

- వీరేష్, తిరుమలగిరి

స్పీడ్ బ్రేకర్లు నిర్మించాలి



తిరుమలగిరి : తొండ గ్రామ బస్టాండ్ సమీపంలో స్పీడ్ బ్రేకర్లు లేకపోవడంతో ప్రమాదాలు జరుగుతున్నాయి. వాహనాలు వేగంగా వస్తుండడంతో పాదచారులకు, వాహనదారులకు ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. అధికారులు స్పందించి స్పీడ్ బ్రేకర్లను నిర్మించాలి.

- యాదగిరి, తొండ

మిగతా జోన్ వార్తలు 12వ పేజీలో



100 మందికి వైద్యపరీక్షలు

అర్వపల్లి: బొల్లంపల్లి, పర్సాయపల్లి గ్రామాల్లో మంగళవారం 104వైద్యసేవలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో 100 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో ఫార్మసిస్ట్ పి. నాగలక్ష్మి, ల్యాబ్ టెక్నీషియన్ సమ్మద్, లింగంపల్లి శ్రీనివాస్, వైద్యసిబ్బంది, ఆశాకార్యకర్తలు పాల్గొన్నారు.

సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలి



అర్వపల్లిలో పోస్టర్లు ఆవిష్కరిస్తున్న ఉపాధ్యాయులు



నాగారంలో..

అర్వపల్లి : సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి ఓపీఎస్ విధానాన్ని పునరుద్ధరించాలని కోరుతూ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక జెడ్పీహెచ్ఎస్‌లో పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా యూఎస్పీఎస్ నాయకులు మాట్లాడుతూ సెప్టెంబర్1ని పెన్షన్ విద్రోహదినంగా పాటించాలని కోరారు. అలాగే నల్లబ్యాడ్జీలతో నిరసన, కలెక్టరేట్ వద్ద ధర్నాలు చేయనున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో నాయకులు జెల్లా ప్రసాద్, డి. అంజయ్య, మన్నె యాదగిరి, పగిళ్ల సైదులు, కె. వీరన్న, నిమ్మల లింగయ్య, డి. యాదగిరి, ఎం. నాగేశ్వర్‌రావు, ఎ. శ్రీధర్, గురుప్రసాద్, వెంకట్‌రెడ్డి, మంజుల, బాలాజి, కవిత, రమణకుమారి, సుమతి, భాస్కర్, యాదగిరి, అబ్బయ్య, అంజలి పాల్గొన్నారు.

నాగారం : సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని డీటీఎఫ్ మండల అధ్యక్షుడు పి.మధుసూదన్‌రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం మండల కేంద్రంలోని ఎమ్మార్సీలో సెప్టెంబర్–1ని పెన్షన్ విద్రోహదినంగా పాటించాలని కోరుతూ పోస్టర్లను ఆవిష్కరించి మాట్లాడారు. సెప్టెంబర్–1న సామూహిక సెలవుకు ఉద్యోగులు సిద్ధమవ్వాలని కోరారు.

నూతనకల్ : నూతన పెన్షన్ విధానాన్ని రద్దు చేయాలని కోరుతూ సెప్టెంబర్ 1న నిర్వహించే సామూహిక సెలవు దినాన్ని విజయవంతం చేయాలని టీఎస్‌సీపీఎస్ఈఏ జిల్లా ఉపాధ్యక్షుడు పొలిశెట్టి ఉపేందర్ కోరారు. మంగళవారం విలేకర్లతో మాట్లాడారు. కార్యక్రమంలో టీపీఎస్‌సీఈఏ నాయకులు బయ్యా దేవేందర్, రాజీవ్, నవీన్, రవీందర్ పాల్గొన్నారు.

సామూహిక సెలవు పెట్టాలి

సీపీఎస్‌ను రద్దు చేయాలనే డిమాండ్‌తో టీఎస్‌సీపీఎస్ఈఏ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 1న కలెక్టరేట్ ఎదుట నిర్వహించ తలపెట్టిన దీక్షలో పాల్గొనుటకు సీపీఎస్ ఉద్యోగ ఉపాధ్యాయులు సామూహిక సెలవులు పెట్టాలని టీఎస్‌సీపీఎస్ఈఏ డివిజన్ అధ్యక్షుడు నేరెళ్ల దేవయ్య పిలుపునిచ్చారు. మంగళవారం తాళ్లసింగారం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్న ప్రభుత్వ ఉద్యోగ ఉపాధ్యాయులు సెప్టెంబర్1న సామూహిక సెలవుపెట్టిన పత్రాన్ని ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్‌గౌడ్‌కి అందజేశారు. కార్యక్రమంలో టీఎస్‌సీపీఎస్ఈఏ మండల ఉపాధ్యక్షుడు ఎస్.వెంకటేశ్వర్లు, కృష్ణయ్య, దుర్గాప్రసాద్‌రెడ్డి, నర్సయ్య, వెంకటనారాయణ, ఖదీప్, సిద్దిక్‌పాషా, మధుకర్, సంధ్యారాణి, మధుసూదన్‌రెడ్డి ఉన్నారు.

రెవెన్యూ రికార్డుల పరిశీలన





మద్దిరాల : రికార్డులు పరిశీలిస్తున్న ఆర్‌డీఓ మోహన్‌రావు, నూతనకల్‌లో..

మద్దిరాల : మండల పరిధిలోని పోలుమల్ల గ్రామంలో మంగళవారం ఏర్పాటు చేసిన రెవెన్యూ గ్రామ సభకు రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్ (ఆర్‌డీఓ)మోహన్ రావు హాజరై రికార్డులను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రైతులు 1బీలో ఎలాంటి తప్పులు న్నా సరి చేసుకోవాలని, భూయజమాని మరణించినట్లయితే వారి వారసులు పట్టా చేయిం చుకోవాలని అన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ సంతోష్‌కిరణ్, ఆర్ఐలు అశోక్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, వీఆర్ఓ మాతంగి వెంకన్న, రైతులు పాతూరి లింగారెడ్డి, కంసాని దామోదర్ రెడ్డి, ఏలేటి వీరారెడ్డి, గుర్రాల మనోహర్ రెడ్డి,వల్లపు నర్సయ్య పాల్గొన్నారు.

నూతనకల్ : ఆన్‌లైన్‌లో రైతుల భూమి వివరాల నమోదును త్వరితగతిన పూర్తి చేయాలని ఆర్డీఓ మోహన్‌రావు అన్నారు. మంగళవారం స్థానిక గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఆన్‌లైన్ నమోదు ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో వ్యవసాయ భూముల వివరాలు, పట్టాపుస్తకాలు, రికార్డులు, వాస్తవ సాగుదారులు అన్ని వివరాలను ఒకేలా ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి రెవెన్యూ కార్యదర్శి రైతులకు అందుబాటులో ఉండి రికార్డుల్లో తప్పిదాలు లేకుండా సరిచేయాలని అన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ అరుణజ్యోతి, కార్యదర్శులు యాట రవి, ఎస్‌కె. నాగుల్, మూరగుండ్ల సైదులు ఉన్నారు.

సమస్యల పరిష్కారానికే గ్రామసభలు..

నాగారం : రైతుల భూ సమస్యల పరిష్కారానికే గ్రామల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు డిప్యూటీ తహసీల్దార్ శ్రీకాంత్ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని ఫణిగిరిలో రెవెన్యూశాఖ ఆధ్వర్యంలో గ్రామసభలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు తమ భూ వివరాల్లో తప్పులు ఉన్నట్లయితే సరిచేసుకోవాలని అన్నారు. అనంతరం గ్రామంలోని రైతుల భూ వివరాలను సేకరించి నమోదు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో వీఆర్ఓ శ్రీనివాస్, వీఆర్ఏ అశోక్, శోభన్‌బాబు పాల్గొన్నారు.

టీకాతో వ్యాధులు దూరం

నూతనకల్ : చిన్నారులు, వి ద్యార్థులకు ఎంఆర్ టీకాలను ఇస్తే తట్టు, రుబెల్లా వ్యాధులు దూరమవుతాయని సీహెచ్ఓ శరణ్‌నాయక్ అన్నారు. మంగళవారం లింగంపల్లిలోని జిల్లా పరిషత్, ప్రాథమిక పాఠశాలలోని విద్యార్థులకు టీకాను వేశారు.

అర్వపల్లి : చిన్నారులకు ఎమ్మార్ టీకాలను తప్పనిసరిగా వేయించాలని కాసర్లపహాడ్ సర్పంచ్ మాదగాని నాగమ్మ కోరారు. మంగళవారం గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రంలో తట్టు, రుబెల్లా టీకాల కార్యక్రమాన్ని ఆమె ప్రారంభించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి భారతి, ఏఎన్ఎం అంజలి, అంగన్‌వాడీ కార్యకర్త రేణుక, ఆశాకార్యకర్తలు అన్నపూర్ణ, సుజాత పాల్గొన్నారు.

తుంగతుర్తి : ప్రతిఒక్కరూ తట్టు, రుబెల్లా వ్యాధి నిర్మూలనకు కృషి చేయాలని డాక్టర్ కృష్ణనాయక్ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని గానుగుబండ, అన్నారం, కేశవాపురం, వెంపటి, దేవునిగుట్టతండ, రామన్నగూడెం పాఠశాలల్లో నిర్వహించిన ఎంఆర్ టీకాల కార్యక్రమాన్ని పర్యవేక్షించి మాట్లాడారు. కార్యక్రమంలో వైద్యసిబ్బంది సముద్రాల సూరి, నర్సయ్య, వినోద, సోమయ్య, చారి, జానమ్మ, భారతి, రూప, దేవేంద్ర పాల్గొన్నారు.

తిరుమలగిరి : పిల్లలను ప్రాణాంతకమైన తట్టు, పొంగు వ్యాధుల నుంచి కాపాడేందుకు వారికి ఎంఆర్ టీకాలు వేయించాలని మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ జానయ్య కోరారు. మంగళవారం వైద్య శాఖ ఆధ్వర్యంలో అనంతారంలోని మోడల్ స్కూల్‌లో టీకాల పంపిణీ చేశారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది కళమ్మ, బేబి, పూలమ్మ, రజియ తదితరులు పాల్గొన్నారు.

మద్దిరాల : కుక్కడం, రెడ్డిగూడెం గ్రామాల్లో పిల్లలకు తట్టు, రుబెల్లా టీకాలను మంగళవారం వేశారు. కార్యక్రమంలో వైద్యాధికారి సూరి, ఏఎన్ఎం పందిరి స్వప్న, అండెం ఉపేంద్ర, అంగన్‌వాడీ టీచర్లు హైమవాతి, వాణిశ్రీ, రూప సుమలత, ఆశవర్కర్ పద్మ తదితరులు పాల్గొన్నారు.



తిరుమలగిరి : అనంతారంలో...

వార్డెన్‌ను సస్పెండ్ చేయాలి

తుంగతుర్తి : గిరిజన సంక్షేమ వసతి గృహ వార్డెన్‌ను వెంటనే సస్పెండ్ చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తుల విద్యాసాగర్ డిమాండ్ చేశారు. మంగళవారం మండల కేంద్రంలోని ఎస్టీ వసతి గృహం ఎదుట ధర్నా నిర్వహించి మాట్లాడారు. ప్రతి రోజూ పిల్లలకు అందుబాటులో ఉండి నాణ్యమైన భోజనం అందించి విద్యార్థుల బాగోలను చూడాల్సిన వార్డెన్ స్థానికంగా ఉండకపోవడం విచారకరమన్నారు. విద్యార్థుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించే వార్డెన్‌ను వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు మట్టపల్లి వెంకట్, లక్ష్మణ్, ప్రవీణ్, నాగార్జున, మున్న, తరుణ్, అఖిల్, రమేష్, సరేష్, నరేష్, కృష్ణ, విష్ణు, విద్యార్థులు పాల్గొన్నారు.

Zone Guide

విశ్వ బ్రాహ్మణ గ్రామ కమిటీ ఎన్నిక

మద్దిరాల : మండల పరిధిలోని పోలుమల్ల గ్రామంలో మంగళవారం విశ్వ బ్రాహ్మణ గ్రామ కమిటీని ఎన్నుకున్నారు. గ్రామ అధ్యక్షుడిగా పోతుగంటి పూర్ణచారి, ఉపాధ్యక్షుడిగా వెంకటాచారి, ప్రధాన కార్యదర్శిగా చెన్నోజు లింగాచారి, కోశాధికారిగా పోతుగంటి శేఖర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

టీజేఎస్ఎఫ్ మండల కన్వీనర్‌గా వీరేష్



నియామకపత్రం అందజేస్తున్న జాగృతి నాయకులు

నాగారం : తెలంగాణ జాగృతి స్టూడెంట్ ఫెడరేషన్(టీజేఎస్ఎఫ్) మండల కన్వీనర్‌ను మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. టీజేఎస్ఎఫ్ మండల కన్వీనర్‌గా మామిడిపల్లి గ్రామానికి చెందిన పేరాల వీరేష్‌ను నియమించినట్లు తెలంగాణ జాగృతి స్టూడెంట్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షుడు అబ్దుల్ గఫార్‌ఖాన్ తెలిపారు. కార్యక్రమంలో మహేష్, గణేష్, రాజేష్, మధు, నరేష్, వనజ పాల్గొన్నారు.

పీఆర్‌టీయూ టీఎస్ మండల అధ్యక్షుడిగా రాజన్న

తుంగతుర్తి : పీఆర్‌టీయూ టీఎస్ మండల నూతన కమిటీని మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. పీఆర్‌టీయూ టీఎస్ అధ్యక్షుడిగా జాటోతు రాజన్న, అసోసియేట్ అధ్యక్షుడిగా కూరపాటి రవీందర్, ప్రధాన కార్యదర్శిగా కె. వెంకన్న, కార్యదర్శిగా చంద్రశేఖర్, మహిళా కార్యదర్శిగా రోహిణి, ఉపాధ్యక్షురాలిగా సుమతిలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

నేడు ఎమ్మెల్యే రాక

తిరుమలగిరి : మండలంలోని వివిధ పార్టీల నుంచి టీఆర్ఎస్‌లో పలువురి చేరిక సందర్భంగా బుధవారం జరిగే సభకు స్థానిక ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్ హాజరవుతారని టీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు సంకెపల్లి రఘునందన్‌రెడ్డి, ఎంపీపీ కొమ్మినేని సతీష్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమం మండల కేంద్రంలోని వంగపల్లి నర్సయ్య ఫంక్షన్ హాల్‌లో నిర్వహించబడునని తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తిరుమలగిరిలో మూడు రోజుల పాటు బస చేయనున్నట్లు పేర్కొన్నారు.

ఇంటర్వ్యూ



మల్లయ్య
అంశం : గుడుంబా పునరావాస పథకం
ఎక్సైజ్ ఎస్ఐ, తుంగతుర్తి

మద్దిరాల :

ప్రశ్న : మండల కేంద్రంలో గుడుంబా విక్రయాలు జరుగుతున్నాయా?

జవాబు : మండల కేంద్రంలో గుడుంబా విక్రయాలను పూర్తిగా 100శాతం నిర్మిలించాం.

ప్రశ్న : ఇప్పటి వరకు మండలంలో ఎంత మంది సారా విక్రయదారులను బైండోవర్ చేశారు?

జవాబు : మండలంలో ఇప్పటి వరకు 51 మందిని తహసీల్దార్ వద్ద బైండోవర్ చేశాం.

ప్రశ్న : మండలంలో ఎన్ని గుడుంబా పునరావాస కుటుంబాలకు ప్రభుత్వ సహాయం అందింది?

జవాబు : మండలంలో గుర్తించిన మొత్తం 51 పునరావాస కుటుంబాల్లో 10 కుటుంబాలకు ప్రభుత్వ సహాయం అందింది.

ప్రశ్న : మిగతా 41 పునరావాస కుటుంబాలకు ప్రభుత్వ సహాయం ఎందుకు అందలేదు? జవాబు : వాళ్ల లిస్టును కూడా పై అధికారులకు పంపడం జరిగింది. త్వరలోనే వారికి కూడా వచ్చే అవకాశం ఉంది.